Vol. II
No. 3

5th March, 1986.
(Wednesday)
14 Phalgun, 1907 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions.	.. 221
Short Notice Questions and Answers.	.. 248
Presentation of a Memorandum from A.P. Agricultural Labour Organisation.	.. 263
Correction of Statement made by Minister in the Press.	.. 263
Matters Under Rule 304 :	
re : Payment of Less Rate to Quality Virginia Tobacco.	.. 264
re : Firing by Coastal Security Guards on Fishing Trawlers in Visakhapatnam.	.. 270
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : Closure of Ramagundam Power House.	.. 272
re : Rape and Death of two minor girls at Lakshmi Tiles Factory of Boyyaram Village of Khammam District.	.. 274
Papers Laid on the Table.	.. 278
Annual Financial Statement (Budget) for 1985–86 :	
Demands for Grants.	.. 279
Social Welfare.	
Women and Child Welfare.	
Tribal Welfare.	

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS PUBLIC GARDENS, HYDERABAD
1987

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBL

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri G. Narayana Rao.
Deputy Speaker :	...	Sri A.V. Suryanarayana Raju.
Panel of Chairmen :	..	1. Sri H.B. Narse Gowd.
		2. Sri C. Ananda Rao
		3. Smt. A. Bhanumati.
		4. Sri K. Vivekananda.
		5. Sri Shivarao Shetkar.
		6. Sri Ch. Vittal Reddy.
Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	..	1. Sri A.V.G. Krishna Murthy.
		2. Sri C. Venkatesan.
		3. Sri N. Pattabhi Rama Rao.
Assistant Secretaries :	..	1. Sri P. Satyanarayana Sastry.
		2. Sri P.V.K.L.N.V. Raghava Sar
		3. Sri V. V. Subrahmanyam.
		4. Sri K.R. Gopal.
		5. Sri T. Muralidhara Rao.
		6. Sri V.V. Bhaskara Rao.
		7. Sri S. Suryanarayana Murthy.
		8. Sri B. K. Rama Rao.
		9. Smt. G. Sumitra Bai.
		10. Sri A. Iswara Sastry.
Chief Reporter :	...	Smt. M.V.S. Jayalakshmi.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Ninth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 5th March, 1986.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

EARTHERN BUND TO HEAD SLUICE OF KRISHNA EASTERN DIVISION

91—

*2142—Q. Sri M. Balakrishna Rao (Gannavaram), Smt. Y. Sita Devi (Mudinepalli) and Sri S. Satyanarayana Rao (Avanigadda):— Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that the Irrigation Department has spent nearly Rs. 16 lakhs for laying the earthern bund to examine the foundation of Krishna Eastern Division main head sluice constructed 70 years ago which has developed cracks; and

(b) whether it is also a fact that the work was not found fruitful ?

పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణ మూర్తి):- (ఎ) నీటిపారుదల శాఖ (i) విజయవాడ పట్టణ ప్రాంతము ముందు భాగంలో ఒక అడ్డుకట్టను (ii) విజయవాడ పట్టణ ప్రాంతము దిగువ భాగంలో కాలువలోకి నీరు వదిలే లాకు ముందు భాగంలో ఒక అడ్డకట్టను నిర్మించింది. ఆ రెండు పనులకు అయిన వ్యయం 8 లక్షల 42 వేల 934 రూపాయల మాత్రమే. రూ. 16.00 లక్షలు కాదు.

(బి). లేదు.

*An asterisk before the name indicates confirmation by the Member.

8-30 a.m.

(శ్రీ ఎమ్. కాకృష్ణారావు :—ఈ ఈ కృష్ణా గుంటూరు డివిజన్ మెయిన్ హెడ్ స్లూయిస్ దాదాపు 70 సంవత్సరాల క్రితం నిర్మించినది. తరువాత 1952లో కృష్ణా బెరాజ్ కట్టడం జరిగింది. కృష్ణా, గుంటూరు జిల్లాలలో 18 లక్షల ఎకరాలు సాగవుతున్నది. ఇప్పుడు గార్డ్ క్రేక్స్ పడ్డడం వల్ల బండలు వేసినా ఈ డెల్టా దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనికి గాను గవర్నమెంట్ డిస్ట్రైస్ ముందు జాగ్రత్తగా శాశ్వత పాదిపదిక పునాదులు వేసే పరిస్థితి ఏమైనా ఉందా? క్రాక్స్ రెక్టిఫై చేయడాని వెంటనే చర్యలు తీసుకుంటారా?

(శ్రీ కె. కృష్ణమూర్తి :—సి ఐ (మేజర్ ఇరిగేషన్) 9-1-88న డామ్‌ను ఇన్‌స్పెక్టు చేయడం జరిగింది. అటు తరువాత వారు గవర్నమెంటుకు రిపోర్టు సబ్మిట్ చేస్తూ ఇక ఎక్స్‌పర్టు కమిటీని నియమిస్తే బాగుంటుందని చెప్పి సూచించారు. దాని ప్రకారం 30-3-88న గవర్నమెంట్ ఎక్స్‌పర్టు కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీ వారు 15-4-88న, 16-4-88న బండ్ ఫారమ్ చేసి దానిని డైరీ ఆఫ్ చేసి స్లూయిస్ మిగతా పరిదేశాలను సమగ్రముగా పరీక్షించడం జరిగింది వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం కొత్తగా వైన క్రాక్స్ మాత్రం కనిపించడం జరిగింది. ఫౌండేషన్‌లో లోపాలు లేవు ఎక్కడ క్రాక్స్ లేవని వారు రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇంత ఎటువంటి పరిశోధన లేకుండా వారు రిపోర్టులో పేర్కొనడం జరిగింది మనము కేవలం రెండు మూడు నెలలు మాత్రము ఈ విజయవాడ థర్మల్ స్టేషన్ కోసం బరాజ్‌లో వాటర్ లెవెల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎక్కువ కాలం రిపేర్స్ చేసుకొనే అవకాశం ఉంది. కాని ఇప్పుడు వీరు ఇచ్చిన రిపోర్టు ప్రకారం స్లూయిస్‌కి గాని, బరాజ్ కట్టకు గాని ఏమాత్రము ప్రమాదం లేదని చెప్పబడుతూ ఉంది.

(శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):—ఘన మంత్రిగారు చెప్పిన దానిలో చాలా వాస్తవం ఉంది ఎందుకంటే, నేను కూడా ఎక్స్‌పర్టు కమిటీతోపాటు అక్కడ ఉన్నాను చూశాయి, ఇతర ప్రాంతాలు కూడా ఎక్స్‌పర్ట్స్ రావడం జరిగింది. అయితే దీనికి ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ స్లూయిస్ అని సెపరేట్ ఎస్టిమేట్ వేసుకొని బండ్‌కి ఎస్టిమేట్స్ చేసుకోవచ్చని చెప్పి వారు చెప్పడం జరిగింది. అయితే స్లూయిస్‌కి డేంజర్ లేదన్నారు. అయితే బండ్ ఇటీజ్ డేంజర్ లేదన్నారు. వైన క్రాక్స్ ఉన్నాయి. అనవసరముగా రోడ్డు మీద రోడ్డు వేసి అంచే ఒక నాలుగు అడుగుల పిడ్డు ఉంచే సరిపోతుంది. అయినా ఎనిమిది అడుగుల పిడ్డు రోడ్డు పెట్టినందువల్ల క్రాక్స్ వచ్చాయి, ఫౌండేషన్ లోపము లేదన్నది కమిటీ ద్వారా అక్కడ విన్నది యదార్థము ఆనాడు ఇరిగేషన్‌కు కేవలం రెండున్నర లక్షల ఎకరాలకే సప్లయి అవుతూ ఉండేది. కాని ఈరోజు ఆరు లక్షల ఎకరాలకు సప్లయి అవుతోంది. దయచేసి ఆ స్లూయిస్‌ను ఇంప్రూవ్ చేసే ఆలోచన ఉందా అని చెప్పమని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— గౌరవనీయులైన సభ్యులు చెప్పినట్లు ఇంతకుముందు పి. డబ్ల్యు. ఆర్డ్ వెల్ అనే ఫారిన్ ఇంజనీర్ అక్కడికి వచ్చి స్లూయిస్‌ని పరీక్షించడం జరిగింది. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా ఇప్పుడు స్లూయిస్‌కి ప్రమాదము లేదని తేలింది. మరి సభ్యులు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకొని, దాదాపు 7 లక్షల ఎకరాలకు ఇవ్వబడుతోంది కాబట్టి, మధ్య మధ్య ఏదైనా పెద్ద ఎత్తున దీనికి రిపేర్స్ చేపట్టే సావకాశం గురించి పరీక్షిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాలకృష్ణారావు :— ఓపెన్ హెడ్ ఛానల్ ద్వారా విజయవాడ థర్మల్ స్టేషన్‌కి నీరు సరఫరా అయ్యే ఆవశ్యకత వల్ల ఎప్పుడూ కూడా బేరేజ్ దగ్గర 11 అడుగుల నీరు లేదు. దీని వల్ల జూన్ నెలలో వదలడానికి గాని, రబీ చివరలో నీరు ఇవ్వడానికి గాని వీలులేక దాదాపు రెండు లక్షల ఎకరాలు దెబ్బతినే పరిస్థితి ఉంది కాబట్టి ఓపెన్ హెడ్ స్లూయిస్ ద్వారా హై పవర్ పంప్స్ పెట్టి గాని కూలింగ్ టవర్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదన గాని ఏమైనా ఉందా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నవంబరు 1979లో ప్రభుత్వము వారు ఎలక్ట్రిసిటీ బోర్డ్‌తో అగ్రిమెంట్ కుదుర్చుకున్న ప్రకారం నీరు సరఫరా చేయడం జరుగుతోంది. దానికోసం వాటర్ లెవెల్ మెన్‌టెయిన్ చేయవలసి వస్తోంది. సభ్యులు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకొని ముందు ముందు పంపుల ద్వారా సరఫరా చేసే పద్ధతి గురించి ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

GUNDLAVAGU PROJECT IN MULUG TALUQ.

92—

*2498-Q.— Sri A. Chandulal (Mulug) :— Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether there is any proposal to take up Gundlavagu Project in Mulug constituency, Warangal District ;

(b) the reasons for not taking up the lift irrigation schemes of Ramanagar and Mangapeta eventhough the survey was completed long back ; and

(c) whether the said scheme will be taken up this year ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— (ఎ) అవునండీ.

(బి) రాం నగరు ఎత్తిపోతల నీటిపారుదల పథకం :— ఈ పేరుతో నీటి పారుదల పథకం ఏదీ లేదు. అయితే, వరంగల్లు జిల్లా, ఏటూరు నాగారం తాలూకాలోని ఎల్లాపూరు గ్రామం సమీపంలో, గోదావరి నదిపై తలపెట్టిన ఎల్లాపూరు ఎత్తిపోతల నీటిపారుదల పథకం క్రింద రామనగరు గ్రామంలోని భూములకు నీటిపారుదల సౌకర్యం చేకూరుతుంది.

మంగళగిరి ఎత్తిపోతల నీటి పారుదల పథకం:— ఈ పథకం తాలూకు సవివరమైన సర్వేపని 1977, డిసెంబరులో పూర్తయింది. ఈ పథకం క్రింద చేర్చాలని ఉద్దేశించిన ఆయకట్టులో ఎక్కువ భాగం చిన్న తరహా నీటిపారుదల చెరువుల క్రింద వుంది. ఆ చెరువులను రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థకు బదిలీ చేసే విషయాన్ని ప్రభుత్వం నిలిపి ఉంచింది. అందుచేత ఆ పథకాన్ని చేపట్టడానికి వీలుకాలేదు.

(సి) లేదండీ.

Construction of Houses by A.P.H.B. at Guntur.

93—

1778—Q.-Sarvasri Ch. Jayaram Babu (Guntur-II) and Mond. Jani (Guntur-I):—Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) whether it is a fact that Andhra Pradesh Housing Board has issued a notification calling for the applications for Construction of MIG Houses at Guntur during 1979;

(b) whether the public have deposited their amounts ; and

(c) if so, the reasons for inordinate delay in taking up the construction work?

దేవాదాయ, గృహ నిర్మాణశాఖ మంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు):—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ. ప్రతి దరఖాస్తుతో పాటు ఇ.ఎం.డి. రూపంలో వేయి రూపాయలు డిపాజిటు చేసారు.

(సి) జాప్యానికి గల కారణాలు.

(1) భూసేకరణ ప్రతి పదనలు 1979లోనే ప్రారంభించినప్పటికీ, ఆ భూయజమానులలో కొంత మంది హైకోర్టు నుండి స్టే ఉత్తరువులు పొందారు.

(2) కొన్ని భూములు పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం నిబంధనల పరిధిలోకి వచ్చాయి. గుంటూరు జిల్లా కలెక్టరు భూమిని సమకూర్చిన వెంటనే ఆ పథకాన్ని చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:—గత ఆరు సంవత్సరాలుగా ఈ సమస్య పెండింగ్‌లో ఉంది. ఇప్పుడు కోర్టుకు వెళ్లి ఆ రైతులు స్టేలు తెచ్చుకొంటే అవి వెకేట్ చేయించడానికి ఎంత టైమ్ పడుతుంది ? ఎంత మంది అప్లయి చేశారు ? ఎమ్.ఐ.జి. హౌసింగ్ స్కీమ్‌కి ఎన్ని ఎకరాలు ఈ సంస్థ ఎక్విజిషన్ కోసం సమకూర్చుకుందో తెలియజేస్తారా?

(శ్రీ ఎన్. యతిరాజారావు.—అధ్యక్షా, మొత్తం 1061 ఇళ్లకు చేయడం 8-40 a.m.
జరిగింది. దానికి నాలుగు ప్రదేశాలలో దాదాపు ఒక దగ్గర 42 ఎకరాలు— 80 సెంట్లు-నల్లపాడు గుంటూరు టవున్‌లో—నల్లపాడులో 53 ఎకరాల 86 సెంట్లు, గుంటూరు టవున్, అగ్రవరపుపాడులో 125 ఎకరాల 65 సెంట్లు- మొత్తం 1979 నుంచి ఇవన్నీ కూడా కలెక్టరేట్‌లో పెండింగులో ఉన్నాయి. ఇందులో కొన్నిటికి మాత్రం వివరాలు ఉన్నాయి. చెప్పమంటే చెబుతాను. 1061 కేసుల వివరాలున్నాయి. నాలుగు కేసులలో లాండ్ ఎక్వజిషన్ రావడం జరిగింది.

(శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :—ఇళ్ళ స్థలాల నేకరణ విషయంలో వచ్చే ఇబ్బందులు, రైతాంగానికి సరిగ్గా డబ్బు అందచేయకపోవడం వల్ల, ఆ తరువాత వెంటనే చర్యతీసుకుని సర్టిఫికేట్స్ అందించి, కట్టుకునే అవకాశం చేయనందువల్ల ఆటంకాలు వస్తున్నాయి. సెక్షన్ 3, 6 వీటిని. . .

(శ్రీ ఎన్. యతిరాజారావు.—అధ్యక్షా, ఇది హవుసింగ్ బోర్డుకి సంబంధించిన సమస్య.

(శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):—అధ్యక్షా, గుంటూరు గృహనిర్మాణ సంఘం అమలు చేసే సందర్భంలో అనేక వందల అభ్యర్థులు బినామీగా తమ ప్లాట్లు ఇతరుల పేర్లతో మార్చబడినాయి అని ఫిర్యాదులు ఇచ్చారా? అటువంటివి ఉంటే వాటి మీద ఏమి చర్య తీసుకున్నారు ?

(శ్రీ ఎన్. యతిరాజారావు:—అధ్యక్షా, ఈ హవుసింగ్ బోర్డుకి సంబంధించి అటువంటిది లేదు. ఇవ్వన్నీ లాండ్ సీలింగ్ యాక్టు క్రిందకు వస్తాయి. అటువంటివి దీనికి సంబంధించి కొన్ని ఉన్నాయని కలెక్టరు కొన్ని కేసులుచెప్పారు. హైకోర్టు స్టే వల్ల కొన్ని. . . రెవెన్యూ శాఖకు సంబంధించినవి. . . .

(శ్రీ పి, వెంకటపతి:—గవర్నమెంటు హవుసింగ్ బోర్డు . .

(శ్రీ ఎన్. యతిరాజారావు:—ఇది హవుసింగ్ బోర్డు లాండ్ ఎక్విజిషన్ సమస్య.

(శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):— అధ్యక్షా, నెల్లూరులో కూడా ప్రారంభించి, ఇదే రకంగా అప్లికేషన్లు కాల్‌ఫర్ చేశారు. కొన్ని లక్షల రూపాయలు వసూలు చేశారు. ఈ నాటి వరకు ఆ సొమ్ము స్టాఫ్ చేతుల్లో ఉంది. సొమ్ము దుర్వినియోగం అయిందని తెలుస్తున్నది. కనుక జాప్యం నివారించి, హవుసింగ్ బోర్డు చర్య తీసుకోవాలి. హవుసింగ్ ఈ నాడు మధ్య తరగతి, పేద తరగతి వారికి ఎంత ఇబ్బందికరంగా ఉందో మనకు తెలుసు. ఈ సమస్యను నివారించడానికి గాను హవుసింగ్ బోర్డును ఏర్పాటు చేసినా, ఆ సమస్య తప్పడం లేదు. కనుక ఆ ప్రగతిని పెంచు స్థాయి ద్వారా పూర్తి చేయడానికి వెంటనే నిబంధనలు చేసి, చర్య తీసుకుంటారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:—అధ్యక్షా, మొత్తం స్టేట్‌లో 219 ప్రదేశాలలో డిమాండ్స్ సర్వే చేయడం జరిగింది. ఇది 1983 కి పూర్వమే జరిగింది. దాదాపు 1 లక్షా, 34 వేల అప్లికేషన్లు వచ్చాయి. దానికి సంబంధించి 219 స్థలాలలో కట్టాలంటే కనీసం 20 సంవత్సరాల కంటే ఎక్కువ పట్టదు ఎంత త్వరితంగా చేసినా చేయడం సాధ్యం కాదు. మేము కడుతున్న ఇండ్ల సంఖ్య చూస్తే, ప్రతి సంవత్సరానికి 10 వేల ఇళ్ళ కంటే కట్టలేకపోతున్నాము హవుసింగ్ బోర్డుకి సంబంధించినంత వరకు ఇప్పటి వరకు 45 స్థలాలలో కట్టగలిగాము. మిగతా స్థలాలకు సంబంధించి ఎమి చేయాలి అనేది పరిశీలించాము. పరిశీలించి ఎక్కడయితే టవున్స్ ఉన్నాయో, మునిసిపాలిటీలు ఉన్నంత వరకూ పరిమితం చేసి, మునిసిపాలిటీలు లేని చోట్ల డిమాండ్ సర్వే చేశాము. అటువంటి చోట్ల ప్లాట్స్ డెవలప్ చేసి, అప్లికేషన్స్ ఇచ్చి ఉన్నారు. ఆ లాండ్స్ ఎలాట్‌మెంటు చేసి, లాండ్ ఎక్విజిషన్ డెవలప్‌మెంటు కొంత కలుపుకుని ఇవ్వడానికి ఆలోచిస్తున్నాము. పరిశీలనలో ఉంది. ఇప్పుడే కట్టడానికి సాధ్యం కాదు కనుక...

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:—నేను అడిగింది నెల్లూరు గురించి.

శ్రీ ఎన్. యతిరాజారావు:— నెల్లూరులో కూడా కండర్లు కాల్‌ఫర్ చేశారు నాకు తెలిసినంతవరకూ. ప్రస్తుతం నా వద్ద సమాచారం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— హవుసింగ్ బోర్డు గృహ నిర్మాణ కార్యక్రమాల సందర్భంలో లాండ్ ఎక్విజిషన్ పూర్తి అయిన తర్వాత నిర్మాణం తుది దశకు వచ్చిన తరువాత జెనిఫిషియరీస్ నుంచి అప్లికేషన్లు తీసుకుంటే బాగుంటుంది. లాండ్ ఎక్విజిషన్ కూడా కాకముందే అప్లికేషన్లు తీసుకోవడం డబ్బు కట్టించుకోవడం జరిగితే ప్రజలలో దురభిప్రాయం వస్తుంది. దీని విషయంలో సరయిన చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు:—అప్లికేషన్స్‌తో పాటు హెచ్.ఐ.జి. ఇంటికి రు. 2,000, ఎం.ఐ.జి. ఇంటికి రు. 1,000, ఎల్.ఐ.జి. ఇంటికి (1 వ రకం) రు. 200, ఎల్.ఐ.జి. 2 వ రకం ఇంటికి రు. 100 మాత్రం ఇ.ఎం.డి గా తీసుకున్నారు. అంతకంటే తీసుకోలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—ఇళ్లు కట్టిన తరువాత తీసుకుంటారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు:—ఇళ్ల నిర్మాణం ఒక దశకి వచ్చిన తరువాత 80 శాతం కాస్టు డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ పి వెంకటపతి:—మొదలు కట్టుకున్నవాటి గురించి అడగాలి అన్నారు. ఈ డబ్బు కట్టించుకున్నది ప్లాట్సు గురించా ?

శ్రీ ఎన్. యతిరాజారావు:— డిమాండ్స్ సర్వేకి సంబంధించి నేను చెప్పాను.

శ్రీ పి. వెంకటపతి:— వాటిలోని పేర్లు తారుమారు అయినట్లుగా వచ్చాయా ?

శ్రీ ఎన్. యతిరాజారావు:—రాలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—లాండ్ ఎక్విజిషన్ పూర్తిగా అయిన తర్వాత, ఇళ్లు కట్టడం సగం అయినా అయిన తరువాత, అప్లికేషన్లు కాన్సిల్ చేసి, అవసరమైన మొత్తాన్ని తీసుకుంటే అభ్యంతరం లేదు. కాని లిటిగేషన్‌లో ఉండగానే తీసుకుంటే ప్రజలు అసంతృప్తి చెందుతారు. మీకు కూడా బాధ్యత పెరుగుతుంది. దీనిని సవరిస్తారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు:—అధ్యక్షా, ఇది ఇప్పుడు పెట్టిన పద్ధతి కాదు. 1982 కన్నా ముందే ప్రవేశపెట్టబడింది. ఎక్కడైతే డిమాండు ఉంటుందో అక్కడ కట్టాలని అప్పుడు నిర్ణయించారు. ఒక నోటిఫికేషన్ ఇచ్చి, ఈ తేదీలోగా అవసరం ఉన్నవారు అప్లికేషన్స్ ఇచ్చి చాంతో పాటు ఇ ఎం. డి. కట్టమంటే అప్లికేషన్స్ ఇస్తున్నారు. ఇంతమందికి అవసరం అవుతుందని అనుకుని, ఆ తరువాత లాండ్ ఎక్విజిషన్ ప్రారంభం చేయడం జరుగుతుంది. సరైన పద్ధతి అని సమర్థించుకోవడం కాదు కాని ఇంతవరకు తీసుకున్నది ఆ విధంగా చేయడం, ఇకముందు ఏరంగా చేయాలి అనేది ఆలోచిద్దాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఇదివరకు చేసినది వేరే ప్రభుత్వమే. కాని చాలాకాలంగా వస్తున్న ఆనవాయితీ, ఇప్పుడు కూడా అమలు సి, నిబంధనలు పెట్టారు. ఇకముందైనా ఆ పాత పద్ధతిని స్పష్టి చెప్పి సరికొత్త పద్ధతిలో లాండ్ ఎక్విజిషన్ అయిన తరువాత చేస్తారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :—ఈ ప్రదేశాలలో కాకుండా నూతనంగా కట్టే సందర్భాలలో ఆలోచిస్తాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నర్సాపేట్):—అధ్యక్షా, ఇ. ఎం.డి. లు ఎల్.ఐ.జి., హెచ్. ఐ. జి., ఎం ఐ. జి, లకు కొంత మొత్తం అప్లికేషన్‌తో పాటు వసూలు చేస్తున్నారు. సుమారు 1000 మంది అప్లికేషన్స్ ఇస్తే అందులో 100 మంది మాత్రమే ఇస్తున్నారు. మిగితా వారికి ఇవ్వడం లేదు. కనుక ఎవరికి ఇవ్వడానికి నిర్ణయిస్తారో వారి నుంచే ఇ. ఎం. డి. కట్టించుకోండి. లేదా ఇళ్లు కట్టిన తరువాత తీసుకోండి. ఇంతకుముందు ఏ పద్ధతిలో చేశారు ? ఎంతమంది అప్లయి చేశారు?

శ్రీ ఎన్. యతిరాజారావు :—ఈ విషయంలో ఉన్నత స్థాయి సమావేశం ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగింది. దానికి ప్లానింగ్, ఫైనాన్స్, హౌసింగ్ బోర్డ్‌కి సంబంధించిన అధికార్లు హాజరయినారు. అంతా కూర్చుని మాట్లాడుకుని ఒక విధాన నిర్ణయానికి రావడం జరిగింది. ఇకముందు చేసే వాటికి సభ్యులు కోరినట్లుగా అప్లికేషన్స్ కాన్సిల్ చేసే విషయంలో, ఎవరికి ఇస్తామో వారి నుండే తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పటివరకూ ఉన్నవాటికి మాత్రం పరిమితం చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, క్వశ్చన్‌కి సంబంధించి, ఎంత మంది అప్లయి చేశారు ? ఎంత మందికి లాటరీ ద్వారా ఇచ్చారు ? ఇవ్వని వారు నుండి కూడా ఇ. ఎం. డి తీసుకోవడంలో ఉపయోగమేమిటి ?

8-50 a.m. శ్రీ ఎన్. యతిరాజారావు :—మొత్తం 1061 అప్లికేషన్లు వచ్చాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇళ్లు అందరికీ ఇచ్చారా? లాటరీ తీసాము అన్నారు ఇంతకు మునుపు.

శ్రీ ఎన్. యతిరాజారావు :—1061 ఇళ్లు నిజామాబాద్ కోసం నోటిఫికేషన్ ఇచ్చాము. డిమాండు సర్వేక్రింద.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—దానిలో ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? ఎంత మంది ఇ. ఎం డి. కట్టారు?

శ్రీ ఎన్. యతిరాజారావు :—నిష్ఠితం ఆ సమాచారం నా వద్ద లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—క్వశ్చనే అది కదా? నిశ్న బి లో ఉంది. పర్మిట్లు అందుకోవడానికై ఎంత సొమ్ము జమ చేసారు? ఎంతమంది జమ చేసారు అనేది లేకుండా....

శ్రీ ఎన్. యతిరాజారావు :—మభ్య పెట్టడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మభ్యపెడుతున్నారని నేను అనలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :—పర్మిట్లను మభ్య పెట్టడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నేను అనని ముచ్చట తీసుకవచ్చి చెబుతున్నారు. పర్మిట్లను మభ్యపెడుతున్నారని నేను అనలేదు. ప్రజలు ఎంత సొమ్ము జమ చేసారు?

శ్రీ ఎన్. యతిరాజారావు :— 161 ఇళ్లు కడతామని నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఎంతమంది మాకు ఇళ్లు కావాలని ఇ. ఎం. డి. కట్టారు?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఈ ఒక్క సమాచారమే కదా, నేను చెబుతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ సమాచారమే కీలకమయినది. పదివేల మంది అప్లయి చేస్తే, తొమ్మిది వేల మందికి.....

శ్రీ ఎన్. యతిరాజారావు :— లేదు అధ్యక్షా, 1061 మాత్రమే వచ్చాయి అప్లికేషన్లు. ఇప్పుడు వచ్చిన సమాచారం వర్కారం చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—1061 మాత్రమే వస్తే మీరు తలపెట్టిన మేరకే అప్లికేషన్స్ వచ్చాయా? చాలా ఆశ్చర్యంగా ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—పూర్తి సమాచారం ఉంచే చెప్పండి.

(శ్రీ ఎన్. యతిరాజారావు —నేను మొట్టమొదటి సారి చెప్పాను. అదే మళ్ళీ మళ్ళీ అడుగుతున్నారు.

(శ్రీ ఎన్. రాఘవ రెడ్డి —లాటరీ తీసామని ఇంతకుముందు చెప్పారు. 1061 మాత్రమే వస్తే లాటరీ తీయవలసిన అవసరం ఏముంది ?

(శ్రీ ఎన్. యతిరాజారావు :—1061 అప్లికేషన్లు వచ్చాయి. ఆ మేరకు ఇళ్ళు నిర్మిస్తున్నాము.

(శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—ప్రవర్తనం సక్రమంగా లేదు.

Illegal Transport of Molasis

94—

*3545-Q—Sarvasri N. Raghava Reddy, M. Ramakrishna Rao (Khammam), B Venkateswara Rao (Madhira) and P. Venkatapathy:—Will the Minister for Excise be pleased to state :

(a) whether it is a fact that Molasses are being transported to Hyderabad City illegally in large quantities ;

(b) the quantity of molasses seized by the Excise and Police officials during 1985; and

(c) the steps taken by the Government to prevent illegal transport?

ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఎం. పద్మనాభం) :—(ఎ) అవునండీ

(బి) ఆబ్కారీ శాఖ వారు 1985లో 1 లక్ష 12 వేల 6 వందల కి. గ్రాం. మోలాసిస్ పట్టుకొన్నాడు. పోలీసు శాఖ అట్టి కేసులను గురించి తెలియ చేయలేదు.

(సి) (1) మోలాసిస్‌ను అక్రమంగా రవాణా చేసే వారిని కనిపెట్టేందుకు గాను ఆబ్కారీ శాఖకు చెందిన రెగ్యులరు సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంటు సిబ్బంది, కూడా ప్రతిరోజు ఆ మార్గాలల్లో నిఘా ఉంచుతున్నారు.

(2) హైదరాబాదు డివిజనులో చెక్ పోస్టులకు ప్రత్యేక సిబ్బందిని మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా డిప్యూటీ కమీషనర్ల అధ్వర్యంలో ప్రత్యేక దళాన్ని పటిష్టం చేయాలన్న ప్రతిపాదన కూడ పరిశీలనలో ఉంది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఖండసారీ, షుగర్ ఫ్యాక్టరీస్, షుగర్ ఫ్యాక్టరీస్‌వైన మీ అధికారులు సక్రమంగా నిఘా వేసి ఉంచనందువల్ల ఈ మొలాసిస్‌ను అక్రమ రవాణా చేసి ఎక్కువ ధనం సంపాదిస్తున్నారు. పట్టుబడింది కనుక దీనిని సరే అంటున్నారు. ఇదివరకు సూర్యనారాయణ గారు కమీషనర్ గా ఉన్నప్పుడు ఆయా ఫ్యాక్టరీస్‌తో కుమ్మక్కు అధికారులను కాపలా పెట్టి మొలాసిస్ పోకుండా జాగ్రత్త చేసి మొలాసిస్ మనకు ఇంకా ఎక్కువ వచ్చే

విధానం చేసారు. అలాంటి చర్యలు మీరు తిరిగి తీసుకుంటే ఎక్కువ మొలాసిస్ ప్రభుత్వమునకు వచ్చే విధానంగా ఉండి అవసరానికి ఇది కూడా ఒక వనరు కనుక ఆ రకమయిన ప్రయత్నం చేసి దుర్వినియోగం కాకుండా చూస్తారా? రాష్ట్రంలో ఎంత మొలాసిస్ ఉత్పత్తి అవుతున్నది? మన అవసరం ఎంత? మిగతాది ఎంతలను చేసి ఎంత తెస్తున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం :—ఈ మొలాసిస్ అక్రమ రవాణా అవుతున్నది వాస్తవమే. దీనిని కంట్రోలు చేయాలని, దీన్ని ఎక్కువ పెంచి దొంగ రవాణాను అరికట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మన రాష్ట్రంలో ఒక కోటి నలభై లక్షల టన్నుల మొలాసిస్ వస్తున్నది. ఇంచు మించుగా మన యూనిట్‌కు సరిపోతుంది. ఇండస్ట్రీస్‌కు మాత్రం కొంతవరకూ ఇతర రాష్ట్రాల నుంచీ తెచ్చుకోవడానికి పర్మిషన్ ఇస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మన అవసరాలు ఎంత? మన అవసరాల మేరకు మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతోందా? అవతల నుంచీ ఎంత తెస్తున్నారు? క్యాటగారికల్‌గా అడిగాను. దొంగ రవాణాను అరికట్టడానికి ఎఫిక్టివ్ చర్యలు తీసుకుంటారా? ఆయా ఫ్యాక్టరీస్ మీద మీరు ప్రత్యేకంగా అధికారులను ఇది వరకు సూర్యనారాయణ గారు పెట్టినట్లుగా పెట్టి ఎక్సయిజు అధికారులను వేసి మొలాసిస్‌ను ఎక్కువ రాబట్టువానికి ప్రయత్నం చేస్తారా? ఆ విధంగా చేస్తే ఖండసారి షుగర్ ఎక్కువ వచ్చే అవకాశం ఉంది.

శ్రీ ఎం. పద్మనాభం :— మన అవసరాలు 3 కోట్ల మెట్రిక్ టన్నులు. మనకు 1,40,00,000 టన్నులు వస్తున్నది. మిగతాది ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవడానికి ఆయా డిస్టలరీస్‌కు అలాగే ఆర్.ఎస్. ఫేస్ చేసే ఇండస్ట్రీస్‌కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పట్టుకున్న ఒక లక్షా 12 వేల టన్నుల మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఎవరు దీనికి బాధ్యులు? ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం :—కేసు పెట్టడం జరిగింది. మొత్తం కేసులు 19. ఈ 19 కేసులలో 14 కేసులను ఫైన్ వేయడం జరిగింది. ఇంకా 5 కేసులు విచారణలో ఉన్నాయి.

శ్రీ కుడిగాడి ప్రభాకరరావు :—ముందు ముందు ఇటువంటి అక్రమ రవాణా జరగకుండా మీరు ఫూల్ ప్రూఫ్ మెజర్స్ ఏమి తీసుకున్నారు? ఏ విధంగా దానిని ఆపుచేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది? గతంలో జరిగిన అక్రమ రవాణాలో ఆఫీసర్ల మీద క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారా?

శ్రీ ఎం. పద్మనాభం :—సిబ్బంది తక్కువ ఉండడం వల్ల ఈ దొంగ రవాణాలు జరుగుతున్నాయి, అందుచేత వీటిని అరికట్టడానికి ప్రభుత్వం సిబ్బందిని పెంచి ఎక్సైజ్ ఖండసారి యూనిట్స్ దగ్గర కాపలా పెట్టి దొంగ రవాణాను అరికట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—వివిధ చక్కెర ఫ్యాక్టరీస్, ఖండసారీ ఫ్యాక్టరీలవద్ద ఉత్పత్తిచేయబడ్డ మొలాసిస్‌ను మన రాష్ట్రంలో ఎంత అని అంచనా వేసారు ? ఎంత ఉత్పత్తి అవుతోంది ? వచ్చేది 1,40,00,000 టన్నులు. ఆవసరం 8 కోట్లు అన్నారు. మన రాష్ట్రంలో న్యాయంగా ఆడుతున్న యంత్రాల ద్వారా ఎంత ఉత్పత్తి అవుతుంది అని అంచనా ? దానిలో ఎంత భాగం మనకు రాకుండా తప్పి పోతుందనేది అంచనా వేసారా ?

శ్రీ ఎం. పద్మనాభం :—లేదు అధ్యక్షా.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మన అవసరాలను తీర్చడానికి ఎంత కావాలనేది ఆబ్జక్టివ్‌గా అంచనా వేసారు కాబట్టి ఎక్స్‌పర్ట్స్‌తో కమిటీ వేసి మొత్తం పరిశీలన చేయించి, ఎంత మొత్తం మొలాసిస్ ఉత్పత్తి కాగల శక్తి మనకు ఉన్నదో అంచనా వేస్తారా ?

శ్రీ ఎం. పద్మనాభం :—గౌరవసభ్యుల సూచన తప్పకుండా దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటపతి :—దొంగ రవాణా కావడంలో అధిక సిబ్బంది పంగతి ఎలా ఉన్నా, ఉన్న సిబ్బంది సహకారంతో ఇది జరుగుతున్న మాట వాస్తవమేనా ?

శ్రీ ఎం. పద్మనాభం :—లేదు అధ్యక్షా.

శ్రీ ఎం. రామకృష్ణా రావు :—సిబ్బంది ఎక్కువ లేకపోబట్టి అంటున్నారు. ఫ్యాక్టరీ గేట్ల వద్ద కంట్రోలు చేస్తే పట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎక్కడో కాపలా కానేదానికన్నా, సిబ్బంది ఎక్కువ లేకుండానే ప్రతి ఫ్యాక్టరీ వద్ద కాపలా సక్రమంగా ఉంచినట్లయితే ఎలా పోతుంది ?

శ్రీ ఎం. పద్మనాభం :—ముందు చెప్పిన విధంగా ఈ సిబ్బందిని పెంచి అక్కడ కూడా కాపలా పెట్టే ఆలోచన ఉంది.

శ్రీ ఎం. బాలకృష్ణారావు:—అధ్యక్షా, మన రాష్ట్రంలో పశువులదానాల ఫ్యాక్టరీకి అవసరమైన మేరకు మొలాసిస్ సరఫరా చేయకపోవడం వలన ఉత్పత్తి కుంటుపడి పశువుల యజమానులు అనేక రకాల ఇబ్బందులకు గురిఅవుతున్న మాట వాస్తవమేనా ? 9 00 a.m.

శ్రీ ఎం. పద్మనాభం:— అధ్యక్షా, వారికి యివ్వవలసిన కోటాలో 80 శాతం యివ్వడం జరుగుతుంది. ఇంకా ఎక్కువ కావలసివుంటే ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకొనుటకు పర్మిషన్ యివ్వడం జరుగుతుంది.

Payment of Library Cess

95—

*2569-Q.—Sri P. Appalanaidu (Paravada) :—Will the Minister for Youth Services, Sports & Technical Education be pleased to state :

(a) whether library cess is being paid to the Zilla Grandhalaya Samsthas by the Village Panchayat and Municipalities;

(b) if not, the reasons thereof; and

(c) whether there is any proposal to amend the Act for the direct payment of cess to Zilla Grandhalaya Samstha by the village Panchayat and Municipalities?

గ్రంథాలయ మరియు సాంకేతిక విద్య శాఖా మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు):—(ఎ) అవునండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) లేదండీ.

శ్రీ పి. అప్పలనాయుడు:—అధ్యక్షా, మంత్రిగారు ఈ ప్రశ్నకు తావు లేదని చెప్పారు. గ్రామ పంచాతీలు, మునిసిపాలిటీలు ఈ గ్రంథాలయ సెస్సును రూపాయకు 8 పైసల చొప్పున వసూలు చేయడం, ఆ వసూలు చేసినది పంచాయతీ నిధులలోను, మునిసిపాలిటీ నిధులలోను జమచేసి జిల్లా గ్రంథాలయ సంస్థలకు యివ్వకపోవడం జరుగుతూంది. అలాంటివి జరుగుతున్నప్పుడు ఈ ప్రశ్నకు తావు లేదని అనడం న్యాయం కాదు. జమచేయక పోవడానికిగల కారణాలు ఏమిటి? గ్రంథాలయ సెస్సు వసూలు చేసింది మొత్తం ఈ రోజువరకు జిల్లా గ్రంథాలయ సంస్థలకు ఎంతబకాయివున్నది? నేరుగా ఈ గ్రంథాలయసెస్సును పంచాయతీలు మునిసిపాలిటీలు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించేందుకు చట్టం ఎప్పటిలోగా తీసుకువస్తారు?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:— అధ్యక్షా, ప్రభుత్వ వుత్తర్వు ప్రకారం స్థానిక సంస్థలుకానీ, పురపాలక సంఘాలుకానీ వారు వసూలు చేసే పన్నులో రూపాయకు 8 పైసల చొప్పున జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమకట్ట వలసిన అవసరం ఉంది. ఎక్కువ శాతం స్థానిక సంస్థలు జమకట్టడం లేదు. ప్రభుత్వ వుత్తర్వు ప్రకారం పన్ను జమ కట్టడంలేదు. కాబట్టి పన్ను జమకట్టమని మా డిపార్టుమెంటు ద్వారా స్థానిక సంస్థల చైర్మన్ గారికి వుత్తర్వు యివ్వడము జరిగింది. అయినప్పటికి కూడా వారు జమ కట్టలేదు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని 8-1-1986 వ తేదీన మేము మా సిబ్బంది అధికారులతో మా జిల్లాకు సంబంధించి చర్చ చేయడం జరిగింది. ఈ చర్చలలో స్థానిక సంస్థలకు ప్రభుత్వం యిచ్చే గ్రాంటు నుంచి గ్రంథాలయాలకు రావలసిన వన్ను నేరుగా గ్రంథాలయ సంస్థలకు ఇచ్చే ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదనను చేయడం జరిగింది. ఈ ప్రతిపాదనను గౌరవ ముఖ్యమంత్రిగారు అంగీకరించడం జరిగింది. త్వరలోనే ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

(శ్రీ ఎ. అప్పలనాయుడు:— అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు నుంచి మినహాయించు కాదు మేము అడిగింది. వసూలు చేస్తున్న డబ్బు డైరెక్టుగా ఈ గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు ప్రభుత్వానికి జమచేసే పద్ధతి తీసుకువస్తున్నారా అని అడుగుతున్నాము. ఎందుచేతనంటే ఒకసారి వసూలు చేసిన డబ్బు పంచాయతీలకో, మునిసిపాలిటీలకో చెల్లించివేయడం అది పంచాయతీ సంస్థల లోనే వుండిపోవడం, అది జిల్లా గ్రంథాలయాలకు జమకాకపోవడం జరుగుతున్నది. అలా కాకుండా వసూలుచేసిన గ్రామ పంచాయతీ ఫండ్స్ ఏవిధంగా నేరుగా జమచేస్తున్నారో అదేవిధంగా గ్రంథాలయ సంస్థ హెడ్ ఆఫ్ అకౌంటుకు కట్టే పద్ధతి ఏమయినా తీసుకవస్తున్నారా ?

(శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:— అలాంటిది ఏమీలేదు.

(శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస):— అధ్యక్షా, ఇప్పుడు గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయాలకు రావలసిన సెస్సు వసూళ్లు ఎన్ని జిల్లాల నుంచి వచ్చినది, ఇంక ఎన్ని జిల్లాల నుంచి రావలసియున్నది ఏమయినా సమాచారం చెబుతారా ?

(శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— ఇది సాధ్యం కాని విషయము. పంచాయతీ సంస్థలు కొన్ని వేల సంఖ్యలో వున్నాయి. గౌరవనీయులైన సీతారాంగారు అడిగారు కాబట్టి వారి జిల్లాపంచాయితీలు 80 వేలు వున్నాయి.

(శ్రీ టి. సీతారాం :— కనీసం ఆ ఇన్‌ఫర్మేషన్ తరువాత అయినా పంపిస్తారా ?

(శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:— తప్పనిసరిగా పంపిస్తాము.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇంటి పన్ను మీద రూపాయకు 4 పైసల చొప్పున ఈ గ్రంథాలయ సెస్సు విధిస్తున్నారు. కొన్నిచోట్ల రూపాయకు 8 పైసలు వుంది. కొన్నిచోట్ల 4 పైసలు వుంది. అయితే ఈ ఇంటి పన్ను మొత్తం రాష్ట్రంలో దాని విధివిధానం ప్రకారం సంవత్సరానికి ఎంత రావలసి వుంటుంది ? గత అనుభవాన్ని బట్టి సంవత్సరానికి ఎంత వసూలు లభ్యమవుతుందని ఏమయినా చెప్పగలరా ? ఇక రెండవది, గ్రామ పంచాయతీలు చాలా భాగం ఇంటిపన్ను వసూలు చేయడంలేదు గ్రంథాలయ సంస్థల పన్ను కూడా వసూలు కావడంలేదు. దీని బదులు భూమిశిస్తు మీద పంచాయతీలకు మీరు యివ్వవలసింది సక్రమంగా జమ కావడంలేదు. అందుకోసరకు ఈ భూమిశిస్తు సెస్సులోనే గ్రంథాలయ సంస్థల సెస్సు కూడా కలిపి వసూలు చేసే పద్ధతి ప్రభుత్వం అనుసరిస్తుందా ?

(శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :—అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు ఇప్పటివరకు సరైన అంచనా ప్రభుత్వం దగ్గర లేదు. డిసివీ. నుంచి. స్థానిక సంస్థలనుంచి ప్రభుత్వానికి సరైన వివరాలు రావడం లేదు. అవన్ని దృష్టిలో పెట్టుకొని వారితో ఇబ్బందులు పడలేక స్థానిక గ్రంథాలయాలను ఆమఐచేయాలనే

దృష్టితో సమితిపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటునుంచి వేరుగా గ్రంథాలయ సంస్థలకు ఇచ్చే ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారి ఆదేశం కూడా జరిగింది

శ్రీ ఎన్. రాఘవరెడ్డి —గ్రామ పంచాయతీలకు ఇచ్చే గ్రాంటుతో నేరుగా ఇస్తాము అంటున్నారు. ఆ గ్రామ పంచాయతీలు ఎది చెల్లించాలనే ఆలోచనా లేకుండా ఎంత పర్సెంటేజ్ చేస్తారు? ఎలా కట్ చేస్తారు? ఇప్పుడు ఒక పంచాయతీ 4 వేల రూపాయలు ఇవ్వాలనా, 8 వేల రూపాయలు యివ్వాలనా అనేది నిర్ణయించుకుంటే గదా ప్రభుత్వం కట్ చేసేది. ఒక అంచనా అనేది లేదు వారి నుంచి రావలసింది ఎంత అని అంచనా లేకుండా ఎలా కట్ చేస్తారు?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :—ఈ డి.సి.పి నుంచి సరైన వివరాలు అందడం లేదు. త్వరలో అంచనాలు తీసుకొని సరైన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. అప్పలనాయుడు :—గ్రామ పంచాయతీల గ్రాంటు నుండి డిడక్ట్ చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు కానీ పథకం ప్రకారం ఇంటి పన్ను ఎంత అని వసూలు చేస్తారు ఆ వసూలు అయిన దానిలో రూపాయకు 8 పైసల చొప్పున కానీ మొత్తం డిమాండుమీద మాత్రం కాదని మనవిచేస్తున్నాను. అందుచేత ఆ పథకం ఎలా వర్తిస్తుంది? ఎలా అమలు చేస్తారు? వసూలు అయిన దానిలో రూపాయకు 8 పైసలే తీసుకోడానికి హక్కు వుంది కానీ మొత్తం డిమాండులో తీసుకోడానికి వారికి హక్కు లేదని మనవిచేస్తున్నాను. దీనిని మరి ఏ పద్ధతిలో డిడక్టు చేస్తారో సూచించవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :—అధ్యక్షా, గ్రామ పంచాయతీలనుంచి వసూలు చేసిన పన్నులో రూపాయికు 8 పైసల చొప్పున మనకు ఎంత రావలసి వుందో అంచనా చేసి ఆ అంచనా మేరకు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ పి. అప్పలనాయుడు :—అధ్యక్షా, నిర్దిష్టమైన సమాధానం కావాలి. ఏదయితే వసూలు చేస్తున్నారో దాని నుంచి డిడక్టు చేస్తున్నామన్నారు. అలా కాదు. వసూలు చేసిన దానిలో ఇంత డిడక్టు చేస్తామని, ఇంత రావడానికి, ఇంత వసూలు చేయడానికి ఒక పద్ధతి చేస్తామని చెప్పాలి. దానికి అంచనా వేసి దాని ప్రకారం కట్ చేస్తామని అంటే కాదు. ఇప్పుడు వసూలు అయిన దానిలో డైరెక్టుగా ఎంత శాతం జిల్లా గ్రంథాలయాలకు కానీ, పంచాయతీలకు కానీ, మునిసిపాలిటీలకు కానీ కట్టాలని చట్టం తీసుకువస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :— వసూలు చేసిన దానిలో రూపాయకు 8 పైసల చొప్పున అంచనా వేసిన తరువాత తగ్గుదల చేయడం జరుగుతుంది ఎంత వసూలు చేయాలో చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రామకరెడ్డి :— మంత్రిగారు ఎంతసేపు అంచనా, అంచనా అంటున్నారు. అసలు ఇండ్ల పన్ను ఎంత వసూలు అనేది లెక్కలు వుంటాయి. ఆ వసూలు అయిన మొత్తం లెక్కలు జిల్లా కలెక్టరు దగ్గర నుంచి కానీ, జిల్లా పంచాయతీ ఆఫీసరు దగ్గర నుంచి కానీ తెప్పించుకోడానికి ప్రయత్నం చేయాలి. ఎంత వసూలు అయినదో దానిని బట్టి దురాపాయకు ఏ వెసలు అని వుంటుంది. ఎంత సేపు అంచనా, అంచనా అంటారు ఏమిటి?

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— అధ్యక్షా, దయ చేసి ఇప్పుడయినా మంత్రిగారు గ్రామ పంచాయతీల నుంచి, గ్రంథాలయాల నుంచి ఎంత వసూలు చేయాలో తెలుసుకుంటారా?

శ్రీ సిహెచ్. అమ్యున్నపాత్రుడు :—తప్పకుండా తెలుసుకుంటాను.

శ్రీ డి. శ్రీవాదరావు (మంథని) :—అధ్యక్షా, ఇప్పుడు యీ ప్రశ్నకు, మంత్రిగారు యిచ్చే సమాధానానికి ఏమైనా సంబంధం వుంటే, లేదో మీరే విచారించాలి. గౌరవసభ్యులు శ్రీ వీరాంగారు స్పష్టంగా అడిగారు — గ్రామ పంచాయతీలు ఎన్ని వున్నాయి? ఎంత సెస్సు వసూలు అవుతున్నది? అని. మంత్రిగారు సిబ్బందితో డిస్కస్ చేశామంటున్నారు. ఈ వివరాలు లేకుండా, సిబ్బందితో దేనిపై డిస్కస్ చేశారు? గ్రామ పంచాయతీలు ఎన్ని వున్నాయి? సెస్సు ఎంత వసూలు అవుతున్నది? టాక్సు ఎంత వసూలు అవుతున్నది దాని నుండి లైబ్రరీ సెస్సు ఎంత? అది తెలిస్తే ఏ డిస్కషన్‌కయినా వుపయోగపడుతుంది. కాని, ఇక్కడ మంత్రులు పొరపాటుగానో, అలవాటుగానో చూసామనో, పరిశీలిస్తామనో చెప్పేస్తున్నారు. ఈ ప్రశ్నకు సంబంధించి పూర్తి సమాచారం మంత్రిగారు యివ్వలేదు కాబట్టి, యీ ప్రశ్నను పోస్టుపోన్ చేసి, పూర్తి సమాచారం సభకు యిప్పించవలసిందిగా కోరుతున్నాను. 9–10 a.m.

శ్రీ సిహెచ్. అమ్యున్నపాత్రుడు :—పోస్టుపోన్ చెయ్యవలసిన అవసరం లేదు. సరియైన సమాధానం ఇవ్వడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—పూర్తి సమాచారం తెలుసుకుని టేబుల్ పైన పెట్టండి.

Management and workers Arbitration Board

96—

*3168-Q.–Sri. G. Yadagiri Reddy (Ramannapet) :–Will the Minister for Labour and Printing be pleased to state:

(a) whether there is any proposal to set up a Management and Workers Arbitration Board:

(b) the functions of the Board; and

(c) the time by which it will be constituted?

కార్మిక శాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి):—

(ఎ) లేదండీ.

(బి,సి.) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :— కార్మికులు తమ సమస్యల గురించి, హక్కుల గురించి అడుగుతున్నప్పుడు యాజమాన్యం వాటిని పరిష్కరించకుండా, కార్మికులను ఆక్రమంగా అణచివేయడం జరుగుతున్నది. ఇలాంటి సందర్భాలలో కార్మికుల సమస్యలను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ఒక మధ్యవర్తిత్వ మండలిని ఏర్పాటు చేస్తే మంచిది గదా అని మేము ప్రశ్నిస్తున్నాము.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— పరిశీలన చేస్తాం.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :—పరిశీలించడం కాదు, అధ్యక్షా, మంత్రులు ఒక దానికి సరియైన సమాధానం చెప్పడం లేదు, పరిశీలిస్తాం, ఆలోచిస్తాం అని చెప్పడం సరియైన సమాధానం కాదు. ఫలానా తేదీలోపల దీనికి సంబంధించి ఒక కమిటీని వేస్తామనో, లేక మరేదైనా ఏర్పాటు చేస్తామనో చెప్పాలి గదా, ప్రతి ప్రశ్నకూ అసెంబ్లీలో యిటువంటి సమాధానాలే వస్తున్నవి.

శ్రీ వి. శ్రీరాములు (పర్ధన్నపేట) :— ఇంతకుముందు యీ విషయం చర్చకు వచ్చినప్పుడు యీ మండలి ఏర్పాటు చేస్తామనే ఆలోచన యివ్వడం జరిగింది. కాని, మండలిని ఏర్పాటు చేయడం జరగలేదు. కార్మికులు హక్కులు కాదని యాజమాన్యం లే ఆఫ్, లాకౌట్లు ప్రకటిస్తామన్నప్పుడు, ప్రభుత్వం పర్మిషన్ యివ్వకపోయినా యాజమాన్యం వారు ప్రభుత్వాన్ని ఖాతరు చెయ్యకుండా లే ఆఫ్, లాకౌట్స్ ప్రకటిస్తున్నారు. ఇందుకు డి.బి.ఆర్ మిల్స్ యాజమాన్యాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రభుత్వం కార్మికుల హక్కులు కాపాడడానికి ఏమి చేయదలచుకున్నది? యీ మండలిని ఏర్పాటు చేసే ఆలోచన లేకపోతే, మరో వ్యవస్థను దేనినైనా ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన వుందా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— యాజమాన్యానికి, కార్మికులకు మధ్య అప్పుడప్పుడు చిన్న చిన్న సమస్యలు, పరిష్కారం కాని సమయంలో యీ విషయమై కార్మికులను, యాజమాన్యాలను అడగడం జరిగింది ఇదుపర్యాయం యీ మధ్యవర్తిత్వ మండలి ఏర్పాటును వ్యతిరేకిస్తున్నవి. అందుకే యీ విషయం ప్రభుత్వం ఆలోచించడం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :—అది కాకపోతే, మరేదైనా వ్యవస్థను ఏర్పాటు చెయ్యడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అవసరమనుకుంటే మధ్యవర్తిత్వ మండలిని ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

శ్రీ నాయని నరసింహా రెడ్డి ముషీరాబాద్) :— మంత్రిగారు మధ్యవర్తిత్వ మండలిని ఏర్పాటు చెయ్యడానికి పరిశీలన చేస్తామంటున్నారు. ఇప్పుడు చాలావరకు మేనేజిమెంట్లు కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా, లేబర్

డిపార్టుమెంటు మాట వినకుండా, మంత్రిగారి మాట వినకుండా మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. వీటిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇలాంటి సమస్యల పరిష్కారానికి ఒక మధ్యవర్తిత్వ మండలి ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగంగా వుంటుంది. కాబట్టి, అటువంటిదానిని ఏర్పాటు చెయ్యడానికి వెంటనే కన్‌స్ట్రక్టివ్‌గా ఏమైనా ఆలోచన వుందా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—1981 లో మధ్యవర్తిత్వ పోరిత్సానాక మండలి మన రాష్ట్రంలో పని చేసింది. దాని పని తీరుతెన్నులే ఫలితాలు శూన్యం. నిజమే, నగరి హోరెడ్డి గారు చెప్పినట్లుగా మొండి వైఖరి ప్రదర్శిస్తున్న యాజమాన్యాలు ఎన్నో వున్నాయి, వాటిని లొంగదియ్యడానికి, వున్న చట్టంలో సమగ్రమైన మార్పులు అవసరమని ప్రభుత్వం భావించింది, మధ్యవర్తిత్వ మండలి అవసరమని గౌరవసభ్యులు భావిస్తే, వారి సలహాను దృష్టిలో వుంచుకుని, మండలిని ఏర్పాటు చెయ్యడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఇదివరకు యీ కన్‌సీలియేషన్ బోర్డ్ వలన కలిగిన అనుభవం వున్నది, అది అంత సంతృప్తికరంగా లేదు, ఫలితాలు శూన్యమని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు జరుగుతున్నదేమంటే - కార్మికులు యజమానులతో బేరసారాలు చేసిన తరువాత, యజమానులు ఏమాత్రం ఒప్పుకోక పోవడంవల్ల, మొండి వైఖరి ప్రదర్శిస్తుండడం వల్ల అప్పుడు వారు మెట్టుకు దిగడం, ఆ తరువాత కోర్టు సభ ముందుకు వచ్చినప్పుడు ఆ సమస్యలు ప్రభుత్వ దృష్టికి వస్తున్నవి. సమ్మెల వల్ల కార్మికులు ఎంతో నష్టాలకు గురి అవుతున్నారు, ఉత్పత్తి దెబ్బ తింటున్నది. ఇది పరిష్కరించడంలో ప్రభుత్వంలో ఎంతో కాలాహారం జరుగుతున్నది – పని భారం వల్లనో, ఇతర యిబ్బందులవల్లనో. కాబట్టి, ఏదయినా ఒక సమస్య ఉత్పన్నమైనప్పుడు వెంటనే గమనించి, ఉభయులతో చర్చించి, యోగ్యమైన పద్ధతిలో పరిష్కరించడానికి, లేక, చాలా లేవదీసిన సమస్య యోగ్యమా, కాదా, లేక యిందులో తప్పెవరది? అనేది నిర్ణయించడానికి ఒక మధ్యవర్తిత్వ సంఘం ఏర్పాటు చేయాలని కోరిక్ యూనియన్లు అంటున్నారు. మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించి, ఉన్నతాధికారులతో కూడిన వ్యవస్థ ఏర్పాటు చేస్తే యీ అనేక యిబ్బందులు పరిష్కరించడానికి నివారించడానికి అవకాశం వుంటుంది. ఇలాంటి దానిని, ఇదివరకు వున్న అనుభవంతో గాక, కొత్త అనుభవం దృష్టిలో పెట్టుకొని నెలకొల్పడానికి ఆలోచిస్తారా?

Misappropriation of M.A.D.A Funds

97—

*1438-Q.-Sri A. Madhava Reddy (Bhongir) :—Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether it is a fact that the amounts sanctioned under M.A.D.A. scheme during 1984-85 in Nalgonda District, have been misappropriated; and

(b) if so, the action taken in the matter?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. రామారావు) :—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(శ్రీ ఎ. మాధవరెడ్డి — 1984–85 వ సంవత్సరంలో మా. డా స్కీము క్రింద 3½ లక్షల రు. లు నల్గొండ జిల్లాకు యిచ్చినవిషయం వాస్తవమేనా? మా. డా క్రింద యిచ్చిన యీ డబ్బును ఏ పద్ధతిలో గ్రౌండ్ చెయ్యాలో అట్లా చెయ్యకుండా కేవలం చెక్స్ ద్వారా అధికారులు యీ డబ్బు పంచుకున్న విషయం వాస్తవమేనా? ఆ పంచుకున్న అధికారిని ఎ. సి. బి. వారు పట్టుకున్న విషయం వాస్తవమేనా? ఎ. సి. బి. వారు పట్టుకోవడం, నిధులు దుర్వినియోగం కావడం జరిగినప్పుడు, దానిని రికవర్ చెయ్యడానికి, ఆ ఒక్క ఆఫీసరే కాకుండా, దానికి సంబంధం వున్న అందరు ఆఫీసర్లపై ఏమి చర్య తీసుకోవడం జరిగింది?

(శ్రీ జి. రామారావు :— 1984–85వ సంవత్సరంలో నల్గొండ జిల్లాకు రు. 3, 49, 500 లు మా. డా పథకం క్రింద మంజూరు చేసినాము. ఈ జిల్లాలో 17 మా. డా పాకెట్స్ గలవు ఇందులో 138 గ్రామాలు గలవు. గిరిజనుల జనాభా లక్షా 26 వేలు. 1984–85 లో యీ క్రింద చేపట్టిన కార్యక్రమాలు చేపట్టడమైనది. సేద్యపు నీటి వసతులు... (అంతరాయం)

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సభ్యులు అడిగిన దానికి, మంత్రిగారు చెప్పే దానికి సంబంధం లేదు. సభ్యులు దుర్వినియోగం జరిగింది. ఎ. సి. బి. వారు పట్టుకున్నారు. అది వాస్తవమేనా? అని వారు అడిగితే, మంత్రిగారు యింకేమిటో చెబుతున్నారు

(శ్రీ జి. రామారావు :— జిల్లా గిరిజనాధికారి కనకాంబరంను పట్టుకున్నారు. మొత్తం రికార్డ్సు ఎ సి. బి, వారు తీసుకుపోయినారు. ఎంక్వయిరీ నడుస్తున్నది. 7 వేల రు లు లంచం తీసుకున్న సందర్భంగా ఎ. సి. బి. వారు పట్టుకున్నారు. ఇంకా రిపోర్టు రాలేదు ఎంక్వయిరీ నడుస్తున్నది. జిల్లా అధికారి సస్పెన్షన్‌లో వున్నారు ఆ రిపోర్టు వచ్చిన వెంటనే పూర్తి వివరాలు యివ్వగలను.

9-20 a.m.

(శ్రీ ఎ. మాధవరెడ్డి :— 3½ లక్షల దుర్వినియోగం జరిగింది. లంచము తీసుకోటమూ వుండగా కేవలం 7 వేల రూపాయలను పట్టుకొన్నారు. ఈ కేసులో ఎంతమంది అధికారులు ఇన్‌వాల్వ్ అయినారు? వీరందరిపైన చర్య తీసుకొని డబ్బును రికవరి చేశారా? ఈ మొత్తం ఏ పద్ధతిలో గ్రౌండ్ చేయాలో ఆ పద్ధతిలో జరిగిందా?

(శ్రీ జి. రామారావు :— ఎ సి. బి. రిపోర్టు వచ్చిన తరువాత దీనిలో ఇన్‌వాల్వ్ అయిన అధికారులపైన ఏమి చర్య తీసుకోవాలో అది తీసుకుంటాం,

(శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— వాస్తవంగా గిరిజనులకు అందవలసిన 82 వేల చిల్లర మొత్తాన్ని అధికారులు ఒక కుంభకోణంగా తీసివేశారు. పశువులు కొనిచ్చినా, కరెంటు మోటారు యిచ్చినా వస్తు రూపేణా కొని యివ్వాలి కాని డబ్బు రూపేణా యిస్తూ కొంత మొత్తం అధికారులు తీసుకొన్న సందర్భంలో ఎ సి. బి. వారు పట్టు కోవడం జరిగింది. గిరిజనుల సంక్షేమానికి ఉద్దేశింపబడిన ఈ డబ్బు దుర్వినియోగమైంది. ఈ నల్గొండ జిల్లాలోనే కాదు. రాష్ట్రం మొత్తంమీద అన్ని జిల్లాలలో జరుగుతున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? ఎ. సి. బి. దగ్గరకు వచ్చి ఎన్ని రోజులైనది? రిపోర్టు రావడానికి యింకా ఎంత కాలం పడుతుంది? ఎందుకు యింతవరకు చర్య తీసుకొనలేదు? దీని దృష్ట్యా మిగతా జిల్లాలలో ఈ విధంగా దుర్వినియోగం జరగకుండా, వస్తు రూపేణా యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ జి. రామారావు :— కంప్లెయింట్ వస్తే తప్పకుండా చర్య తీసుకొంటాం. గౌరవ సభ్యులు చెప్పిన సూచనను పరిశీస్తాం. ఎ సి. బి. రిపోర్టు రాగానే తప్పకుండా తగు చర్య తీసుకొంటాం.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— 7 వేల రూపాయలు తీసుకొంటూ వుండగా అధికారి పట్టుబడ్డాడు. కాని మొత్తం డబ్బు దుర్వినియోగమయింది. మొత్తం అంతటిమీద ఎ. సి. బి. చేత ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధముగా వున్నారా?

(శ్రీ జి. రామారావు :— పరిశీస్తాం.

(శ్రీ ఎం. బి చౌహాన్ (దేవరకొండ) :— ఎ. సి. బి. రిపోర్టువచ్చిన తరువాత చర్య తీసుకొంటామన్నారు. 1985 జనవరి, ఫిబ్రవరిలో, కనకాంబరం అనే ఆయనను ఎ. సి. బి. వారు పట్టుకొన్న విషయం మంత్రిగారు చెబుతున్నారు. మొత్తం శాంక్షన్ అయిన 82 లక్షల చిల్లర స్వాహా చేయడంలో ఆయన ప్రధాన పాత్రను వహించారు బావులు తవ్వించినట్లు చెబుతున్నారా? దేవరకొండ నియోజకవర్గంలో ఒక్క బావి అయినా, చూపించగలరా? కరెంటు మోటర్స్ కి యిచ్చినది చూపించగలరా? సంవత్సరమైనా ఎ. సి. బి. రిపోర్టు రాకపోవడం విచారకరం. రిపోర్టు ఎప్పటికి వస్తుంది?

(శ్రీ జి. రామారావు:— ఎ. సి. బి రిపోర్టు తొందరగా తెప్పించడానికి ప్రయత్నం చేస్తాను. మిస్ అప్రొప్రియేషన్ అయితే తప్పకుండా చర్య తీసుకొంటాము. రిపోర్టు రాకముందు ఏమీ చేయలేము. రిపోర్టు వచ్చిన తర్వాత తప్పకుండా చర్య తీసుకొంటాను.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:—మొత్తం 82 లక్షలు దుర్వినియోగం పైన విచారణ జరిపిస్తారా?

(శ్రీ జి. రామారావు:—మిస్ అప్రొప్రియేషన్ అయినదీ, లేనిది రిపోర్టు వస్తేనేగాని తెలియదు. ఎంక్వయిరీ పూర్తి అయ్యి రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకొంటాం.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు—దీనిపైన పూర్తి సమాచారం రాలేదు. సభ్యులకు తృప్తికరంగా లేదు. ఇవాళ అడిగిన స్పెసిఫిక్ ప్రశ్నలకు రేపు జవాబు వచ్చే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:—గౌరవ సభ్యులు అడిగినపుడు చర్య తీసుకొంటామని హామీ యిచ్చారు.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—మంత్రిగారి సమాధానం వేగ్ గా వుంది. దయచేసి రేపటికి వాయిదా వేయండి. స్పష్టమైన సమాధానం చెప్పించండి.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి ఆయన రేపు కూడా సమాధానం చెప్పలేరు. ఇంకొక మంత్రిగారిచేత సమాధానం చెప్పించండి. లేకపోతే డిపార్టుమెంటునుంచి తెప్పించి వారి పూర్వకంగా సమాధానం యిప్పించండి. 7 వేలు తీసుకొంటూ వుండగా ఎ.సి.బి. వారు పట్టుకొన్నారు. మొత్తం 82 లక్షల చిల్లర దుర్వినియోగం మీద ఎంక్వయిరీ చేయించి రిపోర్టు తెప్పిస్తారా? 82 లక్షలు ఎటు ఖర్చు అయినది రిపోర్టు తెప్పించాలి దీనిపైన పూర్తి విచారణ జరిపించి రిపోర్టు ఇక్కడ పెట్టే ఏర్పాటు చేయాలని తమరు ఆదేశించాలి.

(శ్రీ డి. రామారావు:— 82 లక్షల చిల్లర ఖర్చు పైన ఎంక్వయిరీ చేయిస్తున్నాం. మొత్తం రిపోర్టు వచ్చిన తరువాత ఏ అధికారి ఇన్వాల్వ్ అయినా తప్పకుండా వారిపైన చర్య తీసుకుంటామనిముందే చెప్పాను. ఎంక్వయిరీ అయ్యే వరకు ఏమీ చెప్పలేను. తొందరగానే రిపోర్టు తెప్పిస్తాం.

Unauthorised Occupation of Govt. Land in Yusufguda

98—

* 1358-T-Q.-Sarvasri G. Buchaiah Chowdary, K. Satyanarayana (Ibrahimpatnam), M. Gopalakrishna (Kakinada), A. Madhava Reddy, I. S. Raju (Kothapet):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that some persons have unauthorisedly occupied the Government Land of 150 acres in Survey Nos. 149/1–147, 129/101 in Yousufguda, Hyderabad;

(b) whether the Government have noticed that some anti-social elements and some political Leaders are behind this; and

(c) if so, the action taken thereon ?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి):—

(ఎ) అవునండీ. హైదరాబాదు జిల్లాలోని యుసఫ్ గూడాలో 149,147 భూసర్వే నెంబర్లలోని ప్రభుత్వభూములను అనధికారంగా ఆక్రమించుకొన్న మాట నిజమే. అయితే, ఆ గ్రామంలో 129/101 సర్వే నెంబరులో ఏ భూమి లేదు.

(ఎ) భూమి కబ్జాదార్లు యూసఫ్‌గూడాలోని 149/1 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని అనధికారంగా ఆక్రమించుకొని అమ్మకొన్నారు. 147 సర్వే నెంబరులోని భూమిని గుడిసె వాసులు ఆక్రమించుకొన్నారు. ఇందులో చాలామంది స్థానిక నాయకులకు సంబంధం వున్నట్లు విచారణలో వెల్లడైంది

(సి) ఆక్రమణదార్లపై చర్య తీసుకోవడం ప్రారంభించగా వారు కోర్టులలో సివిలు దావాలు దాఖలు చేసి 1985లో తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తరువులు పొందారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—హైదరాబాదు నగరంలోని దురాక్రమణల సర్వేలో ఇదొక పర్వం. పర్యుత సభలో ప్రాతినిధ్యము వహిస్తున్న ***మంత్రం దీని వెనక వున్నట్లు వుంది. గుడిసె వేసుకోవడానికి గుడిసెకు రూ. 100/లు తీసుకొని పురికొల్పారని వుంది. దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలి. సర్వే నెంబరు 129/101 యూసఫ్‌గూడాలో వుందా ? దాని వివరాలు చెబుతారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అది జాగీరు విలేజి. గంగారాం అనే ఆయన ఆక్రమణలో వుంది. చంద్రకాంత్ అనే ఆయన ఆక్రమణలో 8 ఎకరాలు వుంది. 1974-75 లో జగదీశ్ బాబు అనే ఆయన పేరు మీదకు మారింది. ఇది ప్రభుత్వ భూమి అనే దాఖలా వుంది. అప్పుడున్న తహశీల్దారు ఎవిక్షన్ నోటీసు యిస్తే ఆర్.డి.ఓకు అప్పీల్ చేశారు ఆర్.డి.ఓ తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఈ కేసు డిస్పోజ్ ఆఫ్ అయ్యేవరకు తొలగించవద్దని ఆదేశాలిచ్చారు. తొలగిస్తారని జగదీస్ బాబు కోర్టుకుపోయి ఇంజెంక్షన్ తీసుకొన్నారు. ఈ 8 ఎకరాల చిల్లరకు సంబంధించి. ఇబ్రహీంఖాన్, వేణుగోపాలరావు, జగదీస్ బాబు అమ్మకం సాగించినట్లు తెలుస్తున్నది. కోర్టులో వుంది. 8 ఎకరాలకు సంబంధించి ఎవిక్ట్ చేయడం కష్టమయినది. కోర్టులో కౌంటర్ వేయడం జరిగింది. ఇంజెంక్షన్ తొలగించి రివైవ్ చేశారు. సర్వే నెంబరు 147 కు సంబంధించి 89 ఎకరాల చిల్లర మునిసిపల్ కార్పొరేషన్‌కు 1982 లో స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం యిచ్చింది. దానిలో 12 ఎకరాలను గుడిసె వాసులు ఆక్రమించుకున్నారు. గుడిసె వాసులను తొలగిచాలని, 9.30 a.m. ఎవిక్ట్ చేయించాలని 1985 లోనే ఆదేశించడం జరిగింది . ఎలిజిబుల్ ఎన్‌క్రోచర్స్‌కు ఆల్టర్నేటివ్ సైట్ చూపించాలని కూడా ఆదేశాలు జారీచేయడం జరిగింది. యూసుఫ్‌గూడాలోని సర్వేనెంబర్ 126 లోని 126 మంది ఎలిజిబుల్ ఎన్‌క్రోచర్స్‌ను రిహాబిలెటెడ్ చేయాలని ఆలోచించడం జరిగింది. ఎలిజిబుల్ ఎన్‌క్రోచర్స్‌ను నిర్ణయించడంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే. వారిని తొందరగా నిర్ణయించి 126 సర్వేనెంబర్‌కు 147 నుండి వారిని తరలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు దీనిని క్షుణ్ణంగా పరిశీలించి వచ్చినందుకు అభివందనాలు. చివరకు దీని సారాంశం ఏమిటంటే గంచె చేను మేసింది. ప్రభుత్వ అధికారుల జోక్యంవల్ల దురాక్రమణలు విపరీతంగా జరిగాయి. ఒక్క యూసఫ్‌గూడాలోనే కాదు, అన్ని చోట్లా యిదేవిధంగా జరిగింది. అర్హత

*** Expunged as ordered by the Chair.

గలవారు, అర్హత లేనివారు కూడా ఆక్రమించుకున్నారు కోర్టు నుండి ఇంజెక్షన్ ఆర్డర్లు కూడా తెచ్చుకున్నారు. మొత్తం అన్నిచోట్లా ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవటానికి ప్రభుత్వం ఏటువంటి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబోతున్నది ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఈ మూడు సంవత్సరములలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత ఆక్రమణలు తగ్గాయి, కట్టుదిట్టాలు చేయడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి 149/1 సర్వే నెంబరులో గల మూడు ఎకరాల 7 గుంటలకు సంబంధించి జగదీశ్ బాబు ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగింది. దానిమీద రిజెక్షన్ స్టేటుమెంటు గోలొండ ఎమ్.ఆర్.ఓ. ఫయిల్ చేయడం జరిగింది. తొందరగానే సివిల్ కోర్టులో డిస్పోజ్ అఫ్ చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— జగదీస్ బాబు ఎప్పుడు ఇంజెక్షన్ ఆర్డర్ తెచ్చాడు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—1985 లో తెచ్చుకున్నాడు. సర్వే నెంబరు 147 కు సంబంధించి ఇంజెక్షన్ ఎటువంటిది కాని లేదు. 12 ఎకరాలలో గుడిసెవాసులు ఆక్రమించుకున్నారు. ఎలిజిబుల్ ఎన్ క్రోచర్ కు 126 లో ఇవ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 147 నుండి ఎవిక్ట్ చేయించాలి. అది మునిసిపల్ స్టాఫ్ క్వార్టర్స్‌కు యిచ్చిన భూమి అని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— 1985 ఏ నెలలో ఇంజక్షన్ ఆర్డర్ తీసుకు రావడం జరిగింది ? ఈ ప్రశ్న మేము వేసేంతవరకూ అధికారులు నిద్రపోతూ ఎందుకు వున్నారు ? ఇంజక్షన్ తీసుకురావడానికి తోడ్పడిన అధికారులపై చర్య తీసుకుంటారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— 18-10-1985 న ఇంజక్షన్ ఆర్డర్ వచ్చింది. అధికారులకు సంబంధం లేదు. అధికారిని రెస్పాండెంట్‌గా పెట్టి జగదీశ్ ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అధికారిపై ఎందుకు చర్య తీసుకోలేదు ? గుడిసెవాసుల నుండి డబ్బు తీసుకుని గుడిసెలు వేయించారు. సర్వే చేసేటప్పుడు పెద్దవారితో కలసి బోగస్ పేర్లు చేర్చే ప్రయత్నం వుంది. దురాక్రమణదారులను తొలగిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— సర్వేనెంబర్ 147 లో వున్న 12 ఎకరాలలోని గుడిసెవాసులకు ఎవరి పోర్షన్ వున్నదో ఆ ఇన్ఫర్మేషన్ లేదు. వారికి ఆల్టర్నేటివ్ సైట్ ఇవ్వటానికి ప్రయత్నం చేస్తాము. జాప్యం జరిగిన మాట యథార్థమని ఒప్పుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ ప్రశ్న వేసిన తరువాత ఆయన స్టే తెచ్చుకోవడం జరిగింది. ముందు అధికారి స్టే ఇచ్చాడు. తరువాత కోర్టు స్టే ఇచ్చింది. ఈవిధంగా అధికారిని సస్పెండ్ చేస్తూపోతే.....

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— నేను ఎ.డిసీ సమర్థించడం లేదు. జాప్యం జరిగిన మాట యథార్థమేనని ఒప్పుకుంటున్నాను. దీనిపై కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూచే విచారణ జరిపించటానికి సిద్ధంగా వున్నాను.

(శ్రీ) సి హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :— కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు నేనూ, శ్రీనివాసులు రెడ్డిగారు ప్రశ్న వేశాము, ఇబ్రహీంఖాన్‌కు వ్యతిరేకంగా హైకోర్టు నిర్ణయించింది. ఈ సర్వేనెంబరు మీద అనేక దరఖాస్తులు చేశారు. ఆయనతోపాటు చాలామంది దరఖాస్తులు చేశారు. హైకోర్టు స్టే వెకేట్ చేసి ఆ భూమిని ప్రభుత్వం అధీనంలోకి తీసుకోవాలని ఆదేశించింది. అయినా అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం కాని, ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కాని ఆ భూమిని అధీనంలోకి తీసుకోలేదు. దానికి కారణం ఏమిటి? ఎవరెవరు దరఖాస్తు చేశారో వారి పేర్ల లిస్ట్ టేబుల్ మీద వుంచుతారా?

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి — ఇబ్రహీంఖాన్ కేసుకు, దీనికి సంబంధం లేదు. ఇది సిటి సివిల్ కోర్టులో వుంది ఎమ్ ఆర్.ఓ, కౌంటర్ రిటెన్ స్టేటుమెంట్ వేయడం జరిగింది. ఇబ్రహీంఖాన్ కొల్యూషన్ వుంచవలసిన అవసరం వుంది.

డా. వై ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :— అర్బన్ లాండ్ సీలింగ్ చట్ట పరిమితి మేరకు ప్రైవేటు ఇండివిడ్యువల్ వద్దగల ఎక్సెస్ ల్యాండ్ ప్రభుత్వమునకు చెందవలసివున్నదన్న విషయం వాస్తవమా? వాస్తవం అయితే గడచిన రెండు మూడు సంవత్సరాలలో చాలామందికి ఇల్లీగల్‌గా ఎగ్జెమ్షన్స్ ఇచ్చిన మాట వాస్తవమా? ఇదే విషయంలో ముఖ్యమంత్రి కుటుంబానికి లక్షా 70 వేల చదరపు గజాల స్థలం కూడా చట్టానికి వ్యతిరేకంగా ల్యాబినెట్ నిర్ణయం పాస్ చేసి ఎగ్జెమ్షన్ ఇచ్చిన మాట వాస్తవమా?

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఈ ప్రశ్నకు, మెయిన్ ప్రశ్నకు సంబంధం లేదు. ప్రశ్న యూసుఫ్‌గూడా సర్వేనెంబర్‌కు సంబంధించింది కాని అర్బన్ సీలింగ్‌కు సంబంధించినది కాదు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— మొత్తము మీద పట్టణములోని 9-40 a.m.
ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వానికి చెందవలసిన ఆస్తులు ఏ విధంగా అన్యాక్రాంతం అవుతున్నవనే దాని పైన వచ్చినటువంటి సమస్య అది. అర్బన్ ల్యాండు సీలింగు మేరకు కూడ ప్రభుత్వానికి చెందవలసిన స్థలానికి యిల్లీగల్‌గా ఎగ్జంప్షన్ యివ్వబడితే అది కూడ ప్రభుత్వ ఆస్తులు అన్యాయంగా పక్కకు పోయినట్లు అవుతుంది. ఇవాళ ఇబ్రహీం ఖాన్ గురించి మాటాడుతున్నప్పుడు ల్యాండు గ్రాబర్ అని చెప్పినప్పుడు * * * అని చెప్పి అనుకోవలసిన అవసరము లేకుండా వున్న పరిస్థితి యిది. మీరు ఎంక్వయిరీ వేయించడానికి సిద్ధంగా వున్నారా?

(యింటరప్షన్స్)

(శ్రీ) నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— నేను తీవ్రమైనటువంటి అభ్యంతరం చెబుతున్నాను. అది రికార్డునుండి తొలగించాలని కోరుతున్నాను.

---

* * * Expunged as ordered by the Chair.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి:— గుర్మాడికాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్టుంది మీ కథ.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ప్రశ్నకు సంబంధించి మాట్లాడండి.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి:— గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవలసిన పని ఏమిటి? తబ్రీహాం ఖాన్ను ల్యాండు గ్రాబర్ అంటున్నారు * * * అన్యాయంగా ఆక్రమించుకుంటే * * * కాదా, దయచేసి చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు:— చిన్న క్లారిఫికేషను. మంత్రిగారు మాట్లాడుతూ సివిల్ కేసులు వున్నవి గాబట్టి మేము యాక్షను తీసుకోలేకపోతున్నామని చెప్పారు. కాని గత ప్రభుత్వమే ల్యాండు గ్రాబర్స్‌కు వ్యతిరేకంగా ల్యాండు గ్రాబర్స్ యాక్టు అని తెచ్చింది దాని ప్రకారము సివిల్ కేసులు వున్నా కూడ వాటిని అధిగమించి కేసు పోలీసు కావచ్చు, ఎంక్వయిరీ మీద క్రిమినల్ కేసులు పెట్టవచ్చని వారికి తెలుసా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అందుకే మనవి చేశాను, కమిషనరు ఆఫ్ ల్యాండు రెవిన్యూను ఎంక్వయిరీకి వేసి రిపోర్టు తెప్పించుకొని ఎవరి మీద ఏమి యాక్షను తీసుకోవాలో ఎట్లా ప్రొసీడ్ కావాలనేది కూడ నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు:— సమగ్రమైనటువంటి యాక్టు వుంది. He can directly proceed with the Act.

శ్రీ టి. సీతారాం:— ఇది ప్రభుత్వ ల్యాండు అని స్పష్టంగా మంత్రిగారు చెప్పారు. దానిని ఎంక్రోచ్ చేశారని స్పష్టంగా చెప్పారు దురాక్రమణ అని తేలిన తరువాత ఆర్. డి.ఓ. గారు మళ్ళీ స్టే యిచ్చారు. స్టే యివ్వడం కూడా జగదీశ్ మిశ్రా వ్యక్తులు కోర్టుకు వెళ్ళడానికి అవకాశం వచ్చింది. కాబట్టి యీ ఆర్. డి.ఓ. మీద స్పెసిఫిక్‌గా ఏమి యాక్షను తీసుకోబోతున్నారు. ఈ అప్పీలు కోర్టుకు వెళ్ళడానికి అవకాశం కల్పించారు. కాబట్టి ఆ ఆర్. డి.ఓ. ను సస్పెండు చేయగలరా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఆర్. డి.ఓ. మీద యాక్షను తీసుకోడానికి వీలు లేదు. ఎందుకంటే అది జాగీర్ విలేజ్. ఆ జాగీర్ విలేజ్‌లో చెనంటో గా వున్నట్లుగా సృష్టి చుకున్నాడు గంగారాం అనే అతను అతని కొడుకు వారసుడుగా చందర్‌కాంత్ వచ్చినట్లు సృష్టించుకున్నారు. చందర్‌కాంత్ నుండి మళ్ళీ జగదీశ్ బాబుకు వచ్చినట్లుగా సృష్టించుకున్నారు. రికార్డెడ్ ఎవిడెన్సు ఆర్ డి ఓ ముందు పోర్జరీ చేసి స్టే తెచ్చుకున్నారు. చెనంటును తొలగించ

* * * Expunged as ordered by the Chair.

తొలగించడానికి వీలు జాగీర్‌లో. అందువల్ల చాలా చెనంట్లుగా సృష్టించుకున్నారు. పట్టాభూములు అయినా వాటిని చాలా సృష్టించుకున్నారు రికార్డులలో గాబట్టి అవకతవకలు జరిగాయి. అంతేగాని ఆ కుటుంబాలకు పట్టా చాలా చేయలేదు ఆర్.డి.ఓ. ఎందుకైనా మంచిది, ఇప్పటికైనా రాజీ అనేది కూడా ఎగ్జామిన్ చేయిస్తాం అనని చెప్పారు.

(శ్రీ టి. సీతారాం:— చెనంట్లుగా సృష్టించుకున్నారంటున్నారు. పట్టా ఒక్కటి కూడా కొనలేదనే. అందుకని దానికి సంబంధించిన ఫైల్సును తెప్పించుకొని వేరిఫై చేసి అందుకు సంబంధించినటువంటి మొత్తం అగ్రికల్చరల్ మీద పట్టాభూమిని స్వీకరించడానికి సిద్ధంగా వుందా?

(యింటరప్షన్స్)

మిస్టరు డిప్యూటి స్పీకరు:— మినిస్టరు ఫర్ టూరిస్సుపోర్, కశ్చన్ నెం. 2221.

(శ్రీ టి. సీతారాం:—రికార్డు నుండి తొలగించమని మంత్రిగారు చెప్పారు.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— * * * అన్నారు. దానిని రికార్డు నుండి ఎక్స్‌పంజ్ చేయాలని నేను కోరుతున్నాను.

మిస్టరు డిప్యూటి స్పీకరు :— యస్, అగ్రీడ్.

(ఇంటరప్షన్స్)

దానిని ఎక్స్‌పంజ్ చేయాలని చెప్పాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— ఎందుకు చేయవలసి వచ్చింది, రూలు చెప్పండి.

మిస్టరు డిప్యూటి స్పీకరు — * * * అని యీ సభలో అన్నారు. దానిని ఎక్స్‌పంజ్ చేయమని చెప్పాను.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— శ్రీనివాసులు రెడ్డిగారు 15 నిమిషాలు నిదర్ పోయి యిప్పుడు * * * అనే దానిని ఎక్స్‌పంజ్ చేయుమనడం ఏమిటీ ?

మిస్టరు డిప్యూటి స్పీకరు :— రూలింగు యిచ్చిన తరువాత దాని మీద చర్చ అనవసరం, దయచేసి కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— మీరు ఎందుకు చేశారు, ఏమి చేశారు, వారి వేరు మాట్లాడకూడదా యిక్కడ వాకౌట్‌లో.

---

* * * Expunged as ordered by the Chair.

మిస్టరు స్పీకరు :— దానిని ఎక్స్‌పంజ్ చేశారు. దాని మీద చర్చ అనవసరము.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి :— మీరు పక్షపాతం వహిస్తున్నారు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— సభాపాతం వహించేటప్పుడు ఆ సభ్యునికి సంబంధం లేనప్పుడు వారి పేరు తీసుకురావడం....

డాక్టరు వై. ఎస్ రాజశేఖర రెడ్డి : - * * *

Mr Deputy Speaker :— What Mr Rajasekhara Reddy is speaking in the House is expunged from the records.

(Interruptions)

Dr. Y S Rajasekhara Reddy :— No. Sir. It cannot be done.

(అంతరప్షన్స్)

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— రాజశేఖర రెడ్డిగారు, యిది మంచి పద్ధతి కాదు. ఈ సభలో సభా సాంప్రదాయం విషయములో అనేకసార్లు గౌరవ సభ్యులందరూ వినడం జరిగింది. సభలో గౌరవ ముఖ్యమంత్రిగారి మీద తీసుకువచ్చిన విషయం రికార్డ్సు నుంచి ఎక్స్‌పంజ్ చేయాలని రూలింగు ఇచ్చాను, ఇక దాని మీద చర్చ అనవసరమని మీ అందరికి చెబుతున్నాను.

Dr. Y. S. Rajasekhara Reddy :— On what grounds ? ..... On what grounds ?

(అంతరప్షన్స్)

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— దయచేసి అందరు కూర్చోండి. ఈ విషయం మీద రూలింగు యిచ్చిన తరువాత యిక చర్చ అనవసరమని భావిస్తున్నాను. గౌరవసభ్యులందరు సభా నిర్వహణలో సంపూర్ణమైన సహకారం అందించాలని మీ అందరికి మరొకసారి మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ నరేంద్ర (హిమాయత్ నగర్) :— అధ్యక్షా, నేను రూలింగు గురించి అడగడం లేదు. మాకు అవకాశం ఎందుకు యివ్వడం లేదు ?

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— అవకాశం యివ్వకపోవడానికి ప్రత్యేక కారణం ఏమీ లేదు మినిస్టరు గారు సమాధానం చెప్పే రెండు ప్రశ్నల మీద ఒక క్లారిఫికేషను ఎలా చేస్తాను.

డాక్టరు వై. ఎస్ రాజశేఖర రెడ్డి :— ముఖ్యమంత్రిగారి పేరును ఏ కారణం లేకుండా రికార్డ్సు నుండి తొలగించడం చాలా అన్యాయం.

మిస్టరు డిప్యూటీ స్పీకరు : — రాజశేఖర రెడ్డిగారు, దాని మీద చర్చ అనవసరమని చెబుతున్నాను

---

xxx Expunged as ordered by the Chair.

(అంతరప్షన్స్)

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఈ శాసనసభలో తమరు, స్పీకరుగారు యిదివరకు అనేక సందర్భాలలో నుంచి నాంది వాయాలను ఏర్పాటు చేశారు. ప్రశ్నలో లేని ఉద్ధృక్తత సృష్టించబడినట్లు నా అభిప్రాయం. ప్రశ్న వేసిన మిత్రుడు బుచ్చయ్య చౌదరిగారు యీ శాసనసభలో వున్న xxx యొక్క ప్రమేయముతో యిది జరిగినట్లుగా ఆరోపణ చేస్తూ చెప్పారు. సమాధానముతో చాలి వాసన కూడ రాలేదు. అలాంటప్పుడు యీ పక్షము సభ్యులు రెచ్చి పోవడం జరుగుతుంది. రెచ్చిపోయి మరీ విషమించి xxx అని అడం, దానిని మీరు తరువాత ఎక్స్‌పంజ్ చేయడం వరకు వచ్చింది. నా అభిప్రాయముతో గాయచేసి-ప్రశ్న వేసేప్పుడు గాని సమాధానం చెప్పేప్పుడు గాని ఎవరిమీద అయితే స్పష్టమైన ఎలిగేషన్స్ పెట్టలేమో, నిదర్శనాలు లేవో, ఆ ప్రస్తుక్తి తేవడం అందులో గౌరవ సభ్యుల గురించి తేవడం గౌరవ మంత్రి గురించి తెవడం న్యాయసమ్మతమైనటువంటిది కాదు, ప్రజాస్వామ్య పార్లమెంటరీ సాంప్రదాయాలకు కూడ విరుద్ధం. అందుకొరకు ఉభయ పక్షాలు కూడ యీ సవరణ చేసుకొని యింతటితో యీ చర్చ సమాప్తి చేయాలని కోరుతున్నాను.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— ఆ విషయము మీద చర్చ అయిపోయింది, నేను రూలింగు యిచ్చాను.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— రెండూ ఎక్స్‌పంజ్ అవుతున్నాయా? xxx అనేది కూడా ఎక్స్‌పంజ్ అవుతున్నదా ?

శ్రీ ఎ. నరేంద్ర :— xxx కూడా ఈ కుంభకోణంలో ఇన్వాల్వు అయి 9.50 a.m.
ఉన్నారని మొట్టమొదటలో శ్రీ బుచ్చయ్యచౌదరిగారు చెప్పారు. ఆ విషయం వాస్తవమా ? వాస్తవమైతే ఆ విషయాలు బైటకు రావాలి. మంత్రిగారు సమాధానం చెబుతూ కొంతమంది నాయకులు ఉన్నారని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ నాయకులు ఎవరు ? దానివెనకాల రాజకీయ నాయకులు ఉంటే ఎంక్వయిరీ పెట్టించాలి. లాండు కమీషనరుతో ఎంక్వయిరీ చేయిస్తే చాలదు. నగరంలో 160 ఎకరాల కుంభకోణం జరుగుతున్నది. 12 ఎకరాలు గుడిసెవాసులు ఆక్రమించుకున్నారని ఎలిగేషను వస్తున్నది. అందుచేత దీనిమీద ఎంక్వయిరీ పెట్టించండి. దానిని ఎందుకు దాటవేస్తారు ? సమగ్రంగా ఎంక్వయిరీ చేయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఈ భూమికి సంబంధించిన ఆక్రమణ వ్యవహారంలో జగదీష్ బాబు, వేణుగోపాల రావు, ఇబ్రహింఖాన్, సత్యయ్య, జస్వంత్‌సింగ్ అనే వారు ఉన్నట్లు తెలుస్తున్నది. xxx అనే విషయంలో ఇక్కడ ఇన్వాల్వ్‌మెంటు ఏమీ లేదు.

---

xxx Expunged as ordered by the Chair.

(శ్రీ ఎ. నరేంద్ర :— రాజకీయ నాయకులు ఉన్నారని చెప్పారు, రాజకీయ నాయకులు ఉంటే ఎంక్వయిరీ చేయించండి.

(శ్రీ నల్లపు రెడ్డి (శ్రీనివాస్ రెడ్డి :— నేను రాజకీయ నాయకులు అనలేదు, స్థానిక నాయకులు అని అన్నాను

(ఇంటర్‌ప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :— అధ్యక్షా XXX అనేది ఎక్స్‌పంజ్ చేస్తున్నారా లేదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

(శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, మనకు 9-30 ని.లకు క్వశ్చన్ అవర్ అయిపోవాలి కాని అప్పుడే 10 గంటలు కావస్తున్నది. క్వశ్చన్ నెం. 99 మరియు 100 నగరానికి సంబంధించిన సమస్యల గురించి, మీరు ఇప్పుడు అనుబంధ ప్రశ్నలకు అవకాశం ఇస్తే వాటిని ఎలా చేయండి. లేకపోతే పోస్టుపోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— క్వశ్చన్ నెం. 99 మరియు 100 పోస్టుపోన్ చేస్తున్నాను.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Collection of V.L. C. by The A. P. S. E. B.

100—

SNQ No. 4487–K: Sarvasri M. Venkateswara Rao (Dichpalli), M. Kasi Reddy (Kanigiri), S. Venugopalachari (Nirmal) and S Viswanath (Buggaram):—Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether the A. P. S.E. B. is collecting V. L. Cs from the unemployed persons intending to Start Industries under 'Gramodaya Scheme';

(b) if so, whether such persons be exempted from the V.L.C.;

(c) whether exemption be also given to industries from the V. L. C. ?

ఆర్థిక, విద్యుత్ శాఖమంత్రి (శ్రీ పి మహేంద్రనాథ్):— (ఎ) లేదండీ.

(బి.సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

(శ్రీ ఎం. వెంకటేశ్వర రావు: — ఎలక్ట్రిసిటీ బోర్డువారు వసూలు చేస్తున్నట్లు దాఖలాలు ఉన్నాయి. దానిని గురించి మంత్రిగారు ఏమి చెబుతారు?

XXX Expunged as ordered by the Chair

(శ్రీ పి. మహేంద్రనాథ్ — ఈ వాలంటరీలోను కాంటిబ్యూషను అనేది 19-9-1978వ సంవత్సరంనుంచి రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు ఇది అమలులో లేదు. ఎక్కడైనా ఎలక్ట్రిసిటీ బోర్డువారు అడుగుతున్నారంటే - అది కాస్ట్ ఆఫ్ లైను సర్వీసు ఛార్జెస్ అని వసూలు చేస్తున్నారు. వాలంటరీ కాంటిబ్యూషనుకు మాత్రం సంబంధం లేదు.

(శ్రీ ఎం. కాశిరెడ్డి:— గ్రామోదయ పథకం కిందలోన్సు తీసుకొంటూ ఉంటే వాలంటరీలోను కాంటిబ్యూషను కలెక్టు చేస్తున్నారు. అందుచేత మంత్రి గారు చర్య తీసుకొని అది కలెక్టు చేయకుండా ఆపుతారా?

(శ్రీ పి. మహేంద్రనాథ్:—గ్రామోదయ కార్యక్రమాలు, కమ్యూనిటీ ఇరిగేషను వెల్సు, రూరల్ పోగ్రెసెడ్ వాటరు సప్లయి స్కీములకు సంబంధించిన విషయంలో మినహాయింపులు ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలన జరుగుతున్నది.

(శ్రీ హెచ్.బి. నర్సింహాడ్ ఇన్ ది చెయిర్)

డా. ఎస్. వేణుగోపాలాచారి:— పరిశీలన కాదు, ఖచ్చితంగా రసూలు చేయము అనే పరిస్థితి చేస్తే నిరుద్యోగులు ముందుకువచ్చి గ్రామీణ పాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఆస్కారం ఉంటుంది.

(శ్రీ పి. మహేంద్రనాథ్: — మరి చిన్న పరిశ్రమల విషయంలో కొంత కన్సెషను ఇవ్వాలనే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది. వాలంటరీ లోను కాంటిబ్యూషను మాత్రం ఇప్పుడు లేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి: — వాలెంటరీ కంట్రిబ్యూషన్ లేదు అంటున్నారు- ఆ పదంలో కన్ఫ్యూజన్ ఉంది. 10-00 a.m

చైర్మన్ :—వాలెంటరీ కంట్రిబ్యూషన్ ఉందా లేదా చెప్పండి?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—రద్దు చేశారు అని చెప్పాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ - వాలెంటరీ లోన్ కంటిబ్యూషన్ లేదు అంటున్నాడు - లోన్ కాదు మొత్తం కట్టమంటున్నారు వారిని ఇప్పుడు - 1979లో లోన్ తీసివేశారు - ఆ పథకం తీసివేశాము అంటున్నారు. లోన్ కాదు - మొత్తం కాస్ట్ బేర్ చేయండి అంటున్నారు. మొత్తం ఖర్చు పరిశ్రమదారే భరించాలనేది తీసివేస్తారా?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఆ విషయం స్పష్టంగా చెప్పాను - ఎలక్ట్రిసిటీ బోర్డు అడుగుతున్నది వాలెంటరీ కంటిబ్యూషన్ లోన్ కాదు దీనిని రద్దుచేసిన తరువాత కాస్ట్ ఆఫ్ సర్వీస్ లైన్ చార్జెస్ అంటూ ఎలక్ట్రిసిటీ ఏక్టులో ఉన్న రివ పెడ్యూలులో ఉన్న మొత్తమును తీసుకునే పద్ధతి ప్రవేశపెట్టారు. చిన్న పరిశ్రమలను, గ్రామోదయ కార్యక్రమాలను, గ్రామ పాంతాలకు ప్రాజెక్టెడ్ వాటర్ సప్లయి స్కీములకు కన్సెషన్ ఇచ్చే విషయం ఇప్పుడు పరిశీలన స్థాయిలో పరిశీలన చేస్తున్నారు.

డా. ఎస్. వేణుగోపాలాచారి :—నవంబరీ లోన్ కంట్రిబ్యూషన్ లేదని మంత్రి అంటున్నారు అధికారులు మంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రత్యేకంగా అదనపు విద్యుత్ దీపాలకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ప్రోగ్రాం లో చేర్చిన వాటికి 80 మీటర్లు వదిలిపెట్టి మిగతా దానికి డబ్బు కట్టించుకుంటున్నారు. ఇది సమంజసమా ?

శ్రీ పి మహేంద్రనాథ్ :—సమంజసము అసమంజసము అన్న ప్రశ్న కాదు. ఇది ఎలక్ట్రిసిటీ ఏక్టులో 1910లో పొందుపరచిన నియమనాన్ని అమలు పరచడం జరుగుతున్నది. దీని భారం ఇటువంటి స్కీముమీద పడకుండా ఉండడానికి ప్రభుత్వ స్థాయిలో పరిశీలన జరుగుతున్నది.

డా. ఎస్. వేణుగోపాలచారి :—లైన్ సర్వే చార్జెస్ ఏ తేదీ నుంచి వసూలు చేయడం అమలు జరుపుతున్నారో ఆ తేదీ కంటే ముందు దరఖాస్తు పెట్టిన వారికి ఎగ్జంప్షన్ ఇస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రభుత్వ స్థాయిలో పరిశీలిస్తున్నాము

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—హాల్లర్స్ ఉంటే రు. 25 వేలు లోన్ వస్తే, రు 6 వేలు డిపాజిట్ చేయాలని ఎలక్ట్రిసిటీవారు అంటే ఎలా ? ఎలక్ట్రిసిటీ బోర్డుకు ప్రభుత్వ డైరక్షను ఇచ్చి, గ్రామోదయ పథకంలో రు. 6 వేలు డిపాజిట్ అడగకుండా ఆదేశాలు ఇవ్వమనండి.

చైర్మన్ :— గ్రామోదయ స్కీమ్సులో ఎలక్ట్రిసిటీ చార్జెస్ లేవు అంటున్నారా ?

శ్రీ పి మహేంద్రనాథ్ :— గ్రామోదయ స్కీమ్సుకు ఎగ్జంప్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వ స్థాయిలో పరిశీలనలో ఉంది. మిగతా చిన్న కార్యక్రమాలకు కూడా ఎగ్జంప్షన్ ఇచ్చే విషయం పరిశీలనలో ఉంది.

Sri Kudipudi Prabhakar Rao :—Let a meeting be convened in the Chambers of the Speaker along with the Officials of the Electricity Board, Leaders of the opposition Parties and the Minister concerned so that they can sortout the problem amicably.

చైర్మన్ :—మంత్రి చాంబర్‌లో పెట్టుకోండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఇది పార్లమెంటు చేసిన సెంట్రల్ ఏక్టు. ఇందులో చర్చ చేయాల్సింది ఏమీ లేదు.

చైర్మన్ :—వారు మీటింగు పెట్టమని అడుగుతున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—మీటింగు అవసరం లేదు. ఎంతవరకు ఎగ్జంప్షన్ ఇవ్వవచ్చు ప్రభుత్వ పరిశీలనలో ఉంది అని చెప్పాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, మీరు ఒక డైరెక్షన్ ఇవ్వండి మీటింగు పెట్టమని.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి)—విద్యుత్ శాఖామంత్రి సమాధానం చెప్పేప్పుడు—లేదు, ఉత్తన్నం కాదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రామోదయ స్కీములలో ప్రత్యేకంగా ఎస్. సి. లకు ఇంతవరకు ఎలక్ట్రిసిటీ కనెక్షను ఇవ్వలేదు. ఎలక్ట్రిసిటి వారు వాలెంటరీ లోన్ కంట్రిబ్యూషన్ కావాలని, చార్జెస్ కావాలని అంటున్నారు, సంవత్సరం అయినా ఇంకా కరంటు ఇవ్వలేదు

చైర్మన్:—పరిశీలనలో ఉంది అన్నారు కదా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:—ఇంకా ఎన్నాడు చేస్తారు—సంవత్సరం అయింది—కరంటు ఇవ్వలేదు—ఇంతవరకు ఏమీను తీసుకోలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. మహేంద్రనాథ్:—రాష్ట్రీ వ్యాప్తంగా కొన్ని చోట్ల కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్‌కు ఎలక్ట్రిసిటీ కనక్షన్లు ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా ఒక బావికి కనక్షను ఇవ్వ పోతే, వారు నాకు తెలియజేస్తే చర్య తీసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. ఆర్ పుష్పరాజు (తాడికొండ):—గ్రామోదయ పథకం క్రింద రు. 20 వేలు మంజూరు చేస్తారు. గ్రామాలలో వాటికి కరంటు ఇవ్వడానికి రు. 12 వేలు డిపాజిట్ చేయమని అడుగుతున్నారు. అది రద్దు చేయడానికి, లేదా తగ్గించడానికి బోర్డువారి పరిశీలనలో ఉంది—ఎప్పుడు చేస్తారు?

శ్రీ పి. మహేంద్రనాథ్:—గౌరవసభ్యులకు కొంత కన్‌ఫ్యూషన్ జరుగుతున్నది. ఎలక్ట్రిసిటీ బోర్డు ఒక కమర్షియల్ ఆర్గనైజేషను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఎలక్ట్రిసిటీ బోర్డు కమర్షియల్ ఆర్గనైజేషన్. 10-10 a.m.
ఇది రాష్ట్రీవ్యాప్తంగా అనుక్షణం తమ కార్యక్రమాలను విస్తరింపజేస్తున్నది. ఆవిస్తరణకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడానికి పార్లమెంటు ఎప్పుడో 1910 నుండి అమలులో పెట్టిన ఎలక్ట్రిసిటీ సప్లయి యాక్టుని అమలు పరచడానికి ఒక ప్రొవిజన్ 19-9-85లో ప్రవేశపెట్టింది. దీని ఎఫెక్టు బోర్డు మీద పడకుండా రాష్ట్రీపరిశీలనము తిన పరంగా ఏమి చేస్తే మీలుగా వుంటుందో ఆలోచన చేస్తున్నది సభ్యులు చెప్పినట్లుగా గ్రామోదయ పథకము వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టము రాకుండా అవసరమైన నిధులు సమకూర్చుకోవలసిన బాధ్యత జాతీయ స్థాయిలో కేంద్రము మీదను, ఇతర పెద్దల మీదను వుందని మనవి చేస్తున్నాను

చెర్మన్:—ఒక సంవత్సరం నుండి జాప్యము జరుగుచున్నది. ఇంకెపుడు పూర్తి అవుతుందని సభ్యులు అంటున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఈ స్కీమును 19-8-85లో ప్రవేశపెట్టారు, ఒక సంవత్సరం ఎక్కడయింది?

(శ్రీ పి. వెంకటేశ్వర్లు:—ఒక స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ ని తీసుకొని ప్రత్యేకమైన పిటిషన్ యివ్వాలని అడుగుతున్నారు. అనేక కేసులున్నాయి. అంటే స్పెసిఫిక్ కేసు కావాలని అంటున్నారు. గుంటూరు జిల్లాలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులు ఒక్కొక్కరికి రు. 24వేలు, 15వేలు 14వేలు లోను యివ్వాలి. ఇలాంటి 120కేసులున్నాయి. కందిమల్ల రామయ్య అనేవాడు గుంటూరు జిల్లాలో అప్లై చేసుకున్నారు గ్రామోదయ స్కీము క్రింద, అతను బ్యాంకులో పెండింగ్ సెటిల్‌మెంట్ యివ్వాలని అడుగుతున్నా యివ్వలేదు, డబ్బు కట్టాలని అంటున్నారు. పంచాలు కూడా తీసుకొంటున్నారు. లోను తీసుకొన్న వాళ్లను నిరుత్సాహపరిచి ఎండా ప్రభుత్వము బాధ్యత తీసుకొని, ఈ స్కీము క్రింద లోను తీసుకొన్న వాళ్లకు ఎక్జెంప్షన్ ఇచ్చే దానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇపుడే మనవి చేశాను. ఎలక్ట్రిసిటీ బోర్డుకు కలుగుతున్న నష్టము నకు రాష్ట్ర ప్రభుత్వము, అటు కేంద్రప్రభుత్వము అయినా భరించాలి. ఆ ఏర్పాటు చేయకుండా మీరే భరించండని అంటే అందులో అర్థము లేదు. 19-9-1985లో ఈ కొత్త స్కీము అమలులో పెట్టారు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు డబ్బు కట్టే పరిస్థితి లేదా ? ఆ ప్రభావం ఈ గ్రామోదయ స్కీముపై పడకుండా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వంలో ఏమి చేయాలన్నది ఆలోచిస్తున్నాము.

(శ్రీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి (రామాయపేట్) :—ఇదొక గ్రామోదయ పథకము, దీని క్రింద అనే వాటికి లోను తీసుకొనే అవకాశాలుండడం మంత్రి గారికి తెలుసు. నిరుద్యోగులుగా వుండి ఈ పథకము క్రింద లోను తీసుకొన్న వారికి పరిశ్రమను నడుపుకోడానికి కరెంటు కనెక్షన్ యివ్వడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు డిమాండు చేస్తున్న డబ్బు ఏ జి.ఓ. ప్రకారం ఆడుగుతున్నారో, ఆ జి.ఓ ను ప్రభుత్వము ఉపసంహరించుకుంటుందా ?

గౌరవ సభ్యుడు :—19-9-1985 తరువాత అంతకముందు దరఖాస్తులు పెట్టుకొన్న వారికి కరెంటు కనెక్షన్స్ ఇస్తారా ?

(సమాధానము లేదు)

(శ్రీ పి. రామభూపాల చౌదరి (కర్నూలు) : ప్రభుత్వము నిరుద్యోగ భృతి యివ్వమని అంటున్నది. గ్రామోదయ పథకము క్రింద లోను పొందిన నిరుద్యోగులకు రాయితీ పొందేటట్లు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఆదేశాలిస్తారా ?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—గ్రామోదయ స్కీము ద్వారా కేంద్రము జాతీయ స్థాయిలో, దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేద ప్రజలను ఉద్ధరించి పైకి తీసుకొని రావడానికి ప్రవేశపెట్టింది. దీనిని ఆచరణ సాధ్యముచేసి సార్థకం చేయడానికి కావలసిన నిధులు పొందడానికి, దద్వారా ఫలితాలు సాధించడానికి రాష్ట్ర స్థాయిలో ఎంతవరకు వీలుందో రాష్ట్ర ప్రభుత్వము తుణ్ణంగా పరిశీలన చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సి.హెచ్. రాజేశ్వరరావు :—ఆదీశ్వరకు ప్రశ్నల ద్వారా విషయం స్పష్టంగా లేకుండె. ఉపముఖ్యమంత్రి గారి సమాధానము ద్వారా స్పష్టంగా అర్థమవుతున్నది. కేంద్రం ఎలక్ట్రిసిటీ స్కీమ్‌లో ప్రతిపాదించిన నిధులు ఎప్పుడు కేటాయిస్తే ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని అంటున్నారు. మన రాష్ట్రములోని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రథమ కర్తవ్యం. అందువల్ల కేంద్ర ప్రభుత్వంతో రాజీతో సామరస్యం లేకుండా మన రాష్ట్రమే అవసరమైన వనరులను సమకూర్చుకొని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డుతో చర్చించి ఎలక్ట్రిసిటీ కనెక్షన్ కొనసాగించే పని చేయవలసిన ఎడ్జస్టుమెంట్లకు ఎడ్జెస్టుమెంట్ చేయటానికి ప్రయత్నిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :— రాజేశ్వరరావు గారు చెప్పిన దానికి—రాష్ట్ర ప్రభుత్వము తన వనరులకు లోబడి అవసరమైన చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరుగుచున్నాయి

(శ్రీ) వి. రామభూపాల చౌదరి :—రెండు సంవత్సరాలయింది, ఇంతవరకు డిసైడ్ చేయలేదు. రిగ్రేటబుల్.

(శ్రీ) కె. బాపిరాజు :—మంత్రిగారికి ప్రశ్న అనుభవం మాకు లేదు. అలు విషయం పట్టించుకోకుండా మిగతా విషయాలన్ని చెబుతున్నారు. పెద్దలు రాజేశ్వరరావు గారు చక్కగా క్లారిఫికేషను చేసినా మంత్రి గారు అదే విషయాన్ని ఇంకా వివరంగా చెబుతున్నారు. సెంటరు ఒకవేళ యిస్తానన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వమే తగు ప్రత్యామ్నాయ మార్గము కలుగజేయాలని సలహా ఇచ్చారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద మిరిచ్చే కన్సెషన్స్ (రాయితీ) అంటే కరెంటు కనెక్షన్‌కుగాను కట్టవలసిన డబ్బు విషయంలో ఎప్పుడు నిర్ణయం తీసుకొనేది ఒక డేట్ ఫిక్స్ చేయమనండి. చాలా మంది మంత్రులు, ప్రభుత్వాలు మారిపోయాయి. కనుక ఒక నెలనో, లేదా సంవత్సరమో ఫిక్స్ చేస్తే ఒక దారి అంటూ ఏర్పడుతుంది. అంతేగాని మంత్రిగారి గదిలో పోగా కూర్చోవాలని గాని లేదా స్పీకరు గారి గదిలో కూర్చోవాలని గాని సరదా లేదు.

(శ్రీ) ఎం. వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి): —ఎలెక్ట్రిసిటీ సప్లయి యాక్ట్‌లో పార్లమెంటు ఒక ప్రొవిజన్ పెట్టిందని సమాధానమిచ్చారు. అది మన రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డుకే వర్తిస్తుందా? లేక మొత్తము భారతదేశానికి వర్తిస్తుందా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—ఈ ఎలెక్ట్రిసిటీ బోర్డులోనే కాదు, మొత్తం భారతదేశానికి వర్తిస్తుంది.

Illegal Occupation Of Land Belonging to Byragi Matham In Nellore District

110–B—

S.N.Q. No. 4487–Z: Sarvasri K. V. Subba Reddy, B. Sundararami Reddy (Atmakur) and Ch. Rajeswara Rao :—Will the Minister for Endowments and Housing be pleased to state ;

(a) The extent of land situated in Nellore belonging to Byragi Matham;

(b) whether the Municipal Council of Nellore have requested for allotment of the land for construction of Vegetable market and shopping complexes and if so the action taken thereon;

(c) whether it is a fact that some portion of the land has been assigned to the Employees of Endowments Department for Housing Society;

(d) whether any portion of the land is occupied illegally by some Individuals and if so, the steps taken to evict them;

(e) whether any portion of the land has been sold away and if so, the reasons for not selling it through Public auction and the market value of the said land; and

(f) whether any representation has been received in the matter from the local M. L. A. and public and if so, the action taken thereon?

దేవాదాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి (శ్రీ ఎన్. యస్వీనాజారావు):—

(ఎ) నెల్లూరులోని బైరాగి మఠానికి మొత్తం 20 ఎకరాల 82 సెంట్ల విస్తీర్ణంగల మాగాణి భూమి వుంది.

(బి) నెల్లూరు మునిసిపాలిటీ నుండి ఈ భూమిని బదాయించవలసిందిగా ఎట్టి ప్రతిపాదన దేవాదాయ శాఖకు అందలేదు. కాని, కూరగాయల మార్కెట్టు నిర్మాణం చేసేందుకు శ్రీ బైరాగి మఠానికి చెందిన సుమారు 7.00 ఎకరాల భూమిని నెల్లూరు మునిసిపాలిటీ పేరిట కేటాయించవలసిందిగా, శాసనసభ్యుడు, శ్రీ కె. వి. సుబ్బారెడ్డి 9-12-1985 నాడీ టి తమ లేఖలో ప్రభుత్వాన్ని కోరారు. రిమార్కుల నిమిత్తం ఈ విషయాన్ని దేవాదాయశాఖ కమీషనరుకు పంపడమయింది.

(సి) అవునండి

(డి) అవునండీ. శ్రీ బైరాగి మఠానికిచెందిన సర్వే నెంబరు 1576/991 లోని 2 ఎకరాల 48 సెంట్ల భూమి అన్యాయాక్రమణలో వుంది. ఆక్రమణ చార్జు అంగీకరించిన పిదంగా, ఎకరానికి రూ. 1.50 లక్షల రేటు చొప్పున వారికి ఆ భూమిని విక్రయించడానికి ఈ మధ్య అధికారాలను అనుమతించడమయింది. 31-1-1985 తేదీ, రెవిన్యూ శాఖ ఆర్.టి. నెం. 147 జి.ఓ లో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి.

(ఇ) శ్రీ బైరాగి మఠానికి చెందిన సర్వే నెంబరు 1576/990 లోని 2 ఎకరాల 28½ సెంట్ల భూమి ప్రస్తుతం గవర్నమెంటు అధీనంలో వుంది. ఆ మఠం పరిధిలోని ఎస్టేట్లు, పోయిమేత సంపర్కించిన ద్వారా ఎకరానికి రూ. 2.00

లతుల రేటు ఏర్పాటు చేసి దానిని ఆ కౌలుదారుకే విక్రయించడానికి అనుమతించడం జరిగింది. 18-10-1985 తేదీ, రెవిన్యూ (దేవాదాయ-I) శాఖ, జి.ఓ. టి. నెం. 1501 జి.ఓ.లో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. కౌలుదారీ చట్టం క్రింద ఈ కౌలుదారుకు రక్షణ వున్నందున, అయాను ఆ భూమిలోనుండి తొలగించడానికి వీలు కాదు. కాబట్టి, బహిరంగ వేలం వేయడానికి సాధ్యం కాదు.

(ఎఫ్) అవునండీ. స్థానిక శాసన సభ్యుడు (శ్రీ) కె. వి. సుబ్బారెడ్డి 9-12-1985, 13-1-1986 తేదీలలో ఈ విషయానికి వ్యతిరేకత తెలుపుతూ ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చారు. కాని, అవి అందడానికి ముందే, అంటే 23-11-1985 తేదీన హిందూ పేపరులో వెలువడిన ఒక వార్తను చూసిన మీదట, ప్రభుత్వం ఈ జి. ఓ. అమలును నిలిపి వుంచింది. మార్కెటు విలువను గురించి భిన్నాభిప్రాయాలు వున్నందున, ఈ భూమిని స్వయంగా తనిఖీ చేయవలసిందిగా ప్రభుత్వం రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిని కోరింది. అయితే, 28-11-1985న పరిస్థిత కౌలుదారు 18-10-85న జారీచేసిన జి.ఓ.ను అమలు జరపవలసిందిగా కోరుతూ హైకోర్టులో ఒక రిట్ పిటీషను దాఖలు చేశారు. హైకోర్టు 21-1-86 తేదీగల తమ ఉత్తర్వులో ఆ రిట్ పిటీషనును అనుమతించింది. దీనిపై ప్రభుత్వం 4-3-86 న ఒక రిట్ అప్పీలు దాఖలు చేసింది.

(శ్రీ) కె. వి. సుబ్బారెడ్డి:—మంత్రిగారికి ఇది కొత్త. నేను దీని విషయములో ముఖ్యమంత్రిగారిని, తన్నాబంధిత మంత్రిగారిని కలిసి మాట్లాడినప్పుడు వారు మరమ్మతు విషయములో ఒక కోటి రూపాయల కుంభకోణము అని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధగా విని దీని విషయములో చాలా ఉదారంగా చెప్పడం జరిగింది. 2 ఎకరాలు ఉంటే అందులో 10 యకరాలు చాలా దూరములో ఉంది. సుమారు వారు తీసుకున్నది పోగా మిగిలిన ఏడున్నర యకరాలు నెల్లూరు నేషనల్ హైవే మీద మాస్టరు ప్లాను పరిధిలో మునిసిపల్ ఏరియాలో ఉన్నటువంటి పోష్ లోకాలిటీ ఉన్నటువంటి భూమి. ఈనాడు ఏడున్నర యకరాల భూమి వేలము వేస్తే ఒక కోటి రూపాయల వరకు వస్తుంది. కేవలం 10 లక్షల రూపాయలకు — విధాంగోను గవర్నమెంటు ప్రభుత్వాల హయములో యం. 2-60 సెంటు భూమి వ్యవహారం జరిగింది..... ...నేను ఎప్పుడు అయితే కూరగాయల మార్కెట్ నెల్లూరులో చాలా ఇరుకు సందులో ఉంది; అది చాలా ఇబ్బందిగా ఉంది అని గత అసెంబ్లీ సమావేశములో 82 యల్.ఏ.క్యూ. ద్వారా ప్రస్తావించినప్పుడు అప్పటి మంత్రిగారు కమిటీని ఏర్పాటు చేసి డైరెక్టరు ఆఫ్ టౌన్ ప్లానింగు పరిధిలో దీనిని విచారించి ఇది అనువైన ప్రదేశము అవునా కాదా అనే విషయం వారిని తేల్చమన్నప్పుడు దానిని సరేనని డైరెక్టరు ఆఫ్ టౌను ప్లానింగు 1982 సంవత్సరములో నివేదిక అందించేలోగానే ఎండోమెంట్ డిపార్టుమెంటులో పై నుంచి క్రింది దాకా అధికారులు అందరూ కాజేసారు. ఇది టెనెంట్ పట్టా క్రింద ఉన్నది. ఈ యం. 4-83 1/2 సెంట్లు నూనెకొండయ్య అనే టెనెంట్ క్రింద ఉన్నది. ఇప్పుడు మంత్రిగారు దీనిని తీసుకునే వీలు లేదు, యం. 2-28 1/2 10-20 a.m

సెంట్లు భూమి లెనంట్ ఏర్పు కొంద ఉన్నది. అందుకే మార్కెట్ వేల్యూకు దీనిని యిస్తున్నామంటున్నారు. ఎండోమెంటు డిపార్టుమెంటులో వై నుంచి కొంది దాకా ఉన్నటువటి ఎంప్లాయీస్ దీని కాజేయ్యాలనే దురుద్దేశముతో వారిలో వారు అందరూ కూడబలుక్కుని విరోధ లనామీ పేర్లతో సొసైటీగా ఫార్మయినారు య. 2-60 సెంట్లు లెనంటు అధికారంలో ఉంది, య 2-28 1/2 సెంట్లు రిజిస్టరు అయ్యేవరకు వీ ఆధీనములో ఉండాలని కోర్టు ఆదేశించడం జరిగింది. వీరు యిద్దరు ఒక అండర్ స్టాండింగుకు వచ్చి య. 2-60 సెంట్లు మాకు యిస్తే 2-28 1/2 సెంట్లు నీకు యిస్తామని మొత్తం 4-88 1/2 సెంట్లు పంచుకోవడం జరిగింది. నేను యిదివరలో ముఖ్యమంత్రిగారిని కలసి స్వయంగా నేను చెప్పినప్పుడు ఇది డేలైట్ ఫ్రాడ్ అన్నారు. దీని మీద నెల్లూరు మునిసిపాలిటీ నుంచి రిజల్యూషను రాలేదని ప్రభుత్వం వారు చెప్పడం చాలా హాస్యాస్పదం. నెల్లూరు మునిసిపాలిటీ పాసు చేసినటువంటి రిజల్యూషను కాపీ నెం. 1088 తేదీ 2—8—1984 నా దగ్గర ఉంది. పాపింగ్ కాంపైక్స్ ఆఫీసెస్ కోసము వారు రిజల్యూషను పాసు చేశారు. డి.ఒ. లెటరు కూడా వ్రాశారు. కలెక్టరుగారు దీనిపై చాలా పెద్ద రిపోర్టు వ్రాసారు. ఇది చాలా ముఖ్యమైన స్థలమని, ఇది పబ్లిక్ ప్రదేశమని వారు అందులో వ్రాయడం జరిగింది. రెవిన్యూ సెక్రటరీగారికి వారు వ్రాయడం జరిగింది. చి చి వేసి దానిని లైటులోకి రాకుండా చేసిన వ్యవహారం చూసినట్లయితే ఇది తెలుగు కుంభకోణంలాగ ఉంది. ఇది ఈనాటికి కాదు — గత కాంగ్రెసు ప్రభుత్వమెంట్ల నుంచి ఉన్నటువంటి వ్యవహారం. దీంట్లో ఒక కోటి రూపాయలు కుంభకోణం జరుగుతున్నది. దీనికి జుడిషియల్ ఎంక్వెయిరీ వేయండి ఇందులో ఆఫీసర్లు బాధ్యత ఉంది. ఒక్కొక్కరు ఒక లక్షా యాభై వేల రూపాయలు ప్లాటు కాజేసారు అప్పుడు య. 2 60 సెంట్లు భూమి లెనంట్ ఏర్పు క్రింద లేనటువంటిది ఇప్పుడు ఎట్లాగు లెనంట్ ఏర్పు క్రిందకు వచ్చింది. ఆనాడు టోటల్ ట్రాన్సాక్షను 2 లక్షల 60 వేల రూపాయలు డిపాజిట్ వేశారు దానికి వడ్డీ లేదు. నా దగ్గర వీటికి సంబంధించిన సాక్ష్యాధారాలున్నాయి. నేను 9—12—1985 వ తేదీన వ్రాస్తే అది హిందూ పేపరులో 28—12—1985 వ తేదీన వచ్చినది. రాజకీయంగా ఎందుకు దీనిని బయటకు తీయడం అని అప్పటో ఊరుకున్నాను. అన్ని పేపర్లలో వచ్చింది. 8—11—1985 వ తేదీన ముఖ్యమంత్రిగారికి యిచ్చినప్పుడు దాని మీద తప్పకుండా యాక్షను తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు దానికి రిప్లయి వ్రాయడం జరిగింది. హిందూ పేపరులో వచ్చిన వార్త చూసి మంత్రిగారు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగారిని పరిశుత్వ జి.ఒ. అమలును నిలిపి చేయాలని చెబుతూ మార్కెట్ విలువను గురించి భిన్నాభిప్రాయాలు వున్నందున స్వయంగా తనిభ చేయవలసిందిగా రెవిన్యూ ముఖ్య కార్యదర్శిని కోరామని మంత్రిగారు చెప్పారు. కాని రెవెన్యూ ముఖ్య కార్యదర్శిగారికి యింకా వేరే పనులు ఎన్నో ఉంటాయి, కాని వారు సంబంధిత అధికారులను అడగలేదు, కలెక్టరుగారికి గాని, ఏ.సి.పి. ఫోను చేసి కనుక్కోలేదు. ఒక్క అంజనేయులుగారు ఏ ఉద్దేశ్యముతో అపారో దాని మీద వర్యలు

తీసుకోలేదు అని, ప్రభుత్వము ఆ వివరణ జస్టిఫై చేయలేదు అని చెప్పారు. దాదాపు ఒక కోటి రూపాయల కుంభకోణం వ్యవహారం యిది. దీనికి వివరంగా సాక్ష్యాధారాలున్నాయి.

10-30 a.m

(శ్రీ ఎన్. యతిరాజారావు:—అధ్యక్షా, అది 1982లోనే యీ ఎండోమెంట్ డిపార్టుమెంట్ ఉద్యోగస్థులకు యివ్వబడింది. ఆ విధంగా వారికి యిచ్చినప్పుడు దీనికి రేటు ఒక లక్ష రూపాయలు మాత్రమే నిర్ణయించ బడింది. ఆ తరువాత కొంతమంది గుడిసెల వారు దానిని ఆక్రమించుకున్నప్పుడు అప్పుడు ఉండే ఎండోమెంట్ కమిషనర్ మురళీధర్ గారు అప్పటికి కలక్టరు సుజాతారావు గారు, అప్పటి ఎం.ఎల్.ఏ. ఆనం వెంకటరెడ్డిగారు ఆ ముగ్గురు ఆ సైట్‌కు వెళ్ళి, దానికి ఒక లక్ష రూపాయలు రేటు యివ్వవచ్చునని, దాని రేటు యేదైతే ఉందో అది నిర్ణయించి, వారికి యివ్వడం జరిగింది. దానికి సంబంధించి జి. ఓ 31-1-1985న యివ్వడం జరిగింది. దాని తర్వాత యీ ఎండోమెంట్ వారికి యిచ్చింది యేదైతే ఉందో, యిదంతా కమిషనర్ ఆఫీసు దగ్గర నుంచి, యీ నాటి వరకు మా దగ్గర ఉన్న ఫైల్స్ అన్నీ మీకు పంపించడానికి సిద్ధంగా ఉన్నాను. కమిషనర్ ఆఫీసులో కాని, యిక్కడ మా ఆఫీసులో కాని, గవర్నమెంటులో యే భాగంలో అయినా కాని, యీ మున్సిపాలిటీ కోరింది కాని, యీ ల్యాండ్‌కు యింత పిలువ కావాలని కాని యింతవరకు మా దృష్టికి రాలేదు. వచ్చిందల్లా ఒక లక్ష రూపాయలకు ఒకసారి అమ్మినారని, ఒక లక్షా 50 వేల రూపాయలకు యింకోకసారి అమ్మినారని, యీ సారి రూ. 2 లక్షలకు యిస్తున్నారంటే కొంత రీఇనబుల్‌గా కనపడుతుందనే ఉద్దేశ్యంతో, సిటింగ్ టెనెంట్ అనే ఉద్దేశ్యంతో అమ్మడం జరిగింది. కాని క్రింది వారి వల్ల యేదైతే జరిగిందని అంటున్నారో దానిని పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇక్కడ నేనెవరినీ సేవ్ చేయడానికి తయారుగా లేను. మా దగ్గరకు వచ్చిన రిపోర్టును, కమిషనర్ ఆఫీసు నుంచి వచ్చిన రిపోర్టును తప్పనిసరిగా యీ సభాసమక్షములో ఉంచడానికి, నాకు అభ్యంతరం లేదు. మేము అన్ని రికార్డ్స్ పూర్తిగా మీ ముందు పెడతాను. ఇది ఏ మాత్రం సంకోచం లేకుండా కుంభకోణం లేకుండా జరిగింది. ఇందులో తెలిసిందేమంటే, యీ ఎండోమెంట్ ఆఫీసర్స్‌కు రిజిస్ట్రేషన్ కావడానికి అభ్యంతరం వచ్చింది. ఎందుచేతనంటే ఇతను పిటింగ్ టెనెంట్ కనుక కోర్టుకు పోయి స్టే తీసుకున్నారు. స్టే తీసుకోవడం వల్ల బహుశః యిక్కడ ఎండోమెంట్ ఆఫీసర్స్ మేనేజ్ చేసినట్లుగా కనపడుతోంది. వాస్తవానికి దీనికి రీఇనబుల్ రేటు యేదైతే ఉందో అది రూ. 2 లక్షల కన్నా మించదని అక్కడున్న డెప్యూటీ కమిషనర్ బాధ్యత గల ఆఫీసరు రిప్లయి యిచ్చిన తర్వాత, అప్పటికీ, యీ రోజువరకు ఆ రేటు గురించి మాకు బేధాభిప్రాయం ఉంది. కాబట్టి మేము మిన్సిపల్ సెక్రటరీగారిని స్వయంగా వెళ్లమని కోరడం జరిగింది. తమరు డేట్స్ కూడా గమనించాలి. నేను 28వ తారీఖున పత్రికలో వచ్చిన దానికి ఆర్డరు వేస్తే 28వ తేదీన వారు కోర్టుకు పోవడం జరిగింది. దీనికి 5 రోజులు మాత్రమే వ్యవధి ఉంది. మిన్సిపల్ సెక్రటరీ ఆ విచారణకు వెళ్లలేదు. అందువల్లనే యిది ఆలస్యం అయింది తప్ప వేరే

విధంగా కాదు. పిటిషనర్ సెక్రటరీ రాసిన ఆక్షేపణలేమిటి అది పూర్తిగా పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నారు. మేము పేపర్ యొక్క వాస్తవిని ఆ జి. ఓ. ను సస్పెండ్ చేయడం జరిగింది. I issued telegraphic orders to the Dy. Registrar, not to register these documents ఆ విధంగా చెప్పడం జరిగింది. దాని తర్వాత అది సరియైన ఆర్డరు కాదని కోర్టు వారు చెప్పినారు. మేము దానికి అపీలు చేయడం జరిగింది. ఈ రిట్ అపీలు వ్యవహారం ఉంది, కాబట్టి యీ సంబంధించిన కాగితాలు మా దగ్గర ఉన్నంతవరకు మీ ముందు పెట్టడానికి మాకేమి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కుడిపూడి పరిశారరావు :—అధ్యక్షా, దీనిమీద హౌస్ కమిటీ వేయాలి.

శ్రీ బి. సుందరరామిరెడ్డి :—ఈ బైరాగి మరియు అన్నది ఎండోమెంట్ డిపార్టుమెంటువారు స్వాధీనం చేసుకున్నారా? ఎప్పుడో 110 సంవత్సరముల నాడు ఒక బైరాగి అక్కడ 7 ఎకరములు స్థలాన్ని సంపాదించుకొని తర్వాత చనిపోయినారు. తర్వాత అది సుభద్రమ్మ అనే ఆమె మేనేజ్‌మెంటులో ఉంది. అది 4 సంవత్సరముల క్రితం ఎండోమెంటు డిపార్టుమెంటుకు స్వాధీనం అయింది. కనుక మంత్రిగారు దీనికి సెనన్సీ యాక్ట్ అప్లయి అవుతుందా? లేదా? అని అడుగుతున్నాను. దీనిని 1980లో ఎండోమెంట్ డిపార్టుమెంటు స్వాధీనం చేసుకున్నది. అంతకు ముందు సుభద్రమ్మ మేనేజ్‌మెంట్ చేస్తున్నది. కనుక దీనిని పరిశీలించాలి. దీనిలో అనేక విషయాలు మనకు ఎస్టాపన చేయవలసిన పరిస్థితి యేర్పడింది. 1985 జూన్‌కు సెనెంట్ అని చెప్పుకొనే వ్యక్తికి లీజ్ పిరియడ్ అయిపోయింది. తర్వాత గవర్నమెంటు ఎండోమెంట్ డిపార్టుమెంటుకు ఒక డైరెక్షన్ యిస్తూ ఫర్‌దర్‌గా దీనిని లీజ్‌యివ్వకుండా రెన్యూవల్ చేయకుండా దానిని కేన్సిల్ చేస్తూ దానిని లీజ్ వేసి అమ్మండని, దానికి ప్రభుత్వపరంగా ఖర్చు పెట్టమని ఆదేశాలు యివ్వడం జరిగింది ప్రభుత్వ యిచ్చిన ఆదేశాలను ధిక్కరించి ఎండోమెంట్ డిపార్టుమెంటువారు దానిని విక్రయించే దానికి ప్రపోజల్ పంపించడం జరిగింది. మంత్రిగారు యిచ్చిన డైరెక్షన్ యేమి అయింది? ఆ లీజ్ కేన్సిల్ చేయమని ఆదేశాలిస్తే దాని కేన్సిల్ చేయకుండా దానిని వారు అమ్మేదానికి ప్రపోజల్ పంపించడం సబబుగా ఉందా? లేదు. ఇప్పుడు తిరుపతిలో ఒక మఠానికి సంబంధించి 4 సంవత్సరముల క్రితం ఒక వివాదం వచ్చింది. హైకోర్టు తీర్పు కూడా యిచ్చింది. మఠానికి సంబంధించిన ఆస్థులకు ఎండోమెంటు డిపార్టుమెంటువారు కస్టోడియన్‌గా ఉండవలసిందే తప్ప దానిని అమ్మేదానికి అధికారం లేదని చెప్పడం జరిగింది ఇవన్నీ ఒక ప్రక్కకు పెట్టి నెల్లూరు పట్టణ పరిధులనే కాకుండా నెల్లూరు జిల్లా పరిధులను కూడా ఆశ్చర్యచకితులను చేసింది. ఇది సుమారు ఎకరం రూ. 40 లక్షలు అయ్యే పరిస్థితి కూడా ఉంది. దీనిలో కుంభకోణం ఉంది. దీనికి కనీసం రూ. 2 లక్షలు అయినా లేకుండా యెట్లా యిస్తున్నారు? దీనిని ఎండోమెంటు డిపార్టుమెంటు ఉద్యోగస్థులకు యెట్లా అమ్మినారు? దీనిని సెనెన్సీ యాక్టు క్రింద యే విధంగాను అమ్మడానికి అవకాశం లేదనేది ఆ నాడు ఎండోమెంటు డిపార్టుమెంటు మినిష్టరు

గా కి లిచ్చారా? నెల్లూరు పట్టణంలో ఎం కరు రూ. 4 లక్షల వరకు ఉందని అక్కడవారు చెబుతున్నారు కౌలుకి యాక్ట్ అగ్రికల్చర్ లాండ్స్‌కు అప్లయి అవుతుంది. Income from agricultural లాండ్స్ లోని అగ్రికల్చర్ పార్ట్‌లో యిన్‌కం కావాలి. అంతేకాని నెల్లూరు జిల్లాలో రాజకీయంగా అధికార పార్టీ చెబుతుంది, మిస్‌యూజ్ చేసి పర్మిషన్లు యిచ్చారని వాళ్లతో ఫిర్యాదు చేయించడం జరిగింది. ఇనక వ్యక్తిగారికి మంచి పేరుంది. యిటువంటి అక్రమాలకు దారితీసే పరిస్థితి యేర్పడుతోందని, కంట్రోల్ చేయాలని అంతా అనుకుంటున్నారు. కాబట్టి దీని మీద ఒక హౌస్ కమిటీని వేసి నిజానిజాలు బయటకు రావాలని కోరుతున్నాము

(శ్రీ ఎస్. యతిరాజారావు:—1982లో ఆ ట్రాన్సాక్షన్ జరిగింది. 1982 లో అది యెటా జరిగిందనే విషయానికి, అది ఎండోమెంట్ రిజిస్టర్ పార్టిపర్టీ అక్కడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉన్నాడు అక్కడ గ్రూప్ ఆఫీసర్స్ ఉన్నాయి. దీనికి సంబంధించి యీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మద్రాసుకు సంబంధించి వారు చూస్తున్నారు. ఇది ఎండోమెంట్ పార్టిపర్టీ. అందులో అనుమానం లేదు. ఇది ఎండోమెంట్ పార్టిపర్టీగా రిజిస్టర్ అయి ఉంది. అది మా దగ్గర రిజిస్టర్‌లో ఎక్కించబడి ఉంది. ఈ రికార్డ్సు ఎం. ఎండోమెంట్ దగ్గర ఉన్నాయి. రికార్డేమీ తగాదా లేదు. ఈనాడు అది జరగలేదని వాదించడం లేదు. దీనికి యీ నాడు కోర్టుకు అపీలుకు పోయినామని చెబుతున్నాము. ఈనాడు రేటు గుంచి కాంట్రవర్సీ ఉంది రేటు రూ. 2 లక్షలు కాదు. దానికన్నా ఎక్కువ ఉంటుందని ఒప్పుకుంటూ వేరే కోరికే మేము కోర్టు పోవడం జరిగింది అయినప్పటికీ ఈనాడు యీ అపీలులో ఉంది కాబట్టి దీని గురించి యి తకన్నా యెక్కువ వివరాలలోనికి పోలేదు

(శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు:—అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 10-40 a.m.
విషయాలు స్పష్టంగానే వచ్చినప్పటికి ఇదివరకు ప్రభుత్వము జారీ చేసిన కారణంగా వారికి కొనుక్కోడానికి అధికారం వచ్చింది కాబట్టి అటువంటి జి.ఒ.ను రద్దుచేయండి చేసినాము అంటున్నారు సరే వాళ్లు కోర్టుకు వెళ్ళినారు అంటున్నారు. ఆ జి.ఒ. ను రద్దు చేస్తూ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టతో మరో జి.ఒ, ఇవ్వవచ్చు కదా. ఇది ఎండోమెంట్సు భూమి. దానిని అన్యాక్రాంతం చేస్తే చెల్లదు అని చెప్పవచ్చు కదా మంత్రిగారు అన్నిటికి అంగీకరిస్తున్నారు కాబట్టి ఫైల్సు కూడా చూపిస్తామంటున్నారు కాబట్టి దీనికి ఒక హౌసు కమిటీని వేయడానికి అంగీకరిస్తే తొందరగా మనం అన్నీ పరిశీలించి తేల్చుకోవచ్చు కదా.

(శ్రీ ఎన్. యతిరాజారావు:—ఇప్పుడు రాజేశ్వరరావుగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను, పిర్యాదివల్ కెక్టరీగారు వెళ్ళి చూసి వచ్చేవరకు ఎందరు ఆపచేయడం అని చానిని రిజిస్టర్ చేయవద్దు అని మేము టెలిగ్రాఫిక్ ఆర్డర్సు కూడా ఇవ్వడ జరిగింది, ఈ లోపుగా వారు కోర్టుకి వెళ్లారు, మేము లీగల్ డిపార్టుమెంటుకి పంపించినాము—

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—అవ రమైన ఫైలంతా ఎలాగు చూపిస్తాము అంటున్నారు కదా. అది అంతా అవ్వకే చూడడం వ్వు ఇప్పుడు హౌసు కమిటీకి అంగీకరించండి.

(శ్రీ) ఎన్ యుగంధర రావు :—వా [illegible] పోయి ఆర్డరు తీసుకున్నందువల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మేము అప్పీలు వేశాము, కాబట్టి డివిజన్ బెంచి ముందు కేసు ఉంది కాబట్టి హౌసు కమిటీ వేయవచ్చునా వేయడానికి అవకాశం ఉంటే నాకు అభ్యంతరం లేదు.

(శ్రీ) ఎ. నరేందర్ :—మంత్రిగారి సమాధానంలో స్పష్టంగా అంగీకరిస్తున్నారు కేటు విషయంలో వారికి భేదాభిప్రాయాలు ఉన్నాయి అందుకనే ఆలోచిస్తున్నాము అన్నారు. ఇప్పుడు అవి అన్నీ అర్థము చేసుకున్న తరవాత అందరికి అవసరమున్నది ఏమిటంటే ఈ వైరాగి నుండి ఒక తెలుగు కుంకుకోణము. ఇది స్పష్టంగా కనబడుతున్న కుంకుకోణము కనుక దీనికి ఒక హౌసు కమిటీని వేయండి. 1972 లో డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగు వాగు కూడా దానిని ప్రజాహిత కార్యక్రమాలకు ఉపయోగించాలని ప్రభుత్వానికి రికమెండు చేస్తూ వెట్‌బుల్ మార్కెట్‌కి ఇవ్వమని వ్రాయడం జరిగింది. ఆ లెటరు ఉన్నది. ప్రభుత్వ ఆఫీసులు కోరి అయినా ఈ భూమిని ఉపయోగించండి అని వారు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. అందుచేత ఇది చాల పెద్ద కుంభకోణము కాబట్టి రాజేశ్వరరావుగారు చెప్పినట్టు దీనిమీద ఒక హౌసు కమిటీ వేయించండి. అన్ని విషయాలు బయటికి వస్తాయి.

(శ్రీ) ఎన్. యతిరాజారావు :—టౌన్ ప్లానింగు లెటరు నాకు కాపీ పంపించండి. అవి మాకు ప్రాయలేదేమో. మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటుకి వ్రాసి ఉండవచ్చు. ఆ లెటరు ఎలా మిస్ అయిందో చూస్తాము.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :— మంత్రిగారు హౌసు కమిటీని వేయడానికి ఒప్పుకున్నారు కాబట్టి అందరు అడ్డుకున్నాము కాబట్టి దయచేసి వెంటనే హౌసు కమిటీకి ఒప్పుకోండి , బాగుంటుంది

(శ్రీ) ఎ. రాంనారాయణ రెడ్డి (రావూరు) :—ఇప్పుడు ఈ వైరాగి మరం నెల్లూరు నియోజకవర్గములో ఉంది.....

(ఇంటరప్షన్సు)

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—మమ్మల్ని డిబేట్ లో చెప్పనీయ్యడు అన్నారు. వారు డెబేట్సు చెబుతున్నారు.

(ఇంటరప్షన్సు)

(శ్రీ) ఎ. రాంనారాయణ రెడ్డి :— నేను ఆ ప్రాంతం శాసన సభ్యుడిని. గుంటూరు ఉన్న అభిప్రాయం చెప్పుకోడానికి అవకాశం ఉండాలి.

(ఇంటరప్షన్సు)

ఈ బైరాగి మఠం కుంభకోణంలో అధికార పార్టీ సభ్యులకు సంబంధం ఉంది అన్నారు. ఇది శైలగు కుంభకోణం అన్నారు. అసలు దానిని మొట్టమొదట హిందూ పేపరులో చూసినప్పుడు తెలుగుదేశం కార్యకర్తల దీని మీద వెంటనే చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇది దాదాపు కోటి రూపాయలు - స్థిర దీనిలో ఇన్వాల్వ్ కైనా సరే కాపాడవలసిన బాధ్యత శాసన సభ్యులదరిమీద ఉంది. హౌసు కమిటీకి అంగీకరించాలని కోరుతున్నారు. సుందర రామిరెడ్డిగారు అన్నారు. దీనిలో అధికార పక్ష సభ్యులకు ప్రమేయం ఉంది అని. ఆ ఆరోపణ రుజువు చేసే దానికి మేము సిద్ధముగా లేము. నెల్లూరులో తెలుగుదేశం ఎం. ఎల్. ఏ. లము అందరము ఉన్నాము. అది ఆ ఒక్కరుగురి మీద వస్తుంది. ఈ ఆరోపణను అంగీకరించడానికి మేము సిద్ధముగా లేము. కాబట్టి ప్రభుత్వము దీనిమీద ఒక హౌసు కమిటీ వేసి ఈ కుంభకోణానికి బాధ్యులు ఏ పార్టీకి సంబంధించిన వారైనా సరే దానిని బయట పెట్టి శిక్షించాలని హౌసు కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. యతిరాజారావు :— అధికార పార్టీవారు కానివ్వండి మిత్ర పక్షం వారు కానివ్వండి ఏ పార్టీ వారికి దీనితో సంబంధం లేదు.

(ఇంటరప్షన్సు)

గవర్నమెంటు లెవెలులో కూడా కమిషనర్ లెవెల్‌లో కూడా ఎక్కడా పొరపాట్లు జరగలేదు దీనికి హౌసు కమిటీ వేస్తే లీగల్‌గా ఏమైనా ఇబ్బంది వస్తుందేమో పరిశీలించండి. లీగల్‌గా అడ్డు లేకపోయినట్లయితే హౌసును కమిటీ వేస్తే నాకు అభ్యంతరం లేదు.

(శ్రీ ఎ. రామానారాయణ రెడ్డి :— తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులకు ఏమీ సంబంధంలేదు అన్నారు చాల సంతోషం. సుందరరామి రెడ్డిగారు ఇవి ఈ రోజు చెప్పినమే కాకుండా పత్రికా ప్రతినిధులను పిలిచి ఇది మాట్లాడడం జరిగింది. కాబట్టి మా పార్టీకి సంబంధించి మాపార్టీ పరిభుజ్ఞానికి సంబంధించి ఆరోపణలలో నిజం లేదు అని తేల్చుకోవానికి కూడా దీనికి సభా సంఘం అవసరం. దానికి తప్పకుండా ఒప్పుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. యతిరాజారావు :— ఈ విషయం అంతా కూడా కోర్టులో ఉంది కాబట్టి సబ్‌జుడిస్ అవుతుందని అనుకుంటున్నాను. అలా సబ్‌జుడిస్ కాదని 10–50 a.m
అధ్యక్షులవారు నిర్ణయం చేస్తే దీనిపైద ఒక హౌసు కమిటీని వేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— హైకోర్టువారు యిచ్చే జడ్జిమెంటు ఏమిటో ప్రచురించబడలేదు. అయినా దీనిమీద సుప్రీమ్ కోర్టుకు వెళ్ళబోతున్నారు. మన హౌసు నుంచి కూడా మొత్తం దేవాదాయ భూములకు సంబంధించి ఇన్‌కెమెగా ఎంక్వయిరీ చేయడానికి ఈ సభకు ఒక రిపోర్టు ఇవ్వ

జేయడానికి ఒక హౌస్ కమిటీని వేయడానికి హైకోర్టులో కేసు ఉన్నా ఏమీ విఘాతం ఉండదు. అందుచేత దీనిమీద హౌస్ కమిటీని వేయడం సమంజసమని భావిస్తున్నాను There will be 'in camera' meetings. What's the harm?

Mr. Speaker :– Will it not be subjudiced?

Sri Ch. Vidyasagar Rao :– Sir, the House is Supreme

Sri K. Vidyadhara Rao :– The matter is before the Court-it is subjudice.

Sri Ch. Vidyasagar Rao :– Absolute sovereignty lies with the House.

Mr. Speaker :– I will examine. If the matter is not subjudice, I may appoint a House Committee.

(శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అంతరప్షన్)

శ్రీ ఏ. రామనారాయణరెడ్డి :— ఇపుడు కోర్టులో కేసు ఉన్నది కాబట్టి యిపుడు దీనిమీద హౌస్ కమిటీని వేస్తే కొత్తగా ఒక ప్రిసిడెంటును క్రియేటు చేసినవారు అవుతారు కాబట్టి ఆలోచించాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు — లీగల్‌గా ఏమైనా అభ్యంతరం ఉందేమో ఆలోచించవలసిందిగా అధ్యక్షులవారిని కోరుతున్నాను. అబ్జక్షన్స్ ఏమీ లేకపోతే హౌస్ కమిటీని వేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :—ఈ సమస్య మీద లీగల్ ఒపీనియన్ తీసుకోవలసిందేమీ లేదు మన హౌస్‌కు, యిక్కడ సభ్యులకు చాలా అపమానకరమైన విషయం. మనకు అబ్‌సల్యూట్‌గా అధికారం ఉంది. ప్రజలచే ఎన్నుకోబడిన యీ సభ సుప్రీమ్ బాడీ.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— ఇపుడు మంత్రిగారు లీగల్ ఒపీనియన్ అంటున్నారు. నిన్ననే మంత్రిగారు కోర్టులో దీనిని పెట్టారు. సభలో ఉన్నపుడు వారు హౌస్ కమిటీని వేయడానికి అంగీకరిస్తున్నారు కాబట్టి లీగల్‌గా ఏమీ అభ్యంతరం ఉండదు. అయినా యిపుడు యీ నెల్లూరు దేవాదాయ భూములు యితర భూముల విషయంలో చల్లా కొండయ్యగారు అధ్యక్షులుగా ఒక కమిటీ వేసారు. ఆ కమిటీ విచారణ పూర్తి అయ్యేవరకూ ఒక వ్యక్తి గాని, సంస్థగాని దేవాదాయ భూములను అమ్మడానికి వీలులేదు. అది కాబినెట్ నిర్ణయం. తరువాత యిందులో మంత్రిగారు రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని అంటున్నారు కాని రాజకీయనాయకుల ప్రమేయం కన్నా ప్రభుత్వ అధికారుల ప్రమేయం, వారి పాత్ర చాలా ఉంది. ఆ వివరాలన్నీ నేను మంత్రిగారికి చెప్పనవసరంలేదు.

Mr. Speaker :—As I said, if the matter in not subjudice, then we may consider.

Sri Ch. Rajeswara Rao:—The House is supreme. It can appoint.

(At this stage several Members rose in their seats to say)

"You can appoint a House Committee, Mr. Speaker"

Mr. Speaker :— All right I am appointing a House Committee.

Presentation of a Memorandum from A. P. Agricultural Labour Organisation

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సంఘం వారు మార్చి 4 వ తేదీన హైదరాబాదులోని గాంధీభవన్ లో జరిగిన భూ సంస్కరణల రాష్ట్ర శాఖ వారు చేసిన తీర్మానంలో సుప్రీమ్ కోర్టు తీర్పును అనుసరించి ఆంధ్రప్రదేశ్ భూసేకరణ పరిమితి చట్టంలో తగు సవరణలు తేవాలని, కోర్టులో పెండింగులో ఉన్న భూ సంబంధమైన కేసులు సత్వరం పరిష్కరింపబడాలని కోరుతూ తీర్మానించడం జరిగింది. వారి అందరి సంతకాలతో ఉన్న యీ మెమోరాండంను స్పీకర్‌గారికి సమర్పించడానికి అనుమతి తీసుకొన్నాను కాబట్టి దానిని అధ్యక్షులవారికి అందజేస్తున్నాను.

(ఒక మెమోరాండంను శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారు అధ్యక్షులకు అందజేశారు.)

Correction of Statement made by Minister in the Press

శ్రీ పి. మహేంద్రనాథ్:— నేను ఈ నెల 3వ తేదీన బడ్జెట్టుపై జరుగుతున్న సాధారణ చర్చకు సమాధానం చెబుతూ రాష్ట్రంలో యీ ప్రభుత్వానికి న్యాయంగా రాబట్టుకోవడానికి వీలున్న పన్నుల బకాయిలు 247కోట్లు రూపాయలు అన్నాను. ఆ ప్రకారమే తెలుగు దిన పత్రికలన్ని యీ నెల 4న తేదీన తమ పత్రికా వార్తలలో యథాతథంగా యీ వార్తను ప్రచురించడం జరిగింది. కాని ఇంగ్లీషు దిన పత్రికలు న్యూస్ టైమ్ మొదలైన కొన్నింటిలో మాత్రము యీ మొత్తం కేంద్రం టాక్సేషన్‌లోనుంచి రాబట్టుకోవడానికి వీలు ఉన్నట్లు ప్రచురించడం జరిగింది ఇది నిజం కాదు దీనికి సంబంధించిన ఇంగ్లీషు దిన పత్రికల వారు 4వ తేదీన తమ సంచికలలో ప్రచురించివున్న వార్తలకు బదులుగా దిగువ ప్రకారం ప్రకటించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో ప్రభుత్వానికి న్యాయంగా రాబట్టుకోవడానికి వీలున్న పన్నుల బకాయిలు మొత్తం 245కోట్లు రూపాయలు అని సవరించుకోవాలని కోరుచున్నాను.

Matters Under Rule 304

re: Payment of Less Rate to Quality Verginia Tobacco.

వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి):— అధ్యక్షా, పొగాకు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ప్రముఖ స్థానముంది. మాటు పొగాకును, వర్జీనియా పొగాకును తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం నెల్లూరు, కర్నూలు, మహబూబ్‌నగర్ ఖమ్మం. జిల్లాలలో ముఖ్యంగా రబీ పంటగా పండిస్తున్నారు.

1985–86 సంవత్సరంలో సుమారు 68,000 హెక్టార్ల విస్తీర్ణంలో వర్జీనియా పొగాకు సాగు చేశారు. 69 మిలియను కిలోల పొగాకు దిగుబడి కాగలదని అంచనా.

టొబాకో బోర్డు కేంద్ర ప్రభుత్వ పాలనా నియంత్రణ క్రింద ఉన్నందున పొగాకు సాగు చేసే విస్తీర్ణపు రిజిస్ట్రేషను, పొగాకు ఉత్పత్తి, వర్తకుల లైసెన్సింగు కార్యబద్ధీకరణ విషయాలలో కేంద్ర ప్రభుత్వమే సమగ్ర అధికారవర్గం గత సంవత్సరం నుండి అంటే 1984–85 నుండి టొబాకో బోర్డు మన రాష్ట్రంలో వేలం పద్ధతిని ప్రవేశ పెట్టింది. ఈ పద్ధతివల్ల గ్రేడెడు పొగాకు వేలం చేయడానికి వీలవుతుంది. అంతే కాకుండా ఇతర వరకు రైతులను దోచుకొని, అత్యధికి లాభాలు పొందుతున్న మధ్యవర్తులను తొలగించడానికి కూడా వీలు కల్గింది. వేలంలో ప్రయివేటు వర్తకులు మంచి రేటు ఇవ్వజూపక పోతే, టొబాకో బోర్డు పొగాకుకు కనిస మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది బోర్డు రైతులకు అక్కడిక్కడే చెలింపులు చేస్తుంది. దీని వల్ల రైతుల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర లభించడమే కాకుండా. అయినకాడికి అమ్మకోవడాన్ని కూడా నివారిస్తుంది. గత సంవత్సరం అంటే 1984–8 లో వర్తకులు, ఇతర ఏజెన్సీల వారు వేలంలో రూ. 93 కోట్ల విలువ గల 90 మిలియను కిలోల పొగాకు కొనుగోలు చేశారు. మేలు రకం పొగాకు మద్దతు ధర క్వింటాలుకు రూ. 900/-ల నుండి రూ. 200/-ల వరకు ఉండగా. వర్తకులు క్వింటాలుకు రూ. 1000/-ల నుండి 1400/-ల వరకు ఇవ్వజూపారు. వేలం పద్ధతిన ప్రవేశ పెట్టినందువల్ల పొగాకు రైతులు గ్రేడులను బట్టి వారి ఉత్పత్తులకు సబ్‌బైన ధరలను పొందుతున్నారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం సహకార సమాఖ్యను ఏర్పాటు చేయడం జరిగింది. సమాఖ్య వారికి రెండు వేల కోట్ల రూపాయిలు ఇవ్వడం జరిగింది, వారు కూడా వేలంలో పాల్గొని రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడానికి ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు.

11-00 a.m. శ్రీ డి. శ్రీపాదరావు :—కరీంనగర్ జిల్లాలోని వేలాది ఎకరాలలో పొగాకు పండుతోంది. ఆ జిల్లా పేరు స్టేట్ మెంట్ లో ప్రస్తావించలేదు.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :—ఫలానా జిల్లాలలో ఈ పంట పండుతున్నదని చెప్పాను అంటే విరివిగా పండుతున్నదని కాదు.

శ్రీ డి. శ్రీపాదరావు :—కరీంనగర్ జిల్లాలోని ఒక ప్రాంతం మొత్తం వర్జీనియా పొగాకును పండిస్తారు. కరీంనగర్ జిల్లా గురించి మీరు ప్రస్తావించ లేదు.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :—వర్జీనియా పొగాకును తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, తదితర ప్రాంతాలలో సాగుచేస్తున్నారు. నాటు పొగాకుకూడా దానిలో ఉండవచ్చు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—అధ్యక్షా, గత సంవత్సరం పొగాకు పండించిన రైతులు ధరలేక ఆందోళన చెందితే ఆ విషయం ఇక్కడ చర్చించడం జరిగింది. రైతుల సమాఖ్యకు 2 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆనాడు వారు కొంత పొగాకును కొన్నారు. అయితే ఈ మధ్యన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరికృష్ణా, గుంటూరు, ప్రకాశంజిల్లాలలో పొగాకు కంపెనీలవారంతా పనికిమాలిన నాణ్యమైన పొగాకుకు క్వింటాలుకు 1600 రూపాయలు ఇస్తామని చెప్పి ఒకటి, అలంచోట మాత్రం ఒకడంగాఇచ్చి మిగిలినచోటికి 900, 1 000,1,050రూపాయలు మాత్రమే ఇస్తున్నందువల్ల ఖూలీరేట్లు, మండుల ధరలు పెరగడంవల్ల ఇప్పుడు ఇస్తున్న ధరలు రైతులకు గిట్టుబాటుకాక వారు విపరీతంగా నష్టపోవడం జరుగుతోంది. రైతు సమాఖ్యకు రెండు కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పుతున్నారు. అయితే ఓంగోలులోని రైతు సమాఖ్యవారు ఆ డబ్బుతో ప్రతి కొని కాటన్ కార్పొరేషన్ వారికి ఇచ్చారు. అయితే అక్కడి నుంచి డబ్బు రాలేదనే నెపంతో పాత బకాయిలను కూడా చెల్లింపజేయపోవడంవల్ల వారికి పొగాకును అమ్మే పరిస్థితిలో రైతులు లేరు. ఇక కంపెనీల మాయంతా ఏకమైపోవడంవల్ల మీరు వేలం వేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండాపోతోంది ఉదాహరణకు తూర్పు గోదావరి జిల్లాలోని రంగంపేటలో మొన్న 22, 23, 24వ తేదీలలో వేలం జరిగితే మొదటి రోజున మాత్రం 1600 రూపాయలు ఇచ్చి రెండవ రోజున మాత్రం 1200 రూపాయలకు తగ్గించారు. అతి నాణ్యమైన సరకుకు కూడా 1200 రూపాయలకు మించి ఇవ్వకపోవడంవల్ల రైతులు సరకును అమ్మకుండా ఆపివేద్దామనుకొన్నారు. కాని సరుకును అట్టే పెట్టుకొనే పరిస్థితిలో రైతులు లేనందువల్ల అదే రేటుకు ఇచ్చిపోయారు. ఇదే పరిస్థితి అనేక చోట్ల ఉంది. ప్రకాశం జిల్లాలోని టంగుటూరు, కందుకూరు, పొదిలి, అట్లాగే పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం మొదలైన చోట్ల ఇదే పరిస్థితి ఉంది. కంపెనీల వారంతా ఒకటయ్యారు. ఢిల్లీలో వారికి పవర్‌ఫుల్ లాబీ ఉంది అక్కడికి వెళ్లి పర్మిట్స్ తెచ్చుకొంటారు. ఎన్ని పెట్టినా దగాకోరు విధానాలద్వారా వారుచేసి చేస్తుంటారు అందువల్ల కాటన్ కార్పొరేషన్ నుంచి రైతుల సమాఖ్యవారికి రావలసిన డబ్బులు ఇప్పించి సమాఖ్యద్వారా పొగాకును తిరిగి కొనడానికి ఏర్పాట్లుచేయండి. అదేవిధంగా మార్క్‌ఫెడ్‌ను కూడా రంగంలో పెట్టి రైతులకు మద్దతు ధర వచ్చేటట్టు చూడవలసిందిగా కోరుతున్నాము.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—మధ్యదళారులను తీసివేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్టు చేశామని మంత్రిగారు అన్నారు. రైతులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించినట్టు లేదు. కార్పొరేషన్ ఆఫీసర్లు రైతులు తెచ్చిన సరుకులలో 1, 2 చెక్కులు మాత్రం కొని మిగతావాటిని క్వాలిటీ తక్కువ వుందనే నెపంతో రిజెక్టుచేసి, అదే సరుకును వ్యాపారులు తీసుకొని వస్తే కొనడం జరుగుతోంది. అలాంటప్పుడు మధ్యదళారులు ఉన్నట్టో, పోయినట్టో మంత్రిగారు ఆలోచించాలి. పొగాకును డైరెక్టుగా ఉత్పత్తిదారులనుంచి మీరు కాని ఎగుమతి లైసెన్సు సంపాదించి విదేశాలకు ఎగుమతి చేయడని మేము గత మూడు సంవత్సరాలుగా గొడవచేస్తున్నా అది మీ చెవికి ఎక్కడంలేదు. మీరు ఏదో కార్పొరేషన్ అని పెడితే యథావిధిగా వారు చేయవలసిన పని చెస్తున్నారు. కాటన్ కార్పొరేషన్ ఇదివరకు ఏమీచేసిందో ఇప్పుడు పొగాకు కార్పొరేషన్ వారు కూడా అదే చేస్తున్నారు. ఏదో 1, 2 చెక్స్ కాని మిగతావి రిజెక్ట్ చేస్తున్నారు. అందువల్ల మంత్రిగారు కాస్త లోతుగా ఆలోచించాలి. దీనికి అసలే కార్పొ ఇన్స్యూరెన్స్ లేదు, కార్పొ ఇన్స్యూరెన్స్ ఉన్నవాటికి దిక్కు లేదు రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. అలాంటప్పుడు మేము మధ్యదళారులను తీసివేశామని ఆత్మ సంతృప్తి ప్రకటించుకోవటం ప్రయోజనంలేదు. కాబట్టి మొత్తం సరకును ప్రభుత్వమే కొని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ) కె. ఆదెన్న (సంతనూతలపాడు):—అధ్యక్షా, మా ప్రకాశం జిల్లాలో పొగాకు కొనుగోళ్లు చాలా దారుణంగా ఉన్నాయి. చాలా తక్కువ రేట్లు ఇస్తున్నారు. నాణ్యమైన పొగాకు కావాలంటారు. పంట తెల్లదోమ కాటుకుగురి అయినా చాలా విపరీతమైన బాధలుపడి రైతులు పండించిన పొగాకును కొనుగోలు చేయవలసిన పొగాకు బోర్డువారు నాణ్యమైన సరకు కావాలంటే రైతులు ఎక్కడ నుంచి తెస్తారు? ఈ సందర్భంగా మీరు రైతు సమాఖ్య వారిని పొగాకు కోసమని ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. కాని వారు ఉన్న డబ్బు అంతా ఖర్చు పెట్టి ప్రత్తిని కొన్నారు. వారి దగ్గర ఇప్పుడు డబ్బు లేదు. ఇప్పుడు వారికి కొంత డబ్బు ఇచ్చి పొగాకును కొనుగోలు చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) పి. వెంకటపతి :—అధ్యక్షా, పొగాకు సమస్య అందరికీ అర్థం కాక పోయినా పొగాకు పంటను పండించే మామూలు రైతులందరికీ తెలుసు. పొగాకు ధర ఒకటి వచ్చేటానికి వేలం సంగతి చెపుతున్నారు వేలం పద్ధతివల్ల రైతాంగం బాగుపడ్డారని చెప్పిన మాట సత్యదూరం. దీనికి కారణం ఏమంటేచో అన్ని చోట్లా వ్యాపారులు కుమ్మక్కయి వేలంలోకి పాల్గొనడానికి రాలేదు. వచ్చిన చోట్ల చాలా జాగ్రత్తగా ఆలోచించుకొని మినిమం ఇంత రేటు, మాగ్జిమం ఇంత వుండాలని బయరే నిర్ణయించుకొని వచ్చిన కారణంగా నెంబర్ 1 పొగాకుకు కూడా నగటున 700, 750 రూపాయలకు మించి ధర రాలేదు. బయర్స్

దగ్గరకొచ్చి బ్యాంకుల మీద చేటు కల్పిస్తున్నారు. ఒకే చేలో పడిన ఒకే కాన్పులో కలిగిన 10 చెక్కల్ని తిసుకొచ్చి వెడితే ఒక చెక్కకు 1600 రూపాయలు ధర నిర్ణయిస్తే, మరొకదానికి 1200 రూపాయలు, ఇంకొకదానికి 600 రూపాయలుగా ధర నిర్ణయిస్తున్నారంటే రైతు వారి సామర్థ్యతగురించి ఏమి తెలుసు?

చైర్మన్ :—తూకం వేయడం లేదా?

శ్రీ పి. వెంకటపతి :—తూకం సంగతి తరువాత. చేటు, దాని సామర్థ్యత 11-10 a. m.
సంగతి నేను చెప్పేది రైతులు గ్రేడ్ చేసి ఒకే చేలోది తీసుకొచ్చి 10 కేజీలు వెడితే 0 రకాలైన చేటు వచ్చేటటువంటి దానికి, చెడకు సామర్థ్యానికి ఆయా దగ్గర ఏమి వస్తువు వుంది? ఇది గుత్త పెట్టుబడి దారులు బాగా డబ్బులు సంపాదించుకోవడానికి, దానికి తోడు అ బంధ గా వున్నటువంటి వ్యాపారులు డబ్బు సంపాదించుకోవడానికి ఉపయోగపడుతుంది కాని మరొటి కాదు. ఇప్పుడు ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా? అక్కడ సొసైటీ పెట్టా అన్నారు. ఆదెర్మగారు మాట్లాడుతుంటే రిజెక్టు, కన్డెమ్డు అంటున్నారు పొగాకు కొనుగోలు కోసం మేము రైతుల అసోసియేషన్ ఏర్పాటు చేసి దానికి డబ్బు ఇచ్చామంటున్నారు. మీ రుకు మీరు కొనుక్కోండి, మీ వ్యాపారం మీరు చేసుకోండి, మీ ధరను మీరు తెచ్చుకోండని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎవరి సరుకు వారు అమ్ముకుంటే, ఎవరి సిగరెట్లు వారు తయారు చేసుకుంటే, ఎవరి సిగరెట్లు వారు త్రాగితే ఈ దేశం ఇట్లా వుండదు ఇది అనేక విషయాల మీద ఆధారపడి వుంది. ఇవి అన్నీ ఆధారపడినటువంటి లాజికల్ చోటు మరొకటి వుంది. మాయల ఫకీరు ప్రాణం ఎడేడు సముద్రాల ఆవతల మర్రి చెట్టు తొర్రలో చిలుక గొంతులో వున్నట్లు ఈ పొగాకు రైతుల యొక్క ప్రాణం ఈ ప్రపంచంలో లేదు కేంద్ర ప్రభుత్వం చేతిలో, ఇతర దేశాల చేతిలో, ఎగుమతి ఆర్డర్లు యిచ్చే వారితోబాటు, రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా తమ చేతిలో కొంత దీని ప్రాణాన్ని తీసుకోవడం జరిగింది. కోటి, రెండు కోట్ల రూపాయలు కాదండీ రు. 15 కోట్ల రూపాయలు ఇచ్చి గణనీయంగా మొత్తం సరుకును కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటే మార్పు వస్తుంది. వారు టెక్నికల్‌గా, సాంకేతికంగా సమాధానం చెప్పారు. ఆ మేరకు చెప్పడంవల్ల రైతులకు ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను. మార్క్ ఫెడ్ ద్వారానో మరొక రకంగానో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి తన చిత్తశుద్ధిని నిరూపించుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి వీలుగా రంగంలోకి రావాలని రైతాంగం తరఫున మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి :—అధ్యక్షా, అంతకు ముందే మనవి చేశాను. సుమారు 21 కొనుగోలు కేంద్రాలు అన్ని జిల్లాలలో ప్రారంభించి, ఎక్కడ పడితే అక్కడ కొనుగోలు చేయడం, గ్రేడింగు చేయడం లాంటివి టొబాకో బోర్డువారి పర్యవేక్షణలో జరుగుతుంది అంతేకాండా రైతుల సమాఖ్యను కూడా ఏర్పాటు చేశాము, వారు కూడా కొనుగోలు చేస్తున్నారు ఇప్పుడు,

రాఘవరెడ్డిగారు ప్రభుత్వమే ఈ మొత్తాన్ని అంతా అనగా ఈ క్రెడ్‌ను అంతా తీసుకుని వ్యాపారం చేస్తే బాగా వుంటుందని చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారాగాని వేరే రకంగా గాని చేయాలంటున్నారు. అంతకు ముందు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కూడా చేశాము. కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది. పబ్లిక్ సెక్టారులో ఏవిధంగా నష్టం వస్తుందో తెలుసు రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యాపారం చేస్తే ఎన్ని కోట్ల రూపాయలు నష్టపోతుందో మనమంతా ఊహించుకోవచ్చు. కనుక వేరే మార్గం ఇప్పటికో ఏదీ కనపడడం లేదు. ఆచరణయోగ్యమైంది, ఏదైనా, ఎప్పుడైనా రైతుల క్షేమానికి సూచనలు ఇస్తే, అవి అన్నీ కూడా ఆచరించడానికి రెడీగా వుంటాము. అది ఆచరణ యోగ్యం కాదని ఆచరించబడ లేదు. అది అందరికీ తెలుసు. రైతుల క్షేమాన్ని చూడడ లో మేము ఎవరికీ తీసి పోవడం లేదని మరొకసారి మనవి చేస్తున్నాను

(శ్రీ కె. ఆదెన్న :— ఆ యూనిట్ దగ్గర డబ్బు లేదు.

(శ్రీ వి. వెంకటపతి :— మాటలు చెప్పిదే ఎట్లా ? చేతల్లో చేయాలి కదా?

(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఆచరణలో సాధ్యమయ్యే సూచనలు ఇస్తే అవి అన్ని ఆచరించడానికి సిద్ధంగా వున్నాం. అహోర ధాన్యాల టోకు వ్యాపారం, టొబాకో టోకు వ్యాపారం, ప్రతి టోకు వ్యాపారం అంతా ప్రభుత్వమే చేయాలని చెప్పమన్నారు. ప్రభుత్వం చేయడానికి వీలుందో లేదో వాళ్ళే ఆలోచించి చెప్పాలి ఇది పరిస్థితి. వీళ్ళెనంతవరకు చేస్తున్నాము. అందుకే రైతు సమాఖ్య ఏర్పాటు చేశాము. వారు వ్యాపార రంగంలో దిగారు. వారు కొంత కొనుగోలు చేసి ఊరట కలిగిస్తారని అనుకుంటున్నాను, అంతకు ముందు సంవత్సరం వారు కొన్ని వేల టన్నులు కొనుగోలు చేశారు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఒక విషయం. మంత్రిగారు ఎంతసేపూ మేము కావలసినదంతా చేస్తున్నామంటున్నారు. ఒకే పొలంలో పండిన 10 చెక్కులకు ఒకదానికి 1600 రూపాయలు, ఒకదానికి రు. 600, ఒకదానికి రు. 50 ఇట్లా ఇస్తున్నారు మేము కావలసినదంతా చేశాము, అంతా చేశాము, రైతుల మీద మాకు కూడా ప్రేమ వుందంటే సరిపోదు.

(ఇంటరప్షన్)

ఒకే పొలంలో పండిన, ఒకే రైతు తెచ్చిన పొగాకును ఒక్కడ వున్నవారు 4, 5 రకాలుగా విభజించి రేటు తగ్గిస్తున్నారని మేము చెప్పాము. రైతులను మోసం చేస్తున్నారని చెప్పినే, అంతా బాగానే వుంది, మేము చేస్తూనే వున్నాము, ఆచరణ సాధ్యమైతే మేము వింటామంటే, ఏమి అర్థం చేసుకోవాలి? 'యతలేని అమ్మకు యత చెప్పితే కథ యని కథలాగ విన్నదంట' కథలాగ వినడం తప్ప చేసేది ఏమి వుంది ?

(శ్రీ) డి. శ్రీపాదరావు :— పొగాకు రైతుగా వారు ఇచ్చే వాయిదాని ఆదుగుతున్నాను. వారికి చేతకానిది చెప్పడంలేదు. పొగాకు రైతుగా చెప్పుతున్నాను. కరీంనగర్ జిల్లాలో మంథేపల్లి ప్రాంతంలో 16 వేల ఎకరాలు పొగాకు వేయడం జరిగింది. 1600 కోట్లు వస్తాయని. ఎక్కడి నుంచి చెప్పినా తెలుస్తుంది ఇప్పుడు వారు చెప్పింది వేరు చెప్పింది వేరని. దీన్ని ఆల్టిమేటుగా తరువాత ఆలోచించవచ్చు. నాగేశ్వరరావుగారికి కూడా తెలుసు. పొగాకు రైతుగా, మంత్రిగారు ఉన్నారు. వారిని కూడా సమాధానం చెప్పమనండి? మేము అంతా కలిసి ఎక్కడ నుంచి పోయిన అసెంబ్లీలో, పోయిన టరమ్‌లో ఢిల్లీకి వెళ్లి, రిప్రజెంటేషన్ చేసి, దీన్ని ఓపెన్ ఆక్షన్ పెట్టినా బాగుంటుందని అన్నాము. తరువాత తీసుకున్న డిసిషన్ ఎట్లా చేశారంటే, పొగాకు పండి చివరకు మొత్తం పొగాకును తీసుకుని వెళ్లి ఏ గుంటూరులోనో ఎక్కడో గోడాన్‌లో పెట్టుకుని 1, 2, 3, 4, 5 గ్రేడుగా తయారు చేయవలసి వచ్చింది. అది దూర ప్రాంతం అవుతుంది మంథేపల్లి ప్రాంతం వారు 1600 ఎకరాలలో పండించిన పొగాకును తీసుకుని 50 మైళ్ల దూరంలో వున్న గుంటూరు ఏరియాలో మేయిన్‌టేన్ చేయవలసి వుంటుంది. బయర్స్ ఎవరు వీరికి దళారీలకు భేదం లేదు.

(ఇంటరప్షన్)

దళారీలే బయర్స్‌గా వుండడంతో ఏ గ్రేడ్ కట్టవలసిన పొగాకును ఆ గ్రేడ్ క్రింద కట్టడం లేదు, గ్రేడ్‌లలో భేదం వుంది. ఎక్కడి ప్రాంతంలో అక్కడ బయింగ్ పాయింట్స్ పెట్టి రామెటీయల్ కూడా తీసుకుని, పొగాకు ధరకు కూడా పెంచి తీసుకోవచ్చు బయింగ్ పాయింట్లు పెట్టాలని కోరుతున్నాను ఆది ఈజియెస్టు మేటర్ అవుతుంది అందుకే బయింగ్ పాయింట్సు కార్పొరేషన్‌లో చేర్చుకుని రామెటీరియల్ తీసుకపోయే బాధ లేదని వారితో తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(శ్రీ) జి. సుబ్బయ్యచౌదరి — టొబాకో గ్రోయర్స్ సమాఖ్య కొంటారు అంటున్నారు. వారి దగ్గర డబ్బు లేదు, మంత్రిగారు గత నించారో లెదో. గత సంవత్సరం కొన్న పొగాకుకే డబ్బు చెల్లించలేకపోతున్నారు. ప్రభుత్వం ఏమైనా ఎక్స్‌ట్రాగా గ్రాంటును విడుదల చేస్తున్నదా? కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్స్‌పోర్టు ఆర్డర్స్ తీసుకుని మధ్యదళారీలకు, కంపెనీలకు ఇవ్వకుండా, రాష్ట్రప్రభుత్వమే ఈ మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేస్తే బాగుంటుంది ఆవాళ రు. 20 నుంచి రు 25 లు కూలీ ఇస్తే కూడా కూలీ మనిషి దొరకడం లెదని మీకు తెలుసు. ఈ మధ్య కేంద్రప్రభుత్వం వారు బొగ్గు ధర పెంచారు ఈ విధంగా వారి నెత్తిమీద పడుతూంటే, రైతు ఏమవుతాడు? రక్షించడానికి మార్గమేమిటి? ప్రతి సంవత్సరం చర్చించుకుంటూ పోతే లాభం లేదు, మొత్తం శాశ్వత పరిష్కారానికి మార్గం ఆలోచించాలి ?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— చైనాకు, వ్యాపారం కోసమని ప్రభుత్వరంగ టొబాకో బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వ్యాపారాలు బాగుంటాయి. వ్యాపారాలు జరుగుతుంటాయని అనుకుంటున్నాము. అక్కడక్కడ అన్యాయాలు జరగడానికి అవకాశాలున్నాయి. ఎక్కడ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినా అన్యాయాలు జరుగుతాయి. ప్రత్యేకంగా ఏదైనా మూడ్చిపెట్టినట్లైతే టిగరింగ్ వర్క్ ఉంటుంది. ఇలాంటి పిటిషన్లు ఉన్నాయి. ఇతర సమాచారాన్ని డిమాండ్ లేదా ఆయన చెప్పుతారు. అంతకు ముందు కూడా మాకు ఫోన్లు ఆదేశాలు వచ్చేవి. కొందరు చేసి చాలా భారీ నష్టాలు తీసుకువచ్చి వ్యాపారులను కూడా చేశారు. వ్యాపారంలో కూడా నష్టాలు వస్తాయి. ఎవరంటే వారు, అనుభవంలేని వారు చేస్తే నష్టాలు వస్తాయి. కాబట్టి ఇది చాలా ఇబ్బందులతో కూడుకున్న వ్యవహారాలు. ఎవరికి అయితే అనుభవం వుందో వారు వ్యాపారం చేస్తేనే బాగుంటుంది. ఉద్యోగస్థులను పెట్టి వ్యాపారం చేయించితే వారు చేయగలరా? అనుభవం ఉంటే వరకు నష్టాలు రావచ్చు. ఇప్పుడు ఇది సాధ్యం కాని మాత్రం చెప్పుతున్నాను.

11-20 a.m. శ్రీ నరాల రాఘవ రెడ్డి —మంత్రి పదవి కూడా అనుభవం ఉన్న వారికి చేస్తే బాగుంటుంది కదా!

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—అది కూడా బాగానే ఉంటుంది అందుకే అనుభవం ఉన్న వారికే మంత్రి పదవి చేయాలి, ఎవరయితే వారు చేయకూడదు

re. Firing by Coastal Security Guards on fishing trawlers in Visakhapatnam on 15-2-1986

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— 'యమునా ఫీడర్స్ 01' అనే చేపలు పట్టే ట్రాలర్ ఒక ప్రయివేటు కంపెనీకి చెందింది. విశాఖపట్టణం రేవు దీనికి ఎవరుగా ఉంది. ఈ ట్రాలర్ ఒరిస్సా తీరంలో చేపలు పట్టడానికి 28-1-1986 నాడు విశాఖపట్టణం రేవునుండి బయలుదేరి వెళ్ళింది. అది స్థావరానికి తిరిగి వస్తున్నప్పుడు, 15-2-1986 తేదీ అర్ధరాత్రి 12-00 గంటల సమయములో పరదీప్ రేవు వద్ద నేవికి చెందిన "కోమ్మోర్టా వెసల్ రమాదేవి 69" అనే ఓడకు చూసి దాన్ని వైపు కాల్పులు జరిపింది. ఫలితంగా ఓడ వైపు భాగం, ఇంజిన్ రూమ్ తో సహా ఓడలోని కొన్ని భాగాలకు నష్టం వాటిల్లింది అంతేకాకుండా ఆ ఓడలోని అనేక బోట్లలో బుల్లెట్లు గుండ్లు కూడా పడ్డాయి. వారు ఫిష్ కేల్సును కూడా పాడుచేశారు. ఫలితంగా చేపలకు నష్టం వాటిల్లింది.

2. కోస్టు గార్డు చర్యకు నిరసన తెలుపుతూ, విశాఖపట్టణం నుండి చేపలు పట్టడానికి వెళ్ళిన అన్ని ట్రాలర్లు 1986 ఫిబ్రవరి 17 నుండి 19 తేదీలలో విశాఖ పట్టణానికి తిరిగి వచ్చేశాయి.

3. కేంద్ర ప్రభుత్వానికి వేలు, లాలర యజమానులు సంఘం సమర్పించిన విన్నపం పైన, చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ కమాండర్ ఎన్. కుమార్, కేంద్ర ప్రభుత్వ

వ్యవసాయ మంత్రిత్వ (చేపల విభాగం) శాఖ అండర్ సెక్రెటరీలతో ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సంఘం కలకత్తాను సందర్శించి, కోస్టుగార్డ్ వెసల్ రమ్మంటే 67 మంది దని విచారించిన తరువాత, 27-2-1986 తేదీన కలకత్తా నుండి విశాఖపట్టణం చేరుకుంది. ఈ సంఘం యమునా సీపుడ్ వెసల్ 101 స్క్రిప్పర్స్ను, సిబ్బందిని విచారణ జరిపిన పిమ్మట, కలకత్తాకు వెళ్ళిపోయి, అక్కడ నుండి ఢిల్లీకి చేరుకొని 7-3-86 తేదీనాటి తమ నివేదికను వైస్ అడ్మిరల్ శ్రీఖురానాకు సమర్పిస్తామని తెలిపింది. ఈ వివాదాన్ని పరిష్కరించడానికి వైస్ అడ్మిరల్ 15-3-86 నాటికి విశాఖపట్టణం చేరుకుంటారని ఆశిస్తున్నాం. ప్రస్తుతం చేపలు పట్టే ట్రాలరు తమ కార్య కలాపాలు కొనసాగించేందుకు విశాఖపట్టణం నుండి బయలు దేరి వెళ్ళిపోయాయి.

4. కోస్టు గార్డు వెసల్ 15-3-1986 తేదీన ఎదురు కాల్పులు జరపవలసి వచ్చింది. ట్రాలరుకు ఎంత నష్టం వాటిల్లింది, విచారణ సంఘం నివేదిక అందిన తరువాత తెలుస్తుంది.

శ్రీ పి.వెంక. రాజేశ్వరరావు :— ఈ ఓడ పైన దాడి చేయడం కాల్పులు జరపడం, దాని పర్యవసానంగా పట్టిన చేపలు నష్టపోవడమే కాకుండా గాయపడడమే కాకుండా, ఓడ చెడిపోవడం కూడా జరిగింది. అనేక ట్రాలర్స్ దూర ప్రాంతాలకు చేపల వేటకు వెళ్ళిన 91 లో 78 ఈ పరిస్థితి తెలుసుకొని తిరిగి రావడం వల్ల ముత్తం వ్యాపారం తలక్రిందులయింది. కోస్టల్ గార్డ్సుగా ఉన్న వాళ్ళు, తీర ప్రాంతాన్ని రక్షించవలసిన రక్షక భటులు మరి ఈ విధంగా మన ఓడల పైన దాడి చేయడం అది ఎందుకు జరిగినట్లు? దీనికి విచారణ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది సామాన్యమైన నేరం. సామాన్యమైన నేరానికి మన ప్రభుత్వం మన పోలీసుల చేత ఏమైనా విచారణ జరిపించిందా? దర్యాప్తు జరిపించడానికి మన మత్స్యశాఖ మంత్రిగారు గాని వ్యవసాయ శాఖ మంత్రిగారు గాని మన తీరప్రాంతములో మన పడవల పైన కోస్టల్ గార్డ్సు చేసిన ఈ దురాగతము పైన పోలీసుల ద్వారా ఎంక్వయిరీ ఎందుకు చేయించలేదు? కేంద్ర ప్రభుత్వానికి మనము రిపోర్టు ఏమైనా పంపించామా? మన ప్రభుత్వం తరపున ఈ జరిగిన నష్టానికి, దుర్మార్గానికి, అన్యాయానికి ఎప్పుడు రిపోర్టు పంపించారు? వారు విచారణ జరపబోతున్నారు మార్చి ఆఖరులో అన్న సమాచారం అందిందని చెప్పారు. మరి ఇది నిజముగా సైన్యానికి సంబంధించిన విషయం కాబట్టి మీరు ఇందులో జోక్యం చేసుకోడానికి ఏమాత్రము అధికారం లేదా? నా అభిప్రాయములో, నాకు తెలిసిన న్యాయశాస్త్రం, రాజ్యాంగము పరిధిలో మన తీర ప్రాంతములో మన పౌరులపైన ఒక సైనికుడు చేసిన అఘాయిత్యం కాబట్టి మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి, కమాండర్స్‌కు తెలియజేసుకొనే సర్వాధికారాలు ఉన్నాయి. ఎంత నష్టం జరిగిందని మీరు తెలియజేశారు. ఏమిటి మీరు చెప్పినది? ఆ విషయాలు మంత్రిగారు తెలియస్తారా?

శ్రీ జి. మల్లేశ్ (అఫ్జల్‌పూర్) :— విశాఖపట్టణం ఓడ రేవులో, ముఖ్యముగా మన రాష్ట్రములో ఉండేటటువంటి ఈ ఓడ రేవులో కాల్పులు జరగడం చాలా విచారకరమైనది. అయితే ఆ కాల్పులు జరిగిన దాని మీద కేంద్ర ప్రభుత్వం వారే ఒక విచారణ సంఘాన్ని వేశారు. మన రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రము ఏమీ పట్టినట్లు లేదనేటటువంటి పద్ధతిలో మంత్రిగారు చెప్పేటటువంటి సమాధానం సమంజసమైనది కాదు. దీని వల్ల మన రాష్ట్రములో ఆ ఓడ రేవులో నివసిస్తున్న మన రాష్ట్ర ప్రజల మీద దాడి జరిగింది. అంతే కాకుండా దీని వల్ల లక్షల రూపాయలు నష్టం వచ్చిపోటువంటి సంఘటన ఏర్పడింది. దీని మీద రాష్ట్ర ప్రభుత్వం గట్టిచర్య తీసుకునేవిధముగా ఉండాలి కాని పర్యవేక్షణ చేసేటటువంటి విధముగా ఉంటుందనే పద్ధతి సరియైనది కాదని చెపుతున్నాను. దీనికి మంత్రిగారు సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను

శ్రీ అర్. రాజగోపాలరెడ్డి :— నేను మనవి చేశాను ఇది ఒరిస్సా తీరములో జరిగిన సంఘటన. ఆ ఓడ కూడా మన రాష్ట్రానికి సంబంధించినది కాదు. ఇక్కడ బేస్ చేసుకొని అక్కడకు వెళ్ళి చేపలు పడుతున్నారు. అది మన రాష్ట్రానికి సంబంధించినది కాదు ఏమైనప్పటికి ఈ విషయాలు అన్నీ తెలుసుకొని సభలో మీ ముందు ఉంచాము. డిఫెన్స్ డిపార్టుమెంటు వారు దీని గురించి విచారణ జరుపుతున్నారు. వారి విచారణ తెలిసిన తరువాత ఏమి నష్టం జరిగింది అనే విషయాలు ఆలోచించడానికి మన ప్రభుత్వం సిద్ధముగా ఉంటుంది అని నేను అనుకుంటున్నాను ఇది ఒరిస్సా తీరములో జరిగిన సంఘటన, ఆ పౌరులు మన రాష్ట్రం వారు కాదు ఇది మనకు సంబంధించినది కాదని నేను ఇప్పటికి అనుకుంటున్నాను.

చైర్మన్ :— సెంట్రల్ గవర్నమెంటుకి పంపించారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— వారు పరిశీలన జరుపుతున్నారు. ఎంబసీ కంచే ట్రాలర్స్ సమాఖ్య వారు నిరసన తెలిపారు. దీని పైన ఇన్ వెస్టిగేషన్ జరుపుతున్నారు. ఎంత నష్టం జరిగింది. ఎందుకు జరిగింది అన్న దానికి కారణాలు విచారణ అయిన తరువాత తెలుస్తాయి. అవసరం అయితే అప్పుడు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

CALLING ATTENTION TO MATTERS

re : Clusure of Ramagundam Power House

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్‌నాథ్) :— రామగుండం "ఏ" థర్మల్ పవర్ స్టేషనులో మూడు యూనిట్లు ఉన్నాయి. అవి ఒక్కొక్కటి 125 మెగావాట్ల శక్తి కలిగివున్నాయి. అవి 1957 జూను నుండి పని చేయడం ప్రారంభించాయి. థర్మల్ స్టేషన్లు మామూలుగా అయితే 25 సంవత్సరాల పాటు పని చేస్తాయి ఆ గడువు ఎపుడో దాటివోయింది,

యంత్రాలు పాడబడిపోయాయి. అరిగిపోయిన యంత్రపరికరాలను మరమ్మత్తులు చేయడం ఇబ్బందిగా ఉంటున్నది. కొత్త విడిభాగాలు లభ్యంకావడంలేదు. అందు వల్ల ఆ స్టేషనును నిర్వహించడం భారంగా పరిణమించింది. 1982 ఏప్రిల్‌లో, ఈ మూడు యూనిట్లలో ఒకటిమరమ్మత్తులుచేయటానికి కూడ వీలుకానిపరిస్థితిగా చెడిపోయింది. రామగుండం స్టేషనులోను, చుట్టుప్రక్కలో ఉన్న ఒల్టేజి స్థాయిల దృష్ట్యా చూసినట్లయితే, ఎంతో నష్టదాయకం అయినప్పటికీ మిగతా రెండు యూనిట్లను 1-12-1984 వరకు కొనసాగించడ జరిగింది ఇప్పుడు కేంద్ర రంగం క్రింద, రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌లో ఒక్కొక్కటి 200 మెగావాట్ల సామర్థ్యం 3 యూనిట్లను ప్రారంభించినందువల్ల, రాష్ట్రవిద్యుత్ సంస్థ 1-12-1984 నుండి రామగుండం "ఎ" పవర్ స్టేషనును మూసివేసింది.

రాష్ట్రవిద్యుత్ సంస్థ, దానిని 1-12-1984 నుండి మూసివేసినప్పటికి ఆదులో అధికంగా ఉన్న 400 మంది కార్మికులను ఉంచి వేసికుని వారికి స్వచ్ఛంద పదవీ విరమణ పథకం ఎంపిక చేసుకునే అవకాశాన్ని కలుగజేసింది. 160 మంది ఈ స్వచ్ఛంద పదవీ విరమణ పథకానికి తమ అభిమతాన్ని తెలియజేశారు. మిగిలిన 276 మంది కార్మికులను సంస్థలోని ఇతర విభాగాలలో నియమించడం జరిగింది.

రామగుండం 'ఎ' థర్మల్ స్టేషనుకు చెందిన యంత్రపరికరాలు బాగా పాత బడిపోయి, ఏ ఇతర పనికి ఉపయోగించడానికి వీలుకావడంలేదు. అందువల్ల ఈ యంత్రాలను అమ్మివేసేందుకు కొండర్లు కోరడం జరిగింది.

(శ్రీ ఎం. సుల్లేమ్ (మైదారం):—అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీ వారు అన్నట్లుగా 11-30 a. m. దాదాపు 27 సంవత్సరాల నుంచి కొనసాగుతోంది. దీనికో మూడు యూనిట్స్ ఉన్నాయి. ఒకదానిలో మేనేజిమెంటులోపం వల్ల- అక్కడున్న కార్మికులు కొందరినీ అదివారంనాడు పనిలో ఉంచేవారు. అధికార్లకున్న నిర్లక్ష్యం వల్ల అదివారం డ్యూటీలోఉన్న కార్మికులు బయటతిరుగుతుండడంతో ఒక యూనిటుకి సంబంధించి యంత్రాలు పగిలిపోయి, నాశనం అయింది. దానివల్ల ఇంకో రెండు యూనిట్సుకి సంబంధించి, పొడిక్షన్ వచ్చేఅవకాశం ఉన్నా, ఈ సాకుతో అవి కూడా మూసేసిన ఆస్కారం వచ్చింది. అక్కడ 436 మంది కార్మికులు పనిచేస్తూ ఉండేవారు. 160మందిని వారిలో వాలంటరీ రిటైర్‌మెంటు చేశారు. వాస్తవానికి వయస్సు రాకపోయినా, బలవంతంగా వారిని రిటైర్ చేశారు. 30 సంవత్సరాల నుంచి ఉన్నప్పటికి, వారిప్రక్కనే ఫ్యాక్టరీకి కావలసినంత నీరు ఉండి గోదావరి ప్రక్కనే ప్రవహిస్తున్నా, ఎన్నో టన్నుల బొగ్గు కోల్ మైన్స్ నుండి ఉత్పత్తి అవుతుండగా, అక్కడ పాతకాలములో తెక్కొల్లవేయా నుండి తెప్పించామంటున్న మెషిన్లే ఉన్నాయి. అవి తీసేసి, ఆధునిక పరికరాలు పెడితే బాగుంటుంది. ఎన్నో లక్షలతో అక్కడున్న వర్క్‌షాప్, లేట్‌మిషన్స్, కటింగ్ మిషన్ దాదాపుగా రూ. 6, 7 లక్షల విలువతో కూడుకున్నవి వ్యర్థంగా ఉన్నాయి. చూసే నాధుడే లేడు. అంత పెద్ద భవనాన్ని, మెషిన్లు చెడిపోయినా, దానిని బయటకు తీయకుండా ఉన్నారు. అక్కడున్నవారిని కనీసం ట్రాన్స్‌ఫర్ అయిన చేయడము లేదు.

భార్యాపిల్లలతో ఉంటూ ఉంటారు వారికి నీటి సౌకర్యం, రోడ్ల సౌకర్యం మొదలయినవి మేనేజిమెంటు పట్టించుకోవడంలేదు. ప్రక్కనే 'బి' పవర్ స్టేషన్ ఓపెన్ చేశారు. ఏసం దానిలోకి అయినా ట్రాన్స్‌ఫర్ చేస్తే బాగుంటుంది. మంత్రిగారు సమాధానం చెప్పాలి.

(శ్రీ ఎస్. వేణుగోపాలచారి (నిర్మల్) :-- అధ్యక్షా, ఇంతకుముందు మెంబర్ గారు కొన్ని సూచనలు చేశారు. 1957 వ సంవత్సరంలో పవర్ స్టేషన్ పారంభించారని మంత్రిగారు అన్నారు. 87.5 మెగా వాట్లతో ఉత్పత్తి ప్రారంభించారు. అది 8 నుండి 9 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే చేస్తున్నదని కోడ్ చేశారు. 4586 మంది ఉద్యోగుల నుండి 160 మందిని వాలంటరీ రిటైర్‌మెంటు చేసినట్లు చెప్పారు. అది తప్పు. బలవంతంగా కంపల్సరీ రిటైర్‌మెంటు కింద సంతకం పెట్టి చేశారు. 150 మందిని బదిలీ చేశారు. 87 సంవత్సరాల నుండి అక్కడున్న ఉద్యోగస్థులను పక్కనే ఉన్న 'బి' పవర్ స్టేషన్‌కి చేయకుండా ఎక్కడో దూర ప్రదేశాలకి, రాజకీయకారణాల వల్ల, అధికారుల నిర్లక్ష్యం వల్ల బదిలీచేశారు. అక్కడ పనిచేసిన ఉద్యోగస్థులను 'బి' పవర్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలి దాదాపు అక్కడ రు. 10 నుంచి 15 లక్షల విలువైన పరికరాలను ఏమి చేయదలచుకున్నారు ?

(శ్రీ పి మహేందర్‌నాథ్ :—అధ్యక్షా, వేలము వేయడానికి నిర్ణయమైంది. రెండు విషయాలు ప్రధానంగా చెప్పాలి. దూర ప్రాంతాలకు బదిలీ, బలవంతంగా రిటైర్ చేయించడమనేది చెబుతున్నారు. ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడికి పంపడం జరిగింది. ఇక బలవంతంగా రిటైర్‌మెంటు అంటే. ఆ సమాచారం వుంటే నాకు తెలియచేస్తే విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకుంటా ను.

re: Rape and Death of Two Minor Girls at Lakshmi Tiles Factory of Boyyaram Village of Khammam District.

హోం, శాసన నిర్మాణ, వ్యవసాయాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :-- లక్ష్మీ టైల్స్ ఫ్యాక్టరీ బయ్యారంలో ఉంది. ఆ ఫ్యాక్టరీకి (1) పద్మారి నరేంద్రబాబు, (2) బొందలపాటి సుబ్బారావు, మేనేజింగ్ పార్ట్నర్లు. వడ్డెర కులానికి చెందిన కొమ్మెర యల్లయ్య 27-1-86వ తన ఇంటి కోసం వారి వద్ద విడిగి పోయిన మంగళూరు పెంకులుకొన్నాడు. తన ఇద్దరు కుమార్తెలు అంటే 14 సంవత్సరాల కళ్యాణి, 9 సంవత్సరాల రమాబాయితోపాటు ఆ పెంకులను బళ్ళలో తన ఇంటికి పంపుతూ ఉన్నారు. ఆ రోజు మధ్యాహ్నం కుల పంచాయితీకి హాజరయ్యేందుకు యల్లయ్య తన ఇద్దరు కుమార్తెను లక్ష్మీ టైల్స్ ఫ్యాక్టరీ ఆవరణలో వదలి వెళ్ళిపోయాడు. ఆయన మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి వచ్చి చూడగా, తన ఇద్దరు కుమార్తెలు

అక్కడ కనిపించలేదు. చాలా రోజులు వెతకగా 28-1-1986 తేదీన ఫ్యాక్టరీ ఆవరణ పక్కనే వున్న సిద్దగోడలేని పాడు పడ్డ బావిలో ఆ ఇద్దరు బాలికల శవాలు కనిపించాయి. ఈ ఇద్దరు పాపలపై ఫ్యాక్టరీ యాజమాన్యం ఆ ఇద్దరు బాలికలను పాశవికంగా చేసి, హత్య చేసి, బావిలో పడవేశారని ఆరోపిస్తూ బావి నుండి శవాలను పోలీసులు బయటకు తీయడానికి వీల్లేదని గ్రామస్థులు తమ విరసన తెలియజేశారు. గ్రామస్థులు ఫ్యాక్టరీకి నిప్పంటించడానికి ప్రయత్నించారు. అయితే, పోలీసులు సకాలంలో తీసుకున్న చర్యల వల్ల ప్రమాదం తప్పిపోయింది. 29-1-1986 తేదీన గార్ల బయ్యారం మండల రెవిన్యూ అధికారి సమక్షంలో శవాలను బయటికి తియ్యగా, ఆయన శవ పంచాయితీ జరిపారు. శవ పంచాయితీలో మృతుల దేహాలపైన ఎటువంటి గాయాలు కనుగొనలేదు, డాక్టరు అందుబాటులో లేనందున, శవాలను పోస్టు మార్టం కోసం మహబూబాబాద్‌కు ఆ తరువాత ఖమ్మంకు తరలించడం జరిగింది. వరంగల్‌లోని ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసరు అభిప్రాయం అందవలసి ఉన్నందువల్ల, పోస్టుమార్టం చేసిన డాక్టరు తన అభిప్రాయాన్ని నిలిపి ఉంచారు. పోలీసులు, మండల రెవిన్యూ అధికారి కూడ ఆ ప్రొఫెసరును తర్వగా తన అభిప్రాయం తెలియచేయవలసిందని మళ్ళీ కోరారు. హైదరాబాదులోని కెమికల్ ఎగ్జామినర్ నివేదిక ననుసరించి మరణించిన ఆ బాలికలు ఇరువురిలోను వీర్య కణాలేవీ కనిపించలేదు. అయితే డాక్టరు నుండి తది నివేదిక అందే వరకు ఈ విషయంలో ఏమీ చెప్పజాలం. గార్ల బయ్యారం పోలీసు స్టేషనులో పి ఆర్. పి. సి. 174 సెక్షను క్రింద నం. 8/86 నేరంగా ఈ కేసు నమోదు చేశారు అయింది.

శ్రీ ఎం.బి చౌహాన్ :—అధ్యక్షా, చిన్నక తటుల శాఖా మంత్రిగారు ఏ సమాచారం లేనటువంటి రిపోర్టుని సభ ముందు పెట్టారు. కానీ జనవరి 27న ఆ ఇద్దరు మైనర్ బాలికలను—ఆడపడుచులను—పట్టపగలు మానభంగం చేసి, హత్య చేసి, బావిలో పడేశారు ఆనాటి రాత్రి అంతా ఆ ఆడపిల్లల తల్లిదండ్రులు, బంధువులు అంతా కూడా ఫ్యాక్టరీ చుట్టుముట్టి ఉండకపోయినట్లయితే, ఆ శవాలను మాయం చేసేవారు. తెలిసి పోలీసుల దృష్టికి తెస్తే కూడా చర్య తీసుకోలేదు. తరువాత రెవెన్యూ మండలాధికార్లు వచ్చి పోలీసులను డబాయిస్తే, పోలీసు యంత్రాంగంలోకి దిగారు. అయితే ఈ రేప్ చేసిన వాళ్ళు ఇప్పటి వరకూ దొరకలేదని మంత్రిగారు సెలవివ్వడం చాలా విచారకరం. ఇద్దరు మైనర్ బాలికలని పట్టపగలే రేప్ చేసి, హత్య చేసి బావిలో పడేస్తే జరిగిందేమిటో ఆ యమాయకులు చిన్న వారు కాదు. ఆ సంపన్న వర్గాలకు చెందిన ఆ ఇద్దరు బొందలపాటి సుబ్బారావు నరేంద్రబాబు అనే ఆ ఇద్దరూ పోలీసులని కొనేసారు. శవాలని గార్లకి తీసుకువెడితే, అక్కడ డాక్టరు లేకుండా చేశారు. మహబూబాబాద్‌కి తీసుకువెడితే అక్కడా డాక్టరు లేకుండా చేశారు. ఇల్లందుకి

తీసుకువెడితే అక్కడా డాక్టరు లేకుండా చేశారు. చిట్టచివరికి ఖమ్మం తీసుకువెడితే అక్కడ శవపంచాయితీ చేయడం అయింది. రువాత పాదరాక్షాదులు తరలించా
11-40 a.m. మని మీకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం చెప్పారు. ఇద్దరు మైనర్ బాలికలను పట్టపగలు అత్యాచారం చేసిన వారి మీద చర్య తీసుకోవడానికి ఇంత ఆలస్యం చేయడంలో ఉద్దేశమేమిటి? వారు చాలామంది అధికారులను, పోలీసుఅధికారులను అవసరమైతే మంత్రిగారిదాక ఇన్ వ్లుయన్స్ చేయగలిగారు. దయచేసి ఉన్నత స్థాయిలో జుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—అధ్యక్షా, చౌహాన్ గారు చెప్పినట్లు చాలా దారుణమయిన సంఘటన ఇది. ఇలాంటి సంఘటనలు మన రాష్ట్రానికి, శాసన సభకు, ప్రజాస్వామ్య సంబంధాలన్నిటికి కూడా తలవంపులు. అత్యంత ఘోరమయిన కిరాతకమయిన చర్యలు చోస్తున్నామంటే చాలా బాధాకరంగా ఉంది. అందులో ఒక ఘటన జరిగిన కొన్ని వారాల తర్వాత కూడా నిందితులను ఎవరినీ అరెస్టు చేయలేదు. ఆచూకీ తెలియలేదు. నేను ఎప్పుడూ చెబుతున్నట్లుగా బలవంతులు, ధనవంతులు తమయొక్క ధన, బల, మదాంధకారంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని వశపరచుకోగలమని, నిందితులు చేసే తప్పులను కప్పిపుచ్చుకునే పద్ధతిలో చలామణీ అవుతున్నారు. అందరి ఆవేదనను సభ ఆవేదనగా తీసుకుని నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారణ చేసి రెండవపైపు చర్యగా జుడిషియల్ ఎంక్వయిరీ కోరుకు ఆర్డర్ వేసి అలాంటి అవాంతరాలు రాష్ట్రంలో రాకుండా ఉన్నప్పుడే తెలుగు అడపడచులకు రక్షణ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న వాగ్దానాల్లో అర్థం ఉందని, సార్థకత అవుతుందనీ మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నర్సయ్య (ఎల్లంది) :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లుగా కొమ్మెర ఎల్లయ్య కూతుళ్ల మరణం గురించి 27, 28, 29 వ తేదీన వెళ్ళి అడిగినా చెప్పలేకపోయే దిక్కులేని పరిస్థితి వాళ్లు బెంగుళూరు పెంకులు ఏరుకోవడానికి పోయినప్పుడు, తండ్రి మీరు ఇక్కడే ఉండండి అని ఇంటికి పోయాడు.

చైర్మన్ :—సైమ్ లేదు. సబ్జెక్టును ఉంటే చెప్పండి.

శ్రీ జి. నర్సయ్య :—అధ్యక్షా ! అది నా కాన్స్టిట్యూయన్సీ. పూర్తి వివరాలు నేను చెబుతాను. అక్కడ పోలీసు డిపార్టుమెంటు వైపు జరిగినటువంటి వాటిని కూడా వివరించాలి. అందుకే మీరు నాకు కొంత అవకాశం ఇవ్వాలి. తండ్రి తిరిగి వచ్చి అక్కడ అమ్మాయిలు లేకపోవడం వల్ల అక్కడ వున్నటువంటి వారిని అడగడం జరిగింది. ఎక్కడికి పోయారో, ఏమిటో అనే దిగులుతో, మంగుళూరు పెంకులు ఏరుకోవడానికి తెచ్చిన తట్టలు, బుట్టలు, చుట్టబట్టలు గాజు పెంకులు అక్కడ వున్నాయి. ఏదో జరిగింది, చూడాలి అని పోలీసు స్టేషనుకు

పోయి హెడ్ క్లర్క్ సీతారామయ్యకో చెప్పడం జరిగింది. ఎస్.ఐ. నేను ఏమి చేయాలి, ఎక్కడికి వెళ్లాడో మీరే చూసుకోండి అన్నాడు అక్కడ నుంచి ఫాక్టరీ యాజమాన్యానికి సంబంధించిన సీతయ్యగారికి చెప్పాడు అతను మా ఫాక్టరీలో అలాంటి అన్యాయాలు జరగవు అన్నాడు గాజు ముక్కలు, ఈ తట్టలు ఉన్నాయి, అమ్మాయి లేరు అని, మాతోటి మాట్లాడవద్దు అని దబాయించి పంపివేశారు తరువాత అనుమానం వేసి ఫాక్టరీ లోపలికి వెళ్ళడానికి అవకాశం ఇవ్వమని ఫ్యాక్టరీ దగ్గర వున్న వాచ్‌మన్ బిజిలి (లంబాడీ స్త్రీ) ని అడిగితే మీరు ఇక్కడ మాట్లాడడానికి వీలు లేదని దబాయించి పంపించారు. మళ్లా పోలీసు స్టేషనుకు పోయి మళ్లీ చెప్పుకున్నాడు మీరయినా చెక్ చేయమని పోలీసులకు చెప్పాడు. 28న శవాలు బావిలో దేలాయి మీరు వచ్చి చూడాలని మళ్లీ వచ్చి పోలీసులను అడిగితే ఆరోజు కూడా ఎస్. . లేదు 29వ తేదీ 4—30 గంటల దాకా కూడా తిరిగి చూసినా ఆఫీసర్ లేడు అప్పుడు పిల్లలు చచ్చిపోయారనే ఉద్దేశంతో జనం అంతా వస్తూ పోతూ ఉన్నారు. ఎస్.ఐ. డి.ఎస్.పితో సహా వచ్చి వారిని చెదర గొట్టి అమ్మాయిల శవాలను బయటకు తీయడానికి ప్రయత్నం చేసారు. పిల్లలు చచ్చి పోయిన బాధతో తల్లి తండ్రులు ఏడుస్తూ, ఆఫీసరుతో బొందలపాటి సుబ్బారావు, పసుమారి నరేంద్ర గార్లను, బిజిలిని నిన్నటి నుంచి మేము అడుగుతున్నాము ఎందుకే మీ చెప్పడంలేదు అని చెప్పారు. వాళ్లను కూడా రమ్మనండి అని అడిగారు పిల్లలు చచ్చి ఏడుస్తున్న వాళ్ల మీద కూడా లారీ ఛార్జు చేసి పంపి, శవాలు కమ్మం తీసుకు వెళ్లారు శవ పరీక్ష కోసం. సరయిన రిపోర్టు ఇంకా అందలేదని మంత్రిగారు అన్నారు. అయితే ఆ రిపోర్టు ఎందుకు తీసుకోలేదు? ఈ చరిత్రాత్మక ఘటన అంతా డబ్బుతో గడ్డకట్టుకు పోయిందా? దీని మీద సరయిన న్యాయ నిచారణ జరిపించి ఆ వేద కుటుంబానికి న్యాయం చేస్తారని నేను ఆశిస్తున్నాను.

(శ్రీ) వంత నాగేశ్వరరావు:—గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు, చౌహాన్ గారు, నర్సయ్య గారు చెప్పిన విషయాలకు, అమాయకులైన బాలికల మరణానికి సంబంధించిన విషయాల్లో ప్రభుత్వం తీవ్రమైన వేదన వ్యక్తపరుస్తుంది వారు చెప్పిన దానికి న్యాయంగా ఎవరు రెస్పాన్సిబిలిటీ అనే దానితో ఇంత వరకూ. నిజంతులై వారిని గుర్తించడంలో ఇప్పటి వరకూ జాప్యం జరిగింది అనే దానిలో అనేక అనుమానాలు వ్యక్తపరిచారు మంత్రిగారిని కూడా ఇన్‌వ్లుయన్స్ చేసారేమోనని చౌహాన్ గారు అన్నారు దయచేసి వారు ఆ మాటను విత్‌డ్రా చేసుకుంటే మంచిది. ఇవ్వాళ ఈ ప్రభుత్వంలో ఎవరికి అన్యాయం జరిగినా, ఏ రంగంలో ఎవరిని అందుకు బాధ్యులైన వారిని కాపాడవలసిన అవసరంలేదు. రాజేశ్వరరావుగారు నర్సయ్య గారు, చౌహానుగారు చెప్పిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ఈ కేసులో జుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి ప్రభుత్వం సమ్మతిస్తుందని బాధ్యతాయుతంగా చెబుతున్నాను.

(శ్రీ ఎం.వి. చౌహాన్ :—జుడిషియల్ ఎంక్వయిరీ కోసం ఒప్పుకున్నారు కాని ఇమీడియట్‌గా కేసు వైల్ చేస్తారా, లేదా? వారిని ఆరెస్టు చేస్తారా!

(శ్రీ పసంత నాగేశ్వరరావు:—జుడిషీయల్ ఎంక్వయిరీలో అన్ని తెలుస్తాయి.

PAPERS LAID ON THE TABLE

Chairman:—All the papers included in the agenda are deemed to have been laid

The following Papers are laid on the Table.

1. re: A.P. Irrigation Projects (Special Land Tax) Rules, 1976

A copy of the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax Rules, 1976 issued in G.O Ms No. 1060, Rev., dt. 30–8–1985 and published in Rules supplement to Part I of the Andhra Pradesh Gazette dt. 17-10-1985, as required under sub-section (2) of Section 13 of the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Act, 1976.

2. re: Amendment to the A.P. Districts (Formation) Rules, 1984.

A copy of the amendments to the Andhra Pradesh Districts (Formation) Rules, 1984 issued in G O Ms.No. 1219, Rev., dt 29-10-1985 and published in Part-I of the Andhra Pradesh Gazette dt. 12-12-1985, as required under Section 4 (2) of the Andhra Pradesh Districts (Formation) Act, 1974

3. re: Notification issued in G.O.Ms.No. 313, Irrigation (Ser.I) Dept., dt4 5-9-1985.

A copy of the Notification issued in G.O.Ms No. 313, Irrigation (Ser.I) Dept , dt. 6-9-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clauses (6) of Art 371-D of the Constitution of India

4. re: Amendments to the A.P. Excise (Arrack Retail Sale Special Conditions of Licences) Rules, 1969.

A copy of the amendment issued to the Andhra Pradesh Excise (Arrack Retail Sale Special Conditions of Licences) Rules, 1969, issued in G.O Ms.No. 1400, Rev, (T) Dept., dt 27-12-1985 and published in Part-II Extraordinary of the Andhra Pradesh Gazette dt. 9-1-1986 as required under sub-Section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1986-87

Demands for Grants

Demand No. XXVII—Social Welfare :

Demand No. XXIX— Women and Child Welfare. Contineud.

Demand No. XXVIII- - Tribal Welfare.

(శ్రీ కె. వివేకానంద గోపాలపురం) అధ్యక్షా, సంక్షేమ కార్యక్రమాల అమలులో పీడిత, తాడిత ప్రజానీకం ఏదయితే ఉన్నదో, ఈ సంఘంలో నీతిగా నిజాయితీగా నిలిచేందుకు, సంక్షేమ సమాజంలో తమలో ఒకరిగా గుర్తింపబడుతూ ఏ వర్గం ఉన్నదో, ఆ వర్గం యొక్క సంక్షేమానికి, అభివృద్ధికి, ప్రగతి పథాన ముందుకుపోయే పథకాలతో ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనుల, సంక్షేమ పథకాలు ఏవయితో ఉన్నవో అవి చెప్పే సందర్భంగా ఈనాడు అన్ని, రాష్ట్రాలకంటే ముందు ఉన్నది ఆంధ్ర రాష్ట్రమేనని కేంద్రం గుర్తించి ప్రశంసించడం చేత ముఖ్యంగా ఈ బడ్జెటు మీద మాట్లాడే ముందు రాష్ట్ర నాయకులైన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారిని, అదే విధంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి భారతి గారిని అభినందిస్తున్నాను. వారికి నా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

వీకర్ సెక్షన్సు ఉన్న ప్రోగ్రామ్స్ కానివ్వండి, బడుగువర్గాలకు సంబంధించిన విషయాలలో కానివ్వండి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళగలిగింది అన్న విషయాన్ని, వాస్తవాలతో ఆకడ ఉన్న అంకెలు రుజువు చేస్తున్నాయి. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించింది అన్న విషయం ముందుగానే మనవి చేసాను. 1985-86 లో వీకర్ సెక్షన్ వికాసంకు కోసం రు 50 కోట్ల రూపాయలు కేటాయించగా. అదే మధ్య ప్రదేశ్ లో రు. 24 కోట్ల 55 లక్షలు కేటాయించి రెండవ స్థానంలో ఉంది. అదే విధంగా ఉత్తర ప్రదేశ్ రు. 2 21 లక్షలు కేటాయించడం జరిగింది.

ఏడవ పంచవర్ష పరిణామికలో సంక్షేమ పథకాలను అమలు పరచడంలో ఈ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకంటే ముందు వున్నదని చెప్పగలిగాను. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో 7వ పంచవర్ష పరిణామికలో 289 కోట్ల, 60 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. మధ్యప్రదేశ్ 163 కోట్ల, 95 లక్షల రూపాయలతో రెండవ స్థానంలో వున్నది. 289 కోట్ల రూపాయలు అంటే దుగ్గర, దగ్గర 100 కోట్ల రూపాయల పై చిలుకు ఈనాడు ఆంధ్ర రాష్ట్రం బడుగు వర్గాల శ్రేయస్సు కొరకు 7వ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టబోతూ వున్నది మనవి చేస్తున్నాను. తమిళనాడులో చూసినట్లయితే 116 కోట్ల 49 లక్షల రూపాయలు అయితే 105 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. అదే విధంగా మహారాష్ట్రలో 90 కోట్ల రూపాయలు పశ్చిమ బెంగాల్ లో 80 కోట్ల రూపాయలు 7వ పంచవర్ష ప్రణాళికలో కేటాయించడం జరిగింది. మరి కర్నాటక రాష్ట్రంలో 48 కోట్ల

11.50 a.m.

రూపాయలు మాత్రమే కేటాయింపు చేయడం జరిగింది. అంటే ఈనాడు ఆంధ్ర రాష్ట్రం చూసినట్లయితే భారత దేశం మొత్తం మీద సంక్షేమ పథకాలను చేపట్టడంలో అగ్రగామిగా వుందని మనవిచేస్తున్నాను. ఈనాడు సంక్షేమ పథకాల యొక్క లక్ష్యమే ఈ ప్రభుత్వం యొక్క వుద్దేశ్యమని మరొకసారి మనవిచేస్తున్నాను. మిగిలిన పథకాలతో పాటుగా ఈనాడు సంక్షేమ పథకాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. ఈనాడు 1982 వ సంవత్సరంలో ఆ ప్రాంతంలోని వేద పరిజ్ఞానికాన్ని, ఎస్.సి. వర్గాన్ని గిరిజనులను ఉద్ధరించడానికి మాత్రమే ఈ బడ్జెట్‌లో ఇంత కేటాయింపు చేయవలసి వచ్చింది. ఇది చేయడం సమంజసం అని మనవిచేస్తున్నాను. గత సంవత్సరం చూసినట్లయితే సుప్రీంకోర్టు ఆదేశం మేరకు పదవీ విరమణ చేసిన వుద్యోగులకు 86 కోట్ల రూపాయలు చెల్లించగా ఈ నాడు సంక్షేమ పథకాలకు కేవలం ఎర్పడించిన గౌరవ సభ్యులు అన్నారు. 1986-87వ సంవత్సరంలో 22 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడంలో వాస్తవం లేదా? ప్రభుత్వం దగ్గర 44, 45, కోట్ల రూపాయల మూల ధనం వున్నది. అదీ గాక మిగిలిన డబ్బు కొంత ఆ మేరకు ఖర్చు చేయడం తప్ప సంక్షేమ పథకాలకు ఏ విధమైన కోత విధించలేదు అనే విషయం ఇందులో స్పష్టంగా చూపించడం జరిగింది. "బ్రహ్మ జ్ఞానే బ్రాహ్మణా:, జనక జాయతే శూద్ర:" అని చెబుతూ జన్మ చేత శూద్రుడు అవుతాడు" కరుణ చేత బ్రాహ్మణుడు అవుతాడని చెప్పి ఆయనకు ఒక సంస్కారం పెట్టి అప్పుడు వున్న మను ధర్మం, మనుస్మృతి ఏదయితే వున్నదో ఈ వెనుకబడిన వర్గాలలో వారికొన్ని సిద్ధాంతాలను పెట్టడం హైందవ సాంప్రదాయంలో దూరంగా వుంచబడిన జనాలకు కొన్ని సూత్రాలను ఆ నాడు విధించడం మన దురదృష్టకరము. భారత దేశానికి స్వాతంత్రం సంపాదించుకున్న తరువాత ముఖ్యంగా హైందవ ధర్మములో స్థానం లేదేమో అని భ్రమించే తరుణంలో, ఇందులో వున్న నాయకులు వేరే మతములోకి పోతున్నారనే వుద్దేశ్యంతో ఆ నాడు అంబేద్కర్ సూచించిన విధానంలో జాతిని మాత్రం ముందుకు తీసుకుపోవడానికి వుపయోగపడినవి. అనే విషయంలో సందేహం లేదని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు ఓంకార్ గారు నిన్న మాట్లాడుతూ ఈ నాడు గుజరాత్‌లో రిజర్వేషన్ల పద్ధతులపై జరిగిన అల్లరులు దేశం మొత్తం మీద రాబోతున్నవి. రాగలదని ఆయన స్పష్టం చేయడం జరిగింది. అయితే ఒక విషయం ఈ నాడు ఏ సాంప్రదాయం, ఏ సమాజం అయితే ఒక వర్గాన్ని వేద పరిజ్ఞానికాన్ని అణగదొక్కడానికి ప్రయత్నం చేస్తే, ఆ వర్గాలు మొత్తం తిరగబడితే రాబోయే పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయి. అలాంటి సమాజంలోని విచ్ఛిన్నకర శక్తులు, విచ్ఛిన్నకరమైన వ్యతిరేక ధోరణులతో మాట్లాడే వ్యక్తులు సహాయం చేయడం అనే నాయకత్వాన్ని కోరకుండా ఈ నాడు సమ సమాజ స్థాపనకు ఎన్. టి. రామారావుగారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తు వున్నదని మనవిచేస్తున్నాను. మన పథకాలలో కానీ, మన నిర్ణయాలలో కానీ 600 రూపాయల లోపు వున్న వేద పరిజ్ఞానికం యొక్క సంక్షేమానికి ఈ

ప్రభుత్వం కట్టుబడి వున్నదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. హరిజనులే కాదు, గిరిజనులే కాదు, వెనుకబడ్డ వర్గాలే కాదు, కులముతో, మతంతో ప్రసక్తి లేదు. ఎవరయినా 600 రూపాయల లోపు వున్న పేద ప్రజానీకానికి కూడు, గుడ్డ యివ్వాలనేదే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం, ఈ ప్రభుత్వ సిద్ధాంతం, ఈ ప్రభుత్వ విధానం అని మనవిచేస్తున్నాను. ఈ నాడు తిండి లేక ఎంతో మంది బాధపడుతున్నారు. అలాంటి వాళ్లకు రెండు రూపాయలకు కిలో బియ్యం అందిస్తున్నాము. ఇదే ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన వుద్దేశ్యం. అదే గాకుండా చీర, ధోవతి, యివ్వడం జరిగింది. ఈ నాడు పక్కా ఇండ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది. ఇదే గాకుండా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన హరిజన సోదరుల కోసం 1982-83వ సంవత్సరంలో 72 కోట్ల రూపాయలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తే ఈ నాడు 1986-87వ సంవత్సరంలో సాంఘిక సంక్షేమ మంత్రిగారు 174 కోట్ల రూపాయలతో ఆ జాతి అభివృద్ధిని, ఆ జాతి వున్నతికి, కృషి చేస్తున్నారంటే వారిని అభినందించక తప్పదని మనవిచేస్తున్నాను. 1982-83వ సంవత్సరంలో 78 కోట్ల 53 లక్షల రూపాయలు అయితే 1983-84వ సంవత్సరంలో 149 కోట్ల 23 లక్షల రూపాయలు అయితే 1984-85వ సంవత్సరంలో 81 కోటి 58 లక్షల రూపాయలు అయితే 1984-86వ సంవత్సరంలో 166 కోట్ల 30 లక్షల రూపాయలు అయితే 1986-87వ సంవత్సరంలో 176 కోట్ల 13 లక్షల రూపాయలకు పెంచుకోవడం జరిగింది ఈనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హరిజన, గిరిజన వర్గాలకు న్యాయం చేయాలనే కృత నిశ్చయంతో వున్నదనే విషయం మాత్రం స్పష్టం చేయదలచుకున్నాను.

1983-84వ సంవత్సరంలో విద్య కోసం నాన్ ప్లాన్‌లో 22 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, 1985-86వ సంవత్సరంలో 58 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈనాడు 1986-87వ సం॥లో 58 కోట్లరూపాయలు మనం కేటాయించుకోవడం జరిగింది. ఈ అభివృద్ధి ఏ రాష్ట్రంలో అయినా జరిగిందా? ఆంధ్ర రాష్ట్రంలో హరిజన విద్యార్థుల, వెనుకబడిన విద్యార్థుల యొక్క కేటాయింపు పథకాలలో హాస్టళ్లకు 50 శాతం ఇస్తే మిగిలిన పర్సంటేజ్ ప్రకారం ఈ నాడు జిల్లాకు 2 లక్షల రూపాయల చొప్పున వెంటనే వీళ్ల పరిస్థితినుంచి పైకి తీసుకురావాలనే వుద్దేశ్యంతో పథకాలు చేపట్టడం జరిగింది. ఈనాడు ఎంత మందికి వుద్యోగాలు యిచ్చారు అనే విషయంమీద బడ్జెట్‌లో కేటాయింపు పెట్టలేదు. ముఖ్యంగా ఈనాడు పీరియాడికల్ రిపోర్టును తెప్పించుకోవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను. డిసెంబర్ నెలలో ఆయొక్క పై అధికారిని పంపించి మార్చిలోగా పీరియాడికల్ రిపోర్టును ప్రిన్సిపల్ సెక్రటరీ తెప్పించి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటును అందజేయవలసిన అవసరం వున్నది. పీరియాడికల్ రిపోర్టులో ఎన్ని రిజర్వేషన్లు

కేటాయింపు చేయబడింది అనే విషయం స్పష్టం అవుతూ వున్నప్పుడు ఇది తప్పకుండా చేసి దీనిని ఒక చార్జ్ ద్వారా అందరికీ తెలియజేసే విధానాన్ని ప్రవేశ పెట్టవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు 82 లక్షల జనాభాలో 11 లక్షల కటుంబాలను పైకి తీసుకురావడానికి ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి. కో ఆపరేటివ్ సొసైటీలు ప్రయత్నం చేయడం జరిగిందని ఇందులో చెప్పడం జరిగింది. 1985-86 సంవత్సరంలో దీనికి 57 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలనే వుద్దేశ్యంతో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నది. ఈనాడు డి ఆర్. డి. ఎ., ఎస్.సి. సైనాన్స్ బ్యాంకుకు మిగిలిన వాటికి కోఆర్డినేషన్ కావలసిన అవసరం వున్నది. ఇవన్నీ కోఆర్డినేట్ అయి-గ్రామానికి హెడ్స్‌గావున్న వాళ్లు ఆఫీసులకు రానక్కర లేకుండా వీళ్లే గ్రామాలకు వెళ్ళి లోన్స్ మంజూరు చేసే విషయాన్ని సవిస్తరమయిన విధానాన్ని రూపొందించవలసిన అవసరం ఎంతయినా వున్నది. కనీసం ఒక మండలిని తీసుకుంటే ఆ మండలిలో ముఖ్యంగా ప్రభుత్వం చేయవలసిన పని ఏమిటంటే ఆ మండలంలో ఎంత మంది హరిజన కుటుంబాలు వున్నాయో, ఎంత మందికి ఆధారం కల్పించదలచుకున్నామో వారిని ముందుగా గుర్తించండి. వారిని మీ దగ్గరకు రమ్మని చెప్పకుండా ఆఫీసర్లే వారిదగ్గరకు వెళ్లి అక్కడే లోన్స్ మంజూరు చేసినట్లయితే ఈ అయ్యే ఆర్థికవృద్ధికి డొంక తిరుగుడు దారి లేకుండా సక్రమంగా వాళ్ళకు అందే ఏర్పాటు చేయడానికి అవకాశం వుంటుందని ఈ కోఆర్డినేషన్‌ను ముఖ్యంగా గమనించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

12-00noon అంతేకాదు, ఈనాడు స్పెషల్ కాంపొనెంట్ ద్వారా 15 పర్సెంట్ ఖర్చు చేస్తున్నాం ఈ 15 పర్సెంట్ స్పెషల్ కాంపొనెంట్ నిధులు ఒకవేళ ఏ సమితిలోగాని, ఎవరుగాని ఖర్చు పెట్టకపోతే, అది యస్ సి. కోఆపరేటివ్ సైనాన్స్ కార్పొరేషన్‌కు తిరిగి జమచేయబడుతున్నది. ఎలాకాకుండా, స్పెషల్ కాంపొనెంట్ నిధులు సక్రమంగా వినియోగం కావాలంటే డిపార్టుమెంట్‌లో వున్న అధికారులకు కొంత అధికారం యివ్వవలసి వుంటుంది. ఒకప్పుడు ఒక్క డిస్ట్రిక్టు సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్ మాత్రమే వుండే, యివాళ డెప్యూటీ డైరెక్టర్, డిస్ట్రిక్టు సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్, జనరల్; డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్, యస్.సి, డిస్ట్రిక్టు సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్, బి సి; ఎ.యస్. డబ్ల్యూస్ వున్నారు. వీరందరిని పెట్టిన వుద్దేశం ఆయాపర్యాలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు సరిగా అమలుకావడం, నిధులు సక్రమంగా ఖర్చు కావడం కొరకు. కాని, వీరందరూ యిప్పుడు చేసే పని హాస్టెల్స్‌కు పరిమితమైనది; యీ హాస్టెల్స్ సరిగా నడుస్తున్నాయా, లేదా? అలాగే రెసిడెన్షియల్ స్కూల్స్ సక్రమంగా నడుస్తున్నాయా, లేదా? అనేది. అయితే, డెప్యూటీ డైరెక్టర్ స్థాయి, ప్రిన్సిపాల్ స్థాయి ఒకటే కావడంతో, వీరి పని హాస్టెల్స్‌కు మాత్రమే పరిమితమైపోయింది. అందుకని, నేను సూచించేదేమంటే—యీ ఎ.యస్.డబ్ల్యూలకు పని అప్పగించండి ఈనాడు సాంఘిక సంక్షేమ శాఖ నుంచి యిస్తున్న పెన్షన్స్ అనేకం వున్నాయి. వృద్ధాప్యపు పెన్షన్, కాలెంతలు,

వితంతువులు మొదలయిన వారికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పెన్షన్ స్కీమ్సు వున్నాయి. 27 లక్షలు కేటాయించారు. అయితే, యివి కాంటింజెంట్ అథారిటీ రెవిన్యూ అథారిటీస్ కు యిచ్చారు. ఆర్.డి.ఒ, కాంటింజెంట్ అథారిటీ అనడం వలన, ఎ.ఎస్.డబ్ల్యూస్ ఎంప్లిమెంట్ చేసే అవకాశం లేదు. ఇప్పుడు డిస్ట్రిక్టు ట్రెజరీ ఆఫిసర్సుకు మరిన్ని తమిది గుమాస్తాలను-స్టాఫ్‌ను-యివ్వడం రిగింది ఆరేడు మందిదాకా యిచ్చారు; వీరికి పర్సెంటేజ్ కూడా మరం యిస్తున్నారు. ఆ విధంగా కాకుండా, ఈ గుమాస్తాలను యీ ఎ.ఎస్.డబ్ల్యూ.లకు యిచ్చి, వీరికి పెర్సెంటేజ్ యివ్వవలసిన అవసరం లేదు కాబట్టి, వారి నుంచి మూడు నెలలకొకసారి పంపించే, యీ పెన్షన్ స్కీమ్సు ఎ.ఎస్.డబ్ల్యూల ద్వారా పంపించి, అమలుజరిపించే ఏర్పాటు చేసే యిందులో జాప్యానికి అవకాశం వుండని మనవి చేస్తున్నాను. అప్పుడు ఎ ఎస్ డబ్ల్యూలకు పని వుంటుంది. ఆర్.డి.ఒ చైర్మన్‌గా, ఎ.ఎస్.డబ్ల్యూ. కన్వీనర్‌గా, స్థానిక శాసన సభ్యుడు మెంబరుగా వేసి, మంజూరు చేసే అధికారం వారిచ్చి, ఇంప్లిమెంటేషన్ ఎ ఎస్.డబ్ల్యూకి యిస్తే ఎటువంటి జాప్యం లేకుండా సరిగా వుంటుంది. అట్లాగే, డెప్యూటీ డైరెక్టర్, సోషల్ వెల్ ఫేర్, డి యస్ డబ్ల్యూ వున్నారు: వీరికి, జిల్లాను రెండు పార్శంతాలుగా విభజించి, అందులో డెప్యూటీ డైరెక్టరు రిజర్వేషన్ అమలు చేసే పని అప్పగించాలి. డిశంబరు నెల వచ్చేప్పటికి ఆ జిల్లాలోని, పోతి డిపార్టుమెంటులోను రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేశారా, లేదా అన్నది పరిశీలించి, దానిపై నివేదిక డైరెక్టుగా ప్రిన్సిపాల్ సెక్రెటరీకి పంపించే విధంగా ఏర్పాటు చెయ్యాలి.అలాగే,డి.ఎస్.డబ్ల్యూ. ఎ,యస్.డబ్ల్యూలకు స్పెషల్ కాంపొనెంట్‌పై పోతి మాంసం రెప్యూచేసే అధికారం యివ్వాలి. కలెక్టర్ కాదు; కలెక్టరుకు రిపోర్టు యివ్వడమూ కాదు. డెప్యూటీ డైరెక్టర్ తనే స్వయంగా, తన అధికారంతో పోతి డిపార్టుమెంటూ ఖర్చు చేస్తున్నదా. లేదా అన్నది గమనించే ఏర్పాటు చేయాలి. అప్పుడే యీ నిధులు సక్రమంగా పంపిణీ అవుతాయని, ఖర్చు అవుతాయని మనవిచేస్తూ, ఈ అవకాశం నాకిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. సరోజ (కొక్కిలి):— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సును నేను బలపరుస్తూ వారికి అభినందనలు తెలియజేస్తున్నాను

అట్టడుగున వున్న ప్రజానీకం అభివృద్ధి చెందేవిధంగా, వారికి ప్రయోజనం కలిగించే విధంగా మనం బడ్జెట్‌ను రూపొందించుకున్నాం. వీటికి ఎక్కువ నిధులు కూడా కేటాయించాము. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, మన ముఖ్యమంత్రికారు ఆశయసిద్ధితో, బడుగువర్గాలు- హరిజన, గిరిజన సోదరులు, ఎ హిళా–శిశు రక్షణ వంటి అనేక మంచి కార్యక్రమాలు ఏర్పాటుచేసి, సమాజంలో వారికి మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయంతో యీ బడ్జెటును రూపొందించడం జరిగింది. అయితే, కొంతమంది సభ్యుల

నుండి-యీ సంక్షేమ కార్యక్రమాలకే ఎక్కువ నిధులు వినియోగిస్తున్నామని, రాష్ట్రాభివృద్ధి కొరకు ఏమీ ఎక్కువ నిధులు వినియోగించడం లేదని ఆక్షేపణ చేయడం జరిగింది. కాని, ఏ సంక్షేమంలో, ప్రజాపాలనలో ఎంతి ఒక్కరికి తినడానికి తిండి, కట్టడానికి బట్ట, వుండడానికి ఇల్లు, వుద్యోగాలు కావాలన్నదిన్న సత్యం, అనేక వృత్తుల గురించి, స్త్రీల గురించి, అట్టడుగున వుండిపున్న ప్రజానీకం గురించి పాటుపడడం మాత్రమే మన నాగరికతను సూచిస్తున్నది. ఇది వ్యర్థం అనుకోకూడదు. ఇటువంటి మహోన్నతమైన పథకాలను రూపొందించి, మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడలచుకున్న మా ముఖ్యమంత్రిగారికి, బడ్జెటు ప్రవేశపెట్టిన ఆర్థికశాఖామంత్రిగారికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

ఈ అభివృద్ధి పథకాలలో, ముఖ్యంగా వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి సంబంధించి ఏర్పాటు చేసిన వాటిలో-బి.సి. హాస్టల్స్ ఒటి ఇప్పుడు కొత్తగా 150 హాస్టెల్స్ ప్రవేశపెడుతున్నాడు ఇవి మండల హెడ్ క్వార్టర్సు లోనే పెట్టాలని ఒక తీర్మానం పెట్టుకున్నారు. నా సందేహమేమంటే-మండల హెడ్ క్వార్టర్సు అంటే-చుట్టూ అనేక కుగ్రామాలు వున్నాయి, అక్కడ హైస్కూల్సు కూడా లేవు. పక్క గ్రామాలలో, హైస్కూల్సులో ఎక్కువ మంది స్టూడెంట్సు వున్నప్పుడు, అక్కడ ఎందుకు యీ హాస్టల్స్ యివ్వకూడదు? అదేలావందంటే దూరం అన్నవారికి చోటు యివ్వకుండా దూరం వేని వారికి యిచ్చినట్లుగా వుంది. ఈ సమస్య గురించి ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

తరువాత, బి.సి.లకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. వృత్తి విద్యా శిక్షణాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిజిల్లా కేంద్రంలోను బాల బాలికలకు రెసిడెన్సియల్ స్కూల్సు ఏర్పాటు చేశారు. తద్వారా ఇతర పిల్లలతో బాటు వారు కూడా చక్కగా చదువుకుని పైకి రావడానికి అవకాశం ఏర్పడుతుంది. ఎంతో ధైర్య సాహసాలతో యీ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది మనకు ఎంతో లోటుబడ్జెటు వున్నప్పటికి. మనం యీ అతివృష్టి, అనావృష్టి వలన, రైతులకు ఉద్యోగులకు పెన్షన్స్ యివ్వడంవంటి అనేక కోట్ల రూపాయలు నష్టపోయాం, అయినప్పటికి, యీ వెల్ఫేర్ యాక్టివిటీస్‌లో మనం వెనుకంజవెయ్యలేదు. ఎంతో సాహసంతో ముందంజవేసి, గత సంవత్సరం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ఎంతో ముందుకు తీసుకుపోతున్నాము. అంతేకాదు, యీ వృద్ధాప్యపు పింఛన్లు, యీ సంవత్సరం కూడా దానికి సంబంధించి కేటాయించారు. పింఛను యిస్తున్నాం గనుక వృద్ధుల మరణాల సంఖ్య కూడా తగ్గుతుంది. అందువలన, యీ వృద్ధాప్యపు పెన్షన్లను సంబంధించి కేటాయింపు పెంచవలసిందిగా నేను సూచిస్తున్నాను. స్త్రీ, శిశు

12-10 p.m. సంక్షేమ పథకాలు ఎంతో ప్రోత్సాహకరంగా వున్నాయి. గత 30 సంవత్సరాలుగా ఈ సంక్షేమ శాఖలు పని చేసాయి. అప్పుడూ కొన్ని కోట్లే ఖర్చు పెట్టారు. అక్కడ ఏమి పని చేస్తున్నదీ ప్రజలకు తెలిసేది కాదు. అధికారులే

మధ్యనే ఉండిపోయేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కువ కష్టపడి తీసుకొని మారు మూల గ్రామాలకు కూడా అనేక పథకాలను అందజేసి అభివృద్ధి చేస్తున్నారు. పనులకు పోయే ఆడవారి పిల్లలను చూడడానికి బాలవాడిలు, కోష్టిలు ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలకు ఎంతో సహాయ సహకారాలను ఇప్పించారు. పై ఆదాయ పరిమితిని పెంచారు. కుటుంబ నియంత్రణ చేసుకోవడానికి తగిన ఆర్థిక సహాయాన్ని ఇప్పించారు. ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికి ప్రజలలో మార్పు రావాలి అధికారులు, చిత్తశుద్ధితో, కర్తవ్య శిక్షణతో పాటు పడాలి. దేశం మనకు ఏమి ఇచ్చింది అని కాకుండా మనం దేశానికి ఏమి ఇచ్చామనేది ఆలోచించి చేసినప్పుడే పెక్ ఫేర్ స్కీములు జయప్రదమవుతాయి. గిరిజనాభివృద్ధికోసము మన ముఖ్యమంత్రిగారు ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం 13 శాతం ఎక్కువ వినియోగిస్తున్నారు. ఇప్పటికీ చాలా గిరిజన ప్రాంతాలలో రోడ్స్ లేవు, వైద్యసదుపాయాలు, ఆరోగ్య సదుపాయములు లేవు ఇవన్నీ చూసి పెట్టడానికి కొంత కాలం పడుతుంది. ప్రగతి చూపించే కార్యక్రమాలు అమలు చేసుకొనే పద్ధతి చూసుకోవాలి. మన రాష్ట్రము సంక్షేమ కార్యక్రమాలకు డబ్బు ఖర్చు పెడుతున్నదని అనేకమంది సభ్యులు చెప్పారు. పరిగతితో ముందుకు నడవాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాము.

శ్రీ బి. హనుమంతు (పాలేరు):—అధ్యక్షా, మేము ఎన్నికై క్రొత్తగా ఈ శాసన సభకు వచ్చిన సభ్యులం. మాకు కొంత ఎక్కువ అవకాశం యివ్వాలని కోరుతున్నాను. 1984-85 లో 18 కోట్లు ఇళ్ల స్థలాలకు కేటాయించామని చెప్పారు. 16 కోట్ల ఖర్చుతో 3 లక్షల 40 వేల మందికి ఇళ్ల స్థలాలు యిచ్చినట్లు చెప్పారు. ఏ జిల్లాకు ఎంత సహాయం అందచేసిందీ లెక్కలు నేకట్టే బాగుండేది. మా నియోజకవర్గాలలోని మండల వారీగా లెక్కలు యిస్తే మేము కొంత వెరిఫై చేయడానికి వీలు అవుతుంది. జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశాలలో కలెక్టరును అడిగితే జవాబు రావడం లేదు. తగిన సమాచారం యివ్వాలని కోరుతున్నాను. లోగడ ప్రభుత్వ కాలాలలో రాజకీయాలకు లోనై కొంత మందికి ఇచ్చి, కొంత మందికి యివ్వకుండా రెండు మూరాలుగా నడిపించిన పరిస్థితి వుంది. తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ పక్షాల విచక్షణ లేకుండా అన్ని వర్గాలవారికి ఇళ్ల స్థలాలిచ్చి న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను. లోగడ ప్రభుత్వ కాలాలలో జరిగిన అవకతవకలను సరిదిద్ది పేదవారికి ఇళ్ల స్థలాలు అందేట్లు చూడాలని కోరుతున్నాను. విద్యా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసినపుడు పిల్లలు ఎక్కువగా స్కూల్స్‌కి వచ్చేవారు కాని ఇప్పుడు పిల్లల సంఖ్య తగ్గిపోయింది. ఎవరో అవకతవకలు చేశారని, దోపిడీ వర్గాలు తిన్నారని ఈ పథకమును ఆపు చేశారు. మధ్యాహ్న భోజన సదుపాయం కొనసాగిస్తే వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు ఎక్కువ సౌకర్యం కలుగుతుంది. కాబట్టి దీనిని పునరుద్ధరించాలని కోరుతున్నాను. స్కూలు పిల్లలకు దుస్తులకోసం రు. 100 లు యిస్తున్నారు. కాని

వారికిచ్చే దుస్తులు రు. 30, 40 ల కంచె ఖరీదు చేసుకు. నీటిలో తడిపేటప్పటికి యిచ్చిన పిల్లలకు సరిపోక ఉపయోగపడడంలేదు. 15 రోజులలో చిరిగి పోతున్నాయి. పర్యవేక్షణకి చాల డబ్బు ఖర్చు అవుతోంది. పిల్లలకు కొంత కాలమైనా ఉపయోగపడ్డం లేదు. కాబట్టి పిల్లలకు గా పోయే పద్ధతిలో కుట్టించుకొనే పద్ధతి ఏర్పాటు చేయాలి ట్యూషన్ ఫీజు క్రింద యిచ్చే రు. 50/లను రు. 100/లు చేసి వారు చదువుకొనే స్కూల్స్‌లోని ఉపాధ్యాయులచేతనే పాఠాలు చెప్పించే ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు యిచ్చే 150 రూపాయల స్టయిపెండ్‌ని రు. 200/లు చేయాలి. వృద్ధాప్యపు పింఛనులు మూడు రకాలుగా యిస్తున్నారు ఎవరికి అందుతున్నదో, ఎవరికి అందడం లేదో తెలియడం లేదు. పన్నులు, పట్వారీలు పోవడంతో గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చింది. కాని వారు పైరవీకారులుగా తయారై రు. 100/లు యిస్తే జీవితాంతం పింఛను వస్తుందని చెప్పి కాంట్రాక్ట్ చేయిస్తున్నారు. అర్హత గలవారికి అందడం లేదు, కొన్ని గ్రామాలలోని వారికి అందుతున్నాయి. కొన్ని గ్రామాలవారికి అందడం లేదు. అట్లా కాకుండా అర్హత గలవారందరికి న్యాయంగా అందే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ కూలీల విషయంలోను అదే జరుగుతోంది: వితంతులకు అట్లాగే జరుగుతోంది స్థానిక శాసన సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారు రికమెండ్ చేసిన వారికి ఈ పెన్షన్స్ యిచ్చే పద్ధతి ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయ కార్మికులు పనులు చేస్తూ ఏదైనా దెబ్బ తిన్నప్పుడు గిత కార్మికులకు అందచేసినట్లుగానే వైద్య సహాయం వంటివి అందచేయాలి. ఏదైనా నష్టపరిహారాన్ని యివ్వాలి. చిన్న తనము నుంచీ 70 ఏళ్ల వచ్చే వరకు భూమిని నమ్ముకొని పనిచేస్తున్నారు అనేక రకాల బాధలకు గురవుతున్నారు. అందువల్ల వీరికి కూడా తగిన సహాయాన్ని అందచేయడానికి

12-20 p.m. ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. గిరిజనులు ఉత్పత్తి చేసే అనేక వస్తువులకు, జీడిపప్పు, తేనే, జిగురు మొదలయిన వాటికి కార్పొరేషన్ సరయిన ధర ఇవ్వడంలేదు. వారికి చేసే సహాయములో అనేక మోసాలు చేస్తున్నారు. వేలి ముద్రలు వేయించుకుని మోసాలు చేస్తున్నారు అటువంటి వారికి న్యాయం కలుగచేయాలని కోరుతూ వెలువుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఈరన్న (అలూరు):— అధ్యక్షా, ఈ డిమాండును హరిజన శాసన సభ్యుడిగా నేను వ్యతిరేకిస్తూ ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. పోయిన సంవత్సరం బాండెడ్ లేబర్ కు కోటి రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం దానిని తగ్గించి 50 లక్షలు చేశారు. బాండెడ్ లేబర్ హరిజనులలోనే ఎక్కువమంది వుంటారు. కనుక వారికి న్యాయం కలుగచేయాలంటే కేటాయించిన మొత్తాన్ని పెంచాలని కోరుతున్నాను. ఎన్.ఆర్.ఇ.పి. క్రింద, ఐ.ఆర్.డి.పి. క్రింద కేరళ ప్రభుత్వం వారికి పక్కా ఇండ్లు ఉచితంగా నిర్మిస్తున్నది. మన రాష్ట్రంలో కడుతున్న ఇండ్లు అధ్వాన్నంగా వున్నాయి. సెంట్రల్ ఫండ్ను 4 వేలు లోనుగా, 2 వేలు గ్రాంట్‌గా చూపిస్తున్నారు. ఇండ్లు

కట్టే విషయంలో కేరళలో అమలు చేస్తున్న పద్ధతిని అనుసరిస్తే హరిజనులకు న్యాయం చేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను. మూడవ తేదీ జస్టిస్ జీవన్ రెడ్డిగారు ఒక బ్రహ్మాండమైన జడ్జిమెంటు ఇచ్చారు. మన రాష్ట్రములో వున్న 20 లక్షల సర్ప్లస్ ల్యాండును తక్షణం పంచాలనిచెప్పారు. సర్ప్లస్ ల్యాండును పంచడంలో చాలా అవకతవకలు జరిగాయి. బినామి పేర్లతో భూస్వాములు భూములను స్వాహా చేస్తున్నారు వాటిని ముఖ్యంగా పరిశీలించి ఆ జడ్జిమెంటును అమలు చేయాలని కోరుతున్నాను మన రాష్ట్రంలో 60 లక్షల ఎంతో చర్మాలు దొరుకుతున్నాయి కాని వాటిని మన రాష్ట్రం నుండి తీసుకువెళ్ళి మహారాష్ట్రలో బూట్లు తయారుచేస్తున్నారు. మనం మాత్రం కాన్పూరు నుండి తెచ్చుకుంటున్నాము. పోలీసులకు, సిగరేణి కాలనీస్‌లో పనిచేసేవారికి మన రాష్ట్రంలో దొరికే చర్మంతోనే బూట్లు చెప్పులు కట్టిస్తే మనకే రెండు కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం వుంది. కనుక చర్మ పరిశ్రమను అభివృద్ధిచేయటానికి ప్రతి జిల్లాలోనూ ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక, మన రాష్ట్రంలో 4 లక్షల 60 వేల బోగస్ సర్టిఫికెట్లు వున్నాయి. 1983 ఎన్నికలలో నాపై ఒక బెస్తా కులానికి చెందిన వ్యక్తి గెలుపొందాడు. అప్పుడు నేను సర్వే చేశాను ఎన్నో బోగస్ సర్టిఫికెట్స్ ఇవ్వబడినాయి. కన్వర్టెడ్ క్రిస్టియన్స్ హరిజనులు ఎలా అవుతారు అధ్యక్ష, బోగస్ సర్టిఫికెట్స్ పొందిన వారిలో ఐ ఏ ఎస్. ఆఫీసర్లు కూడా వున్నారు. విశాఖపట్టణం కలెక్టరుగా పనిచేసిన ప్రసాద్‌గారు వెంకటాస్వామయ్య ఐ.ఏ ఎస్., చంద్రశేఖర్ ఐ ఏ.ఎస్. ఆంధ్రా బ్యాంక్ చైర్మన్ (శ్రీ ఎమ్. వి రత్నం, ఇండియా సిండికేట్ బ్యాంకు అధికారులు రైల్వేలో పనిచేసేవారిలో చాలామంది బోగస్ సర్టిఫికెట్సు తీసుకున్నవారు వున్నారు. కొండకాపు, కొండరెడ్డి, తెలగ, జంబు మొదలయిన సర్టిఫికెట్సు పొందినవారు వున్నారు. 1976 సెన్సస్‌లో మొత్తం కులాలు క్లియర్‌కట్‌గా తెలిపారు. బోగస్ సర్టిఫికెట్సుపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 1983 నుండి 1041 మానభంగాలు జరిగాయి. వాటిని అరికట్టటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీలో అంటరానితనము ఎక్కువగా వుంది. హరిజనులను హోటళ్ళలోనికి రానివ్వరు. కొన్నిచోట్ల ద్విగ్లాసు నీరు తీసుకోనివ్వరు. ఇటువంటివాటిని కూడా నిర్మూలించాలి. జూను 15వ తేదీ నుండి మధ్యాహ్న భోజనాన్ని రద్దుచేశారు. అందువల్ల కొంతమంది విద్యార్థులు చదువు మానేశారు. హోటల్సులో సప్లయర్స్‌గా కొంతమంది బ్రతుకుతున్నారు. కనుక హరిజన పిల్లలకు చదువు రావాలంటే మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. 12-30 p.m. రెండు రూపాయలకిలో బియ్యం అఱ్ఱంతలు లేకుండా యిస్తే బాగుంటుంది. ఆరు వేల యిన్కం అనే నిబంధన లేకుండా చేస్తే బాగుంటుంది. తమిళనాడులో బియ్యం పండింగరు. అక్కడ వారు రు. 1-97 పైసలకు కిలో యిస్తున్నారు. ఇక్కడ ఆరు వేల యిన్కం అనే నిబంధన పెట్టడం వల్ల ఎలిమెంటరీస్కూలంటి చిన్న

వారికి ఆ ఐయ్యం లభించడం లేదు. 12 పేలయిస్కాం అని పెడితే బాగుంటుంది అని మనవి చేస్తున్నాను. హరిజనులకు ఉపయోగపడే విధంగా కార్డ్స్ లేవు. మీ బడ్జెటుకు ఒక నామకరణం చేస్తాను. మంత్రిణిగారు అన్ని జిల్లాలు టూరు చేయరు. శ్రీ కాకుళం, వైజాగ్, యీ రెండు జిల్లాలకే ఫ్లయిట్ లో పోయి ఫ్లయిట్ లో వస్తారు....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. పరితిభా భారతి —అధ్యక్షా, ఎప్పుడు చూచినా యీ పర్సనల్ కిటిసిజం ఏమిటి ? వేరే మినిస్టరు పోరా ? పీవియస్ ప్రభుత్వాలలో మినిస్టర్సు వెళ్ళ లేదా ?

శ్రీ మసాల ఈరన్న :—మా జిల్లాలో టూర్ చేయలేదు

శ్రీమతి కె. పరితిభా భారతి :—మంత్రిగా అన్ని జిల్లాలకు వెడుతున్నాను ఫ్లయిట్ లో పోతారు, ఫ్లయిట్ లో వస్తారంటే, పీవియస్ మినిస్టర్సు పోలేదా? ఈ పర్సనల్ కిటిసిజం ఏమిటి ? ఈ పరితిభా భారతే వుందా ?

శ్రీ టి. సీతారాం .—డిమాండ్లుగురించి మాట్లాడాలి. పర్సనల్ కిటిసిజానికి వెడితే బాగుండదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—మంత్రిగా యీ రాష్ట్రములో బాధ్యతాయుత పరిస్థితులలో పని చేస్తున్నప్పుడు మీరు యీ విధంగా వ్యవహరించాలంటే పర్సనల్ కిటిసిజం అవుతుందా ?

శ్రీమతి కె. పరితిభా భారతి :—రాజశేఖర రెడ్డి గారు, మిమ్ములను కిటిసైజ్ చేస్తే వూరుకుంటారా ? ఫ్లయిట్ లో పోయి ఫ్లయిట్ లో వస్తారంటే, మీరు తిరుగ లేదా ? ఒక పరితిభా భారతే ఫ్లయిట్ లో తిరుగుతున్నదా? వారు మినిస్టర్సుగా వుండి ఎన్నిసార్లు ఫ్లయిట్ లో తిరిగారో మేము ఎన్నిసార్లు ఫ్లయిట్ లో తిరిగామో ఒకసారి చెకప్ చేయించండి.

డాక్టరు వై.ఎస్. రాజశేఖర రెడ్డి :—ఒకసారి ఒక పబ్లిక్ ఆఫీసులో వున్నప్పుడు వారి ఖచ్చితమైనటువంటి ప్రవర్తన పబ్లిక్ యొక్క క్రిటిసిజముతో పబ్లిక్ ఐ, లో చూశబడుతుందనేది ఆలోచించాలి. ఫ్లయిట్ లో తిరగడం తప్పా ఒప్పా అనేది వేరే విషయము. మెంబరుగారు మాట్లాడుతున్నప్పుడు మంత్రిగారు అలా లేచి మాట్లాడడం అసభ్యకరమని మనవి చేస్తున్నాను

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం :—సభ్యత గురించి మాకు చెప్పవలసిన అవసరం లేదు. వారు చెబితే తెలుసుకోవాలనే పరిస్థితిలో కెొజిరీ బెంచెస్ లో ఎవరూ లేరు

శ్రీ మసాల ఈరన్న :—పోతే ఎన్. ఆర్. ఇ. పి. క్రింద 15 పర్సంటు బడ్జెటు హరిజనులకు ఖర్చు చేసే విధానము జిల్లా అధికారులకు తెలిసేటట్లు

చేయ వలి. హరిజనులకు ఇండు . సి లు మి లా కాస్ వారికి ప్రయోజనం చేయటం జరుగుతున్నది. వారిజనులకే నిర్మాణంగా వినియోగపడ ట్లు చేయాలి జిల్లాకు రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ఇవ్వాలి. మెడిక్, శ్రీకాకుళం అంతపురం యీ మూడు చోట్ల ఇచ్చారు. జిల్లా ప్లేస్ ఇవ్వలేదు. ఏ ప్రయోజనం లేకపోవడం వుండే జిల్లాల్లో స్త్రీల కోరకు పురుషులకు ఇవ్వాలి. ఆఖరుకు దీనిని x x x x బడ్జెటు అని ప్రారంభిస్తాను.

శ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు) :—అధ్యక్షా, పాడేరు గిరిజన, దుర్గ ప్రాంతాల సంక్షేమం కోరకు వ్యవస్థ ఏర్పాటు చేసిన యీ డిపార్టుమెంటును బలపరుస్తున్నాను. ముఖ్యంగా యీ బడ్జెటులో ఏజెన్సీ ఏరియాల్లో 1985-86 సంవత్సరానికి 54 కోట్ల 68 లక్షల 58 వేల రూపాయలను కేటాయించడం జరిగింది అంటే గాకుండా 1984-85 వ సంవత్సరంలో గిరిజన.....

శ్రీ ఎం. రాంనాగేశ్వర రెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. గౌరవ సభ్యులు యిందాక డిమాండ్ మీద మాట్లాడుతూ ఆఖరున యీ బడ్జెటును గురించి చెబుతూ x x x x బడ్జెటు అన్నారు. ఈ సభలో అట్లా మాట్లాడటం అంత సమంజసమైనది కాదు, మీరు దానిని గమనించాలి.

Chairman :—Yes, I expunge from the records.

శ్రీ టి. సీతారాం :—మీరు ఎక్స్‌పంజ్ చేస్తే అంతేనండీ. కాని యిక ముందు అలాంటివి మాట్లాడకుండా వుంటే బాగుంటుంది.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—దేనిచేత కారణాలు చెప్పండి ఎక్స్‌పంజ్ చేయడానికి ?

శ్రీ కె. చిట్టినాయుడు :—21 లక్షల 76 వేల మంది గిరిజనులు వున్నారు 1984-85 వ సంవత్సరములో ప్రత్యేకించి ఒక ఇంజనీరింగు విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అది గిరిజన ప్రాంతాల సంక్షేమం కోరకు, కమ్యూనికేషన్సు, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను పెంచడానికి రు. 23.5 కోట్ల వ్యయముతో ఒక నిర్మాణాత్మక కార్యక్రమాన్ని రూపొందించింది. ఇంజనీరింగు విభాగము వచ్చిన తరువాత గిరిజనులు నివసించే మారుమూల ప్రాంతాల్లో రోడ్స్, చెక్‌డామ్స్ ఏర్పాటు చేయడానికి వీలు ఏర్పడింది. ముఖ్యంగా గిరిజనుల కోరకు పెట్టిన బడ్జెటు గత సంవత్సరము కంటే యీ సంవత్సరము బాగా వుంది. పట్టు పరిశ్రమ కోరకు ఏజన్సీ ప్రాంతాలలో సుమారు 1100 ఎకరాలను సాగులోకి తీసుకురావడం జరిగింది. ఎకరాకు ప్రతి గిరిజన రైతుకు 75 పర్సంటు వరకు సబ్సిడీ యివ్వడం జరుగుతోంది. దానివల్ల గిరిజనులు బాగుపడుతున్నారు. ఈ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నాను. మా గిరిజన ప్రాంతములో గిరిజన సహకార సంస్థ వుంది. గిరిజనులు పండించే పంటలు — కాయ,

x x x x Expunged as ordered by the Chair.

చింతపండు, అడ్డాకులు – వారు అడవుల్లోకి పోయినప్పుడు ప్రమాదం వర్షడితే తగిన సహకారం వుండడం లేదు దాని కోరకు ఏదైనా అవకాశం కల్పించాలని
12-40 p.m. కోరుతున్నాను మా గిరిజన ప్రాంతంలో ఆయిల్ సీడు ఎండుతుంది. అంచేత మా ప్రాంతంలో ఒక ఆయిల్ ఫ్యాక్టరీ పెడితే అక్కడున్న గిరిజనులు బాగు పడడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. మా ప్రాంతంలో వెదురు విస్తారంగా పండుతుంది. అది కూడా కాంట్రాక్టర్సు తీసుకొని వచ్చి రాజమండ్రి వేపరు మిల్లుకు ఇస్తున్నారు. అక్కడ ఏదో లేబరు పనిచేస్తున్నారు కాని చదువు కున్నవారికి అవకాశం లేదు కనుక అక్కడ ఒక మినీ పేపరు మిల్లు ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. మా గిరిజన ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ శాఖల లో ను 80 పర్సంటు గిరిజనులకు కేటాయించాలని కోరుతున్నాను.

మా గిరిజన ప్రాంతంలో డాక్టర్సు సరిగా లేరు. అదేవిధంగా నర్సులు మొదలైన పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. వాటికి గిరిజనులను నియమించి తరువాత ట్రెయినింగు ఇచ్చే అవకాశం కలుగజేయాలని మనవిచేస్తున్నాను. 1983వ సంవత్సరంలో తెలుగు దేశం ప్రభుత్వం వచ్చినతరువాత భారత దేశంలో మొట్టమొదటిసారిగా గిరిజనులకు రు. 2 కోట్ల 50 లక్షల వ్యయంతో రెసిడెన్షియల్ కళాశాల పెట్టడం జరిగింది. 1985-86లో గిరిజన ప్రాంతంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల ఎంతోమంది గిరిజనులు చదువుకొని పైకి రావడానికి అవకాశం ఉంది. ఈ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొంటున్నదని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నా అభివందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. జైపాల్ (పెరకాల):— అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని రాష్ట్రంలోని హరిజనులకు ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించినా వారి అభివృద్ధి కార్యక్రమాలలో వారు ఏ మేరకు బాగుపడడాలో ఆ మేరకు బాగుపడడం లేదు, దానికి కారణం చిత్తశుద్ధిగల కమిటెడ్ ఆఫీసర్సు లేకపోవడం, అధికారంలో ఉన్న పార్టివారు వారి అభివృద్ధి కార్యక్రమాలకు స్కీమ్సు పెట్టి అమలు చేయలేక పోవడమేనని మనవి చేస్తున్నాను. హరిజన కాలనీలకు 1984-85వ సంవత్సరంలో రు. 18 1/2 కోట్లు ఎలాట్ చేస్తే 1985-86లో రు. 12 కోట్లు మాత్రమే ఎలాట్ చేసారు. ఈ సంవత్సరం అయినా రు. 18 కోట్లు ఎలాట్ చేస్తారనుకుంటే రు. 17 కోట్లు మాత్రమే ఎలాట్ చేసారు. ఈనాడు హరిజనులకు రు. 4 వేలు, రు. 6 వేలు స్కీముతో ఇళ్ళు కట్టించడం జరుగుతున్నది. హరిజనులు ఇచ్చే ప్లాను ప్రకారం ఇళ్ళు కడితే బాగుంటుంది. కొంత మంది భూమి ఉన్నవారు, బర్రె, ఎద్దు ఉన్న వారు ఎకామడేషను లేక ఉంచుకునే పరిస్థితి లేకుండా పోతున్నది. అందుచేత ఆబెనిఫీషరీస్ ప్లాను ప్రకారం–కొంత

డబ్బు పడినా వాడు పెట్టుబడిని కట్టించుకునేదానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను. కొన్ని గ్రామాలలో ఇంతవరకు హౌసు సైట్సు ఇవ్వలేదు. అక్కడ ప్రభుత్వ భూములు లేవు. భూస్వాములు తమ భూములు ఇవ్వడానికి సిద్ధపడడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఒక క్లాసు పెట్టి ఏ ఎకరాలు ఎన్నా తక్కువ ఉన్నా, ఎక్కువ ఉన్నా వారికి ఏదైన కంపెన్సేషను ఇచ్చి తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ప్రాజక్టులు కట్టి కెనాల్సు పోవడానికి లాండు ఎక్వయిర్ చేసేప్పుడు భూస్వాములు కోర్టుకు పోకుండా గవర్నమెంటు ఒక ఆర్డరు ఇష్యూ చేసింది. ఆదేవిధంగా కోర్టుకు పోకుండా, స్టే ఆర్డరు తీసుకొని రాకుండా ఉండుటకు అధికారులకు అధికారం ఇవ్వాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో వివిధ డిపార్టుమెంటులలో రిజర్వేషన్సు సక్రమంగా అమలు కావడం లేదు. నేను ఒక జి. ఒ. గురించి మనవిచేస్తాను. 1984-85వ సంవత్సరంలో హరిజనులకు ఇంజనీరింగు కాలేజీలలో 616 సీట్సు రిజర్వేషను ఉంటే 298 మందికి మాత్రమే ఇచ్చారు. బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషను సెక్రటరీగారు 114, 115 నెంబర్లుతో జి. ఒ. ఇష్యూచేసి ఎంట్రెన్సు పరీక్షలో పాస్ అయినవారికి మాత్రమే ఎడ్మిషను ఇవ్వాలని చెప్పారు. దానివల్ల దాదాపు 318 మందికి అడ్మిషన్సు ఇవ్వలేదు. ఆ కోర్సులో అడ్మిషను పొందడానికి బేస్ ఇంటర్మీడియట్ ఎగ్జామినేషనే కాని ఎంట్రెన్సు ఎగ్జామినేషను కాదని మనవిచేస్తున్నాను. దానికి కూడా ఒక యాక్టు ఉంది. ఇంటర్మీడియట్ ఎగ్జామినేషనే బేస్ కాని లెజిస్లేచరు చేసిన రూల్సు కాని సబ్ ఆఫీసు చేసిన రూల్సు కాని ఫైనల్ కాదని యాక్టు ఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఆలోచించి వారి సీట్సు వారికి ఇచ్చి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.

ఎట్రాసిటీస్ గురించి మనవిచేస్తాను. ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పదిరకుప్పంలో, కారంచేడులోను హరిజనులపై జరిగిన ఎట్రాసిటీస్ గురించి గౌరవనీయులైన సభ్యులందరికీ తెలిసినదే. దానికి సంబంధించినవారు ఇంతవరకు శిక్షించబడలేదని తెలుస్తున్నది. కనుక ప్రభుత్వం హరిజనులపై ఎట్రాసిటీస్ జరుగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

హరిజన కాలనీలకు కరెంటు విషయానికి వస్తే ఆ ఊరు అంతా ఉంటుంది కాని ఆ వాడకు ఇవ్వడం లేదు. ఆ హరిజనవాడను నెగ్లెక్టు చేస్తున్నారు. అందుచేత ఆవిధంగా జరుగకుండా చూడాలని మనవిచేస్తున్నాను.

దొంగ సర్టిఫికేట్సుతో హరిజనులకు వచ్చే కోటాను ఇతరులు కాజేయడం జరుగుతున్నది. ఈ రాష్ట్రంలో కాని దేశంలో కాని లంచగొండితనాన్ని అరికట్టడంలో మేము వ్యతిరేకులం కాదు. ఇచ్చట ఒక వాస్తవాన్ని గమనించ

వలసిన అవసర ఉన్నది. ఈ రాష్ట్రంలో ఎస్.బి వారు ఎక్కువగా హరిజనుల మీద దాడులు చేయడం జరుగుతున్నది. ఈ రాష్ట్రంలో ఇద్దరు జిల్లా పరిషత్ చైర్మన్‌లను ఎస్.బి.లో ఎన్‌కౌంటర్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఒక్క హరిజన మహిళ కూడా ఎక్కువ ఆదాయపన్ను కట్టే స్థాయిలో లేరు. వారిని ఎందుకు పట్టుకొనడం లేదు అని ప్రశ్నిస్తే రాజకీయంగా, పరోక్షంగా మేనేజ్ చేసుకొని బైట పడుతున్నారు. ఈ రకంగా హరిజనులను హరాస్ చేయడం మంచిది కాదు. ఈ ప్రభుత్వానికి హరిజనులు, గిరిజనులు కూడా ఓటు చేసారు. అందుకే వారి అభిమానాన్ని, విశ్వాసాన్ని చూరగొనవలసిన అవసరం ఉంది.

ఈ రాష్ట్రంలో మహిళలకు ఒక విశ్వవిద్యాలయాన్ని, వేరే కాలేజీలు పెట్టారు. అదేవిధంగా హరిజనులకు కూడా ప్రత్యేకంగా కాలేజీలను, ఒక విశ్వ విద్యాలయాన్ని పెట్టి వారిని కూడా కాంపిటేటివ్ ఎగ్జామినేషన్సుకు అర్హత కలుగ జేసే అవకాశం కలు చేసే బాగుంటుంది. వీరి అభివృద్ధికి కొంచెము లాండు ఇచ్చి స్పి. ఐ. వె ల్ ప్రత్యేస్తున్నారు. కూపర్ వైజగు ప్లాను ఇస్తే ఆ పాపికి రు. 80,55 వేలు ఇస్తూన్నారు. దానితో ఆ సివిల్ వెల్ పూర్తి కావడం లేదు. దానికి రు. 50,00 వేలు అయ్యే అవకాశం ఉంది. కనుక దానిని రు. 80,00 వేలకు పెంచాలని మనవిచేస్తున్నాను. అలాగ చేస్తే వారు వ్యవసాయం చేసుకొని బాగుపడే అవకాశం ఉందని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి అభినందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఇ సీతారామమ్మ (కూచినపూడి) :— అధ్యక్షా, గిరిజన శాఖా మాత్యులు, శిశు సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన పద్దులను నేను బలపరుస్తున్నాను. ఈనాడు ఈ నాలుగు దేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేబట్టింది. కిలో రెండు గుగాపాయల బియ్యం పథకం, ఎదితర సంక్షేమ కార్యక్రమాలను చేబట్టడం జరిగింది కిలో రెండు రూపాయల బియ్యం పథకం గురించి చెబితే మన సోదరులు ఒక మాట చెబుతున్నారు చెప్పిందే చెబుతున్నారు, గ్రామ ఫోను రికార్డులాగ ఆ టున్నాగు. ఏ రాష్ట్రంలో చేయని ఈ పథకాన్ని మన రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని సంతోషించకుండా గ్రామఫోను రికార్డులాగ చెబుతున్నారని అపోహన చేస్తున్నారు. అది మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు రు. 40 లు పెన్షను ఇవ్వడం జరుగుతున్నది. ఈ సందర్భంలో నేను ప్రభుత్వానికి ఒక విషయం మనవిచేస్తాను. గర్భిణీ స్త్రీలకు 8,9 మాసాలలోను, డెలివరీ అయిన తరువాత ఒక నెల మాత్రమే పెన్షను ఇవ్వడం జరుగుతున్నది. ఈ గర్భిణీ స్త్రీలకు 8,9 మాసాలలోను డెలివరీ అయిన తరువాత మూడు మాసాలవరకు 100 రూపాయలు చొప్పున పెన్షను ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ధర్మారావుగారు ఒక విషయం చెప్పారు గర్భిణీ స్త్రీలకు పెన్షను ఇస్తున్నాగు కాని మండల్ అధికారులు జిల్లా మెడికల్

ఆఫీసర్లతో సంతకం చేయించుకురావాలని పెట్టారు-ఇచ్చే రు.40 లు ఆ తిరిగే ఖర్చులకే అయిపోతున్నది అన్నారు. నేను కూడా వస్తుకుంటున్నాను. మండల్‌లో ఉన్న అధికారుల సంతకం చేయించుకోండి. మండల్‌లా కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యవేక్షణ పెట్టాక, మాండలిక విధానం అమలు పరుచుకుని, ఇవ్వడున్న పద్ధతి మారిస్తే వారికి అనవసరపు ఖర్చులు కాకుండా ఉంటాయని మనవి చేస్తున్నాను. వితంతు పెన్షన్ విషయంలో, ఎగ్రికల్చర్ లేబర్ పెన్షన్ విషయంలో కూడా నెలకు రు. 80 ఇస్తున్నారు. అది చాలదు. కనీసం రు. 100 అయినా పెంచాలని కోరుతున్నాను. విడో పెన్షన్ చాలా శోచనీయమైన విషయం. మొన్న విధవ పెన్షన్ అని కూడా అన్నారు. చీరలు, రవికలు అని ఒక పవిత్రమైన నిషయాన్ని ఈ శాసన సభలో కొందరు సభ్యులు అక్రమంగా మాట్లాడారు అట్లా మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను. భర్త లేనివారు అని వ్యవహరించాలని కోరుతున్నాను. డి.ఆర్.డి.ఏ. ద్వారా కుటీర పరిశ్రమలు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ :—ఆధ్యక్షా, స్త్రీసంక్షేమ మంత్రి ప్రతిభా భారతి గారు, గిరిజన సంక్షేమ మంత్రి రామారావుగారు ఇచ్చిన ముందు పీఠికలతో నందమూరి తారకరామారావుగారు పరిపేశపెట్టిన ఈ బడ్జెటు సంక్షోభంలో నడి సాంఘిక సంక్షోభ బడ్జెటుగా ఉన్నది తప్ప సంక్షేమ బడ్జెటుగా ఏమాత్రం లేదు. మంత్రుల మాటలు విన్నాం—చేతలు మా తర్వాత మన్నా అని బడ్జెటులో కేటాయింపులు తెలుపుతున్నాయి. ఈసాడు రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిందంటే—నిజంగా దళిత వర్గాలవారు, పేదలు అనేక ఆశలు పెంచుకుని, మీ మీద నమ్మకంతో, అశతో వోట్లు వేసి శాసన సభకు పంపడం జరిగింది. మీరు ఇక్కడ ఇచ్చిన బడ్జెటు బుక్కులో 110 పేజీలు ఉన్నాయన్న మాటే గానీ, మీరు చేసిన కేటాయింపులు వాస్తవంగా పాతవే యథాతథంగా ఉన్నాయి, కొన్ని తగ్గించారు కూడా. వృద్ధాప్యపు పెన్షన్లకు గత సంవత్సరం కంటే తగ్గించడం జరిగింది. ప్రభుత్వం ఏమనుకుంటోంది—వృద్ధులు తగ్గిపోతున్నారని అనుకుంటోందా? వృద్ధుల పెన్షను కేటాయింపు తగ్గించి పెంచాలని కోరుతున్నాను, అలాగే ఎస్.సి, ఎస్.టి, బి.సి.,లకు చేసిన కేటాయింపుల్లో తగ్గించినవాటిని పెంచారేగాని తగ్గించే ఆలోచనకు పోవద్దని కోరుతున్నాను. ఎస్.సి. ఎస్.టి. బి.సి. హాస్టల్సు పందల దొడ్లులాగా ఉన్నాయి. హాస్టల్సుకు సొంత భవనాలు కట్టి ఆ సమస్య పరిష్కారం చేయాలి. ఎస్.సి, కార్పొరేషను ద్వారా అనేకమంది జిల్లాలో బావులు తవ్విస్తున్నారు—ఆ బావుల పని పూర్తికాలేదు. త్వరలో పూర్తి చేయించాలి: కొన్ని బకాయిలు ఎస్.సి. రైతులకు ఇవ్వాలి. హౌసు కమిటీ వెళ్లినప్పుడు వారు ఒక మెమోరాండం కూడా ఇచ్చారు. డబ్బు ఇవ్వవలసిన రైతులకు వెంటనే డబ్బు చెల్లించాలని కోరుతున్నాను. లిడ్‌క్యాప్‌లో ఎక్కువ శాతం మంది హరిజనులు పనిచేస్తున్నారు. ఇందులో చాలా అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి దానిని బాగు చేయాలి. గ్రామోదయ పథకంలో

నిరుద్యోగ యువకులకు అవకాశం ఇవ్వాలి. హరిజనులు, గిరిజనులు, అందులో ఎక్కడా కనిపించడం లేదు. బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాలు, భవనాలు విషయంలో – కొన్ని చోట్ల రెండు మూడంతస్తుల భవనాలు ఉన్న వారికి భవనాలు కేటాయించారు, ఇళ్లు లేని వారి మాత్రమే ఇళ్లు ఇచ్చేట్లు చూడాలి హరిజనుకు ఇంత శాతం అని ఉండేలా చెట్టాలి. వర్ణాంతర వివాహాలు చేసుకునే వారు ఏమి కులం ఏమి చెప్పాలి? ఏ ఆఫీసుకు పోయినా మీ కులం ఏమిటి అని అడుగుతున్నారు. వారికి ప్రత్యేకమైన కేటాయింపులు ఉండాలి. వారిని ప్రోత్సహించే విధంగా వారికి ఇళ్లు కేటాయించడం, ఉద్యోగాలలో అవకాశం ఇవ్వాలి. స్త్రీ సంక్షేమం విషయంలో – మనకు ఓట్లు వేసిన వారిలో మొదటి కంటే స్త్రీలే ఎక్కువ. ఈ స్త్రీలకు కేటాయించిన నిధుల బుక్కులో తొమ్మిది పేజీలు మాత్రమే ఉన్నాయి. ఈ తొమ్మిది పేజీలలో ఇంత జనాభా ఉన్న స్త్రీలకు సరిపోయే పథకాలు ఏమి ఇవ్వగలరు! గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పేరుతో పుట్నాలు బెల్లం ఇస్తున్నారు. దీనితో సమస్య తీరదు. వారికి ఉచితంగా చీర, జాకెట్ ఇచ్చే ప్రయత్నం చేయాలి. ఐ.టి.డి.ఏ. ద్వారా చాలా మంచి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. సమర్థవంతమైన అధికారులు ఉన్నారు. దానిని హృదయపూర్వకంగా శ్లాఘిస్తున్నాను. అదిలాబాదు జిల్లాలో ఐ.టి.డి.ఏ. ప్రాజక్టు ఆఫీసర్ సమర్థవంతంగా పనిచేస్తున్నా వారిని ఎందుకు బదిలీ చేశారు? మంచిగా పనిచేయడమే తప్పా? మంచిగా పని చేసే వారిని మార్చడం మంచిది కాదు. గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేయవలసిన అవసరం ఉంది. వ్యవసాయం అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది, చేస్తున్న ఖర్చు వారికి ఉపయోగపడే విధంగా, గిరిజనుకు రక్షణ కలిగించే విధంగా మాటలలో కాకుండా చేతలతో నిధులు పెంచి, వారి అభివృద్ధికి దోహదపడాలి వృద్ధాప్యపు పెన్షన్లు ఒక ముఠలివాడు చస్తే ఇంకొకరికి ఇస్తాను అంటున్నారు. అది సరైన పద్ధతి కాదు. వారికి టాప్ ప్రయారిటీ ఇచ్చి, ఎలిజిబిలిటీ ఉన్న అందరికి ఇవ్వాలి అందరి దరఖాస్తులు తొందరగా పరిష్కారం చేయాలి.

1-00 p. m.

డా. జి. కుతూహలమ్మ (వేపంజెరి):–అధ్యక్షా, నిన్నటి నుంచి మన రాష్ట్ర బడ్జెటులో వెనుకబడిన తరగతులవారికి, స్త్రీలు, బాలలు సంక్షేమానికి సంబంధించిన కేటాయింపులు గురించి చర్చించుకుంటున్నాము. కాసీ మన దృష్టికి కొన్ని విషయాలు తీసుకొని రావాలనుకుంటున్నాను. ఈ వెనుకబడిన తరగతుల వారి గురించి చర్చించుకున్నప్పుడు సభలో సభ్యుల సంఖ్య తక్కువగా ఉంది. అల్లాగే మీనాడు కూడా తక్కువగా ఉన్నట్లు తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం యేమిటంటే యీ సభలో మూడు గడియారాలు పెట్టినారు అవి మా కాంగ్రెసు వారికి ఉపయోగంగా లేవు అందువల్ల అవి తమకు కుడి ప్రక్కన, ఎడమ ప్రక్కన రెండు గోడ గడియారాలు తెలుగు అంకెలతో ఉన్నవి యేర్పాటు చేయాలని కోరుచున్నాను. లేకపోతే ఆ ప్లేటు రిప్లక్షన్ వల్ల క్లైము సరిగా తెలియడం లేదు. తమరు యీ రెండూ చేయాలని కోరుతున్నాను. మన సాంఘిక

సంక్షేమ, మరియు ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నేను బలపరచడం లేదు, కాని ఈ లోటు బడ్జెటును ధైర్యంగా యీ సభలో పెట్టినందుకు అభినందిస్తున్నాను. దీనికి కొన్ని సూచనలు చేస్తాను. దీనిని గురించి మనతోటి శాసన సభ్యులు మాట్లాడినారు కనుక యీ అమూల్యమైన సమయాన్ని వృధా చేయదలచుకోలేదు. తర్వాత విద్యార్థుల యొక్క స్కాలర్‌షిప్స్ కాని వ్యవసాయ కూలీలకు యిచ్చే పెన్షన్ యిపన్నీ కూడా పెంచాలని కోరడం జరిగింది. కాని యిది యెట్లా ఉందంటే పాత చీరకే గతిలేనప్పుడు పట్టుచీర తెచ్చేది యెట్లా అన్నట్లుగా యిది ఉంది. మనకు ఉన్న బడ్జెటు ప్రకారం అమలు చేస్తే సరిపోతుంది. మనము యెవరికి ఎంత కేటాయిస్తున్నామో ఆ డబ్బు వారికి అందేటట్లు చేస్తే బాగుంటుంది. ఈ వృద్ధాప్యపు పెన్షన్ ఒక్కొక్క జిల్లాలో 2,000 మందికి యిస్తున్నారు. ఒక్కొక్క నియోజక వర్గంలోనే వారు 2,000 మంది దాకా ఉంటారు. జిల్లాకు 2 000 మందిదాకా వృద్ధాప్యపు పెన్షన్స్ యిస్తున్నారంటే అది మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్టి యిస్తున్నారు కాని యీ వృద్ధాప్యపు పెన్షన్ క్రొత్తవారికి రావాలంటే ఆ వృద్ధాప్యపు పెన్షన్ యివ్వబడే వారు చనిపోయినప్పుడు కాని యీ క్రొత్త వృద్ధాప్యపు పెన్షన్‌ను యాడ్ చేయడం లేదు ఈ వృద్ధాప్యపు పెన్షన్‌ను చాలను లోరే ఒకటం మాదిరిగా ఉంది. స్త్రీ సంక్షేమమని యిచ్చినారు ఈ మధ్యనే విజయవాడలో వారు రక్షణ కావాలని రక్షణశాఖకు పోతే అక్కడ వారిని జుట్టు గొరిగి పంపించినారని వారు చెబుతున్నారు. ఈ క్రొత్త ప్రభుత్వంలో పాత జుట్టును పోగొట్టుకొని మరల కొత్తజుట్టును పెంచుకుంటే బాగుంటుందని యీ క్రొత్త జుట్టు కోసం యీ పనిని చేపట్టినట్లుగా కనపడుతోంది. కనుక యిది స్త్రీ సంక్షేమము కాదు. ఇక స్త్రీలలో మానసిక పునరావాసం కల్పించేదానికి శిశు సంక్షేమ కేంద్రం సెంటర్స్‌ను పెడుతున్నాగు ఇవి క్రిందటి సంవత్సరం 188 సెంటర్స్ యిచ్చినారు. ఈ సంవత్సరం కూడా అవే ఉన్నాయని క్రొత్తగా యేమీ యివ్వలేదని, వాటిని 880 వరకు వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇంకొక విషయం యేమిటంటే ట్రైబల్ వెల్ఫేర్‌కు 1985–86 లో రూ. 56 కోట్లు యిచ్చి ఉన్నారు. ఈ సంవత్సరం రూ. 54 కోట్లు యిచ్చినారు. దీనిని కూడా పెంచాలని కోరుతున్నాను. ట్రైబల్ ఏరియాలో వైద్య సౌకర్యం కొరకు ట్రయినింగ్ పొందిన 100 మంది డాక్టర్లను తీసుకుంటామని చెప్పినారు. అదికూడా అమలు జరిగేటట్లు చూడాలి. మరియు తెలుగు క్రాంతి పథం అని పెట్టినారు. దానిని హరిజనులు, గిరిజనులు ఉండే ప్రాంతంలో పూర్తి సబ్సిడీ పథకంతో అమలు చేయాలని కోరుతున్నాను.

* శ్రీ దుక్కు, లబుడూ బరికీ (కృంగవరపు కోట) :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదన లను సంపూర్ణంగా ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. గత 35 సంవత్సరముల నుంచి హరిజనులు, గిరిజనులు, బడుగు వర్గాలవారి యొక్క

స్థితిగతులు యెక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లు ఏమాత్రం మార్పు లేకుండా అట్లాగే వున్నాయి. వారి అభివృద్ధి ఏమీ జరగలేదు. అక్కడ ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన తర్వాత మన అన్నగారు ఎన్. టి రామారావు గారు ముఖ్యమంత్రిగారు హరిజనులు, గిరిజనుల, బడుగువర్గాలవాగు ఉండే ప్రాంతాలలో ప్రత్యేకంగా పర్యటించి వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వారి జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను పూర్ణంగా అమలుజరపడానికిగాను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వారికి కేటాయించబడిన ఆర్థిక సహాయాన్ని ఇతర సహకారములను పూర్తిగా అందజేయడానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గాను, తదితర్ శాఖ కార్యదర్శులను మెంబర్స్‌గాను ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించడం హర్షించదగిన విషయమని నేను మనవి చేస్తున్నాను. రూ. 7 50 కోట్ల ఖర్చుతో గిరిజనాభివృద్ధికి గాను ఒక పథకాన్ని రూపొందించి తద్వారా వారికి వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వారిపై శ్రద్ధచూపి వారిపై ప్రత్యేకమైన అవకాశం యిచ్చినందుకు చాలా సంతోషం ఈ విధంగా రేపటి వారి భాగు వారికి తెలియని గిరిజనులు మారుమూల ప్రాంతాలలో ఉండి రెక్క అడితే కాని డొక్క ఆడని గిరిజనులు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటూ వివిధ సహాయ సహకారాలు పొందుతూ అన్నగారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం యొక్క కృషివల్లనే యిప్పుడిప్పుడే వారి యొక్క జీవనాన్ని మెరుగుపరచుకుంటున్నారు. ఈ తరుణంలో మంత్రిగారిని కోరేదేమిటంటే గిరిజనులు యీవిధంగా అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ముందుకు వచ్చిన గిరిజనులకు ఆ ప్రాంతంలో లభ్యమయ్యే ముడి సరుకులు అక్కడనే వారే వాడుకోవడానికి అక్కడనే వారి నిరుద్యోగ సమస్యను తీర్చడానికి ఆయా ముడిసరుకులను ఉపయోగించే పరిశ్రమలను స్థాపించాలని, ఆ గిరిజన ప్రాంతంలో పని చేసే ఉద్యోగులకు అక్కడ నివసించడానికి సరియైన గృహవసతులు లేని కారణంగా వారు అచ్చట ఉండలేక తక్కువ కాలం పని చేసి వెళ్ళిపోవడం వల్ల అక్కడ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడే పరిస్థితి కలుగుతున్నది. అందువల్ల అక్కడ ఉన్న గిరిజనులకు యీ చిన్న తరహా పారిశ్రామిక సంస్థలలో శిక్షణ యిచ్చి ఆ పరిశ్రమలలో వీరికి పని చేయడానికి ప్రాధాన్యం యిచ్చి యీ మాండలిక రాజ్యాంగ పరిపాలన విధానంలో వారికి జీవన భృతి కల్పించాలని కోరుతూ మీరు వీరికి అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ వెలువు తీసుకుంటున్నాను.

1-10 p.m. (శ్రీ) జె. చిత్తరంజన్‌దాసు (కల్వకుర్తి):—అధ్యక్షా, బడ్జెట్ పై మాట్లాడే ముందు రాష్ట్రంలో సగం కి పైగా ఉన్నటువంటి బి సి. క్లాస్‌కు సంబంధించి మాట్లాడవలసిన అవసరం ఉంది. బి సి. క్లాసు వారికి అనేక సంవత్సరాల నుంచి అన్యాయం జరుగుతున్నది. ఇప్పుడున్నటువంటి రిజర్వేషన్ను వలన అట్టడుగన వర్గాల వారికి లాభము చేకూరడం లేదు. బి. సి క్లాసులో ఉన్న వారే లాభము పడుతున్నారు. గత ప్రభుత్వము (శ్రీ) మురళీధర రావు ఐ. ఏ. ఎస్. ఆఫీసరు

అధ్యక్షతన బి. సి. కాను వాం గురించి ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేసి ది. కాని యింతవరకు మురళీధర్ రావు కమీషను రిపోర్టు రికమెండేషన్స్ ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఎందుకు ఇంప్లిమెంట్ చేయడంలేదో నాకు అర్థము కావడం లేదు. కమీషను రిపోర్టు ప్రకారం బి. సి. క్లాసు వారికి ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. ప్రమోషన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అందుకనే ఈ రిపోర్టు ఇంప్లిమెంట్ చేయకుండా లేదేమోనని నాకు తోస్తున్నది దానిని దురుద్దేశ్యముతోనే బయటకు తీసుకొని రావడము లేదు. ఈ సర్వేలు ముగిసే లోపుగా ఆ రిపోర్టును తప్పనిసరిగా ఇంప్లిమెంట్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను రాష్ట్రములో 50 పర్సంటు జనాభా ఉన్నటువంటి బి. సి. క్లాసు వారికి కేటాయింపులు మాత్రం పిచ్చిమిచ్చినట్లు 45 కోట్ల రూపాయలు యిచ్చింది. బి. సి. క్లాసు వారికి 25 రిజర్వేషను ఇస్తున్నారు. 50 పర్సంటు జనాభా వున్నటువంటి బి. సి. క్లాసు వారికి యిస్తున్నటువంటి 25 పర్సంటు రిజర్వేషను సరిగా అమలు కావడం లేదని నేను మనవి చేస్తున్నాను. అందులో 5 పర్సంటు కూడా సరిగా అమలు కావడం లేదు 10 పర్సంటు రిజర్వేషను విషయములో బాగా ఉన్న కులాలు ఉన్నవారు అనుభవిస్తున్నారు. దీనిని పరిశీలించవలసిన అవసరం ఉంది దీని వలన బి. సి. క్లాసులో ఉన్న కులాల వారే బాగుపడుతున్నారు. ఇందులో అట్టడుగున ఉన్నటువంటి కులాలు వారి రిజర్వేషన్స్ వలన బాగుపడడం లేదు. వారి పట్ల ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. బోగస్ సర్టిఫికెట్స్ బాగా తయారు అవుతున్నవి. బి. సి. సర్టిఫికెట్స్ సరైనవి కావా అవునా అనే విషయములో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయండి. ఇంజనీరింగు, మెడికల్ కాలేజీలలో బోగస్ సర్టిఫికెట్స్‌తో జాయిన్ అయిన తరువాత వారి మీద మూడు నాలుగు సంవత్సరాల తరువాత కేసు పెడితే వారు కోర్టుకు పోయి స్టే తెచ్చుకుంటున్నారు. ఈలోగా వారి స్టడీస్ పూర్తి అయిపోతున్నది. అట్లా కాకుండా ఈ బోగస్ సర్టిఫికెట్స్ వెరిఫికేషను విషయము రెండు నెలలలో వెరిఫై పూర్తి అయ్యేటట్లు ఆలోచన చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. బి.సి. క్లాసు వారికి వార్షిక ఆదాయ పరిమితి 12,000 రూపాయలున్నవారికి ఫెసిలిటీస్ లభిస్తున్నాయి. అట్లా కాకుండా ఈ వార్షిక ఆదాయ పరిమితిని 15,000 రూపాయలకు పెంచాలని కోరుతున్నాను. హాస్టల్సు విషయం చూసినట్లయితే బి.సి యస్.సి. యస్.టి హాస్టల్సు చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉంటున్నాయి. ఇవి వ్యాపార సంస్థలుగా తయారు అవుతున్నవి. ప్రభుత్వం ఇచ్చే డబ్బు సరిగా సద్వినియోగం కావడం లేదు. ఈ హాస్టల్సు సరిగా మెయిన్ టెయిన్ కావడం లేదు 60 మంది పిల్లలు ఉంటే 100 మంది పిల్లలు హాజరు అయినట్లు వార్డెన్ హాజరు చూపించుతాడు. వార్డెన్ నుంచి పై అధికారి వరకు లంచాలు తీసుకునే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి మంత్రిగారివి హాస్టల్సు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని కోరుతున్నాను. ఈ హాస్టల్సులో పిల్లలు చదువులు సరిగా సాగడము లేదు. పాలు పర్సంటేజి కూడా బాగా లేదు. హాజరు

తీసుకునే విషయములో వార్డెన్, హెడ్‌మాస్టరు కలిసి ఎటెండెన్సు తీసుకోవాలి. పేరెంటు కమిటీలు ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. వార్డెన్ తప్పు చేస్తే ఇమిడియేట్‌గా ఆ వార్డెన్ మీద ఏక్షను తీసుకుంటే గాని సరియైన న్యాయం జరగదని మనవి చేస్తున్నాను.

(మిస్టర్ డిప్యూటీ స్పీకరు ఇన్ ది చైర్)

స్కాలర్‌షిప్స్ విషయం ఆలోచించినట్లయితే గత సంవత్సరము ఒక లక్షా 45 వేల మంది విద్యార్థులు అప్లయి చేస్తే 95,000 మంది విద్యార్థులకే స్కాలర్‌షిప్స్ యిచ్చారు. మొత్తం అప్లయి చేసిన వారందరికి స్కాలర్‌షిప్స్ యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. యస్. యస్. సి. చదివే విద్యార్థికి బోర్డింగు చార్జెస్ క్రింద 100 రూపాయలు యిస్తున్నారు. బోర్డింగు చార్జెస్ పెంచాలని కోరుతున్నాను. మార్జినల్ మనీ విషయం ఆలోచించినట్లయితే 5లి లక్షల కుటుంబాలు ఉంటే 40 లక్షల కుటుంబాలకు మార్జినల్ మనీ యిస్తామన్నారు. గత 12 సంవత్సరాలుగా చూసినట్లయితే యిప్పటివరకు నాలుగు లక్షల కుటుంబాలకే అందజేశారు, యింకా సుమారు 40 లక్షల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా యిచ్చినట్లయితే యింకా 100 సంవత్సరాలైనా ఈ 40 లక్షల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయలేరు. కాబట్టి మీరు ఒక ప్లాను పెట్టుకుని కనీసం రివ పంచవర్ష ప్రణాళికాంతములోగా పూర్తి అయ్యేటట్లు చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. డిస్ట్రిక్ట్ బి సి కార్పొరేషన్సు ఏర్పాటు చేశారు. యస్ సి కార్పొరేషన్సులో జిల్లాలలో చూసినట్లయితే స్టాఫ్ ఉంది. కాని జిల్లా బి సి కార్పొరేషన్లలో స్టాఫ్ లేదు. మార్జినల్ మనీ ఎవరు యిస్తారో వెళ్లిన వారికి తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మామూలు మనిషి బోయి మార్జినల్ మనీ ఎక్కడ తీసుకోవాలో ఆయనకు తెలియడం లేదు. కాబట్టి డిస్ట్రిక్ట్సులలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును నియమించండి. మండలికి ఒక ఫీల్డు ఆఫీసరును నియమించండి. చాలా ఇనిస్టిట్యూషన్సులో హరిజనులకు, యస్ టి, బి సి పోస్టులు ఫిలప్ కానట్లుగా నేను భావిస్తున్నాను. విశాఖపట్టణం స్టీల్ ప్లాంటులో, యస్ టి డి సి ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ, మొదలైన వాటిలో వీరికి సరియైన ప్రాతినిధ్యము లేదు. సాంకేతికమైన క్వాలిఫికేషన్సు లేనప్పుడు వీరికి 10 ఏండ్లు ముందు నుంచే వీరికి ట్రైనింగు యిచ్చి వీరికి సరియైన ప్రాతినిధ్యము యివ్వాలని కోరుతున్నాను. మైనింగు కార్పొరేషను, ఫైనాన్స్ కార్పొరేషను, మార్క్‌ఫెడ్‌లలో వీరికి సరియైన షేర్స్ లేక వీరికి ప్రాతినిధ్యం యివ్వడం లేదు. ఊరికే గొర్రెలు, బర్రెలు పెంపకము కార్యక్రమాలు పెద్ద యెత్తున మీరు చేసినందువలన వీరికి ఉపయోగం లేదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే ప్రారంభించిన ప్రభుత్వ సంస్థలైనటువంటి ఏ పి స్కూటర్సు కంపెనీ, నిపాన్ ఏజెన్సీస్, లలో వీరికి పర్సంటేజీ కల్పించాలి. అందరికి సమానమైన వాక్కు కల్పించలేదని నేను మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను. ప్రభుత్వం వీరి సోషియల్ ఎకానమీ గురించి 80 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి

సర్వే చేయించారు. వీరికి కార్పొరేషన్ లోన్స్ యిచ్చాలనే ఉద్దేశంతో సర్వే చేయబడింది. ఆ రిపోర్టు ప్రకారం ఈ బలహీన వర్గాలను పైకి తెచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. బి సి క్లాసు వారి విషయములో కూడా సర్వే జరిగింది. యింకా రెండు డిస్ట్రిక్టుల్ని తీసుకోవలసిన మిగతా అన్ని డిస్ట్రిక్టులలో ఒక లక్ష చొప్పున లోన్స్ ఉన్నాయి. వారి గురించి మొదటి లక్ష రూపాయలు మాత్రమే కేటాయించారు. గుంటూరులో 16 లక్షల రూపాయలు యిచ్చారు. ఈ మూడు లక్షలతో వీరి సంక్షేమానికి ప్రభుత్వము ఏమి చేయగలుగుతుందో నాకు 1-20 p. m అర్థము కావడం లేదు. హాస్టల్స్ కట్టడానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం డానికి సెంట్రల్ ఫండ్స్ వున్నాయి. ఈ ఫండ్స్ కొరకు మీరు అప్లికేషన్స్ పెట్టారో లేదో తెలియదు. దానిని ప్రయత్నించాలని కోరుతున్నాను.

కోయర్ ఇండస్ట్రీ - ఉభయ గోదావరి జిల్లాలో కొబ్బరి చెట్లు కేరళలో కంటే ఎక్కువగా వున్నాయి, కనుక ఆ పరిశ్రమకు ఇతోధిక ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. సెంట్రల్ ఫండ్స్ తెప్పించి దానికి ఒక బోర్డు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. బలహీన వర్గాలవాళ్ళు ఇందులో ఈ పరిశ్రమలో ఇన్వాల్వుచేస్తే మంచి రేటు వస్తుంది, పరిశ్రమ అభివృద్ధిలోకి వస్తుంది.

హైకాస్ట్ సీఫిష్ పరిశ్రమను స్థాపించి బలహీనవర్గాలను ఎగ్జిక్యూట్ చేసే అవకాశము కల్పించాలని కోరుతున్నాను.

ఊల్ పరిశ్రమలో 1/8 వ పంకు మాత్రమే ఊల్ ఉపయోగించబడుతున్నది. పంజాబు, కర్నాటకలో ఊల్ బోర్డు వుంది. ఇక్కడ కూడా ఊల్ బోర్డును ఏర్పాటుచేసి సెంట్ పర్సెంట్ ఊల్‌ని వుపయోగించాలని ఇందుకు గాను కేంద్రీయ యొక్క ఫండ్సును కూడా సద్వినియోగము చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మీట్ మార్కెట్‌వల్ల మధ్యవర్తులు బొంబాయికి తీసుకొని పోయి లాభాలు లక్షలు గడిస్తున్నారు, దీనికి కార్పొరేషన్ ఒకటి ఏర్పాటు చేయాలి.

లెదర్ టెక్నాలజీని ప్రత్యేకంగా పాలిటెక్నిక్స్‌లోను, ఐ.టి.ఐ.లలోను ఏర్పాటుచేసి, బలహీనవర్గాలను వాటి మూలంగా ఆదుకోవాలని మనవి చేస్తున్నాను.

ల్యాండ్ సీలింగువై ప్రభుత్వానికి నిజంగా సదుద్దేశముంటే, లక్షల కేసులు కోర్టులలో పెండింగులో వున్నాయి. వాటిని త్వరలో పరిష్కరించుటకు గాను ప్రత్యేకమైన కోర్టులు ఏర్పాటుచేసి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలెనని మనవి చేస్తున్నాను.

గీత కార్మికులు గీత గీసే చెట్లకు, శిస్తు చెల్లించడం సమంజసము. కాని గీత గీయని చెట్లకు కూడా శిస్తు చెల్లించవలసి వస్తున్నది. ఇది కేవలం అన్యాయమని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గములో ఈ విధంగా శిస్తు అన్నిటికి

చెల్లిస్తున్నారు. దీనిపై దృష్టిని కేంద్రీకరించి, ఎన్ని దెబ్బలు గిత గీస్తే చాటికి మాత్రమే టాక్స్ వేసేటట్లు చూడాలని కోరుతున్నాను.

ట్రయిబల్ వెల్ఫేర్ విషయంలో గత అనేక సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు ట్రయిబల్స్ కు ఖర్చు చేస్తూ వస్తున్నారు. ఈ క్యాంగా కమిషనర్ ఆఫీసర్లు లేనందువల్ల గిరిజనాభివృద్ధి క్రమంగా క్షీణిస్తూ లేదు 31 మార్చి వచ్చే టప్పటికి టార్గెట్లు ఎంతమో చూసుకొని దాన్ని కంప్లీట్ చేయాలి కాబట్టి కంప్లీట్ కావాలని చెప్పి పూర్తి చేస్తున్నారు. ఈ రాష్ట్రములో వేదరికం ఎంత శాతం దారిద్ర్య రేఖనుండి పైకి వచ్చారో చూడాలి. కమిషనర్ ఆఫీసర్లు కావాలి. ఫాలోఅప్ యాక్షన్ లేదు. ఎంత డబ్బు ప్రభుత్వము ఇస్తున్నది? ఎంత ఖర్చు అవుతున్నది? దారిద్ర్యరేఖనుండి ఎందరు పైకి వచ్చారు? డబ్బు సరిగ్గా యూజ్ అవుతున్నదా? దీనిపై రిపోర్టు తెప్పించవలెనని కోరుతున్నాను. ఇంటీరియర్ ఏరియాలో వున్న ట్రయిబల్ రూట్లను మెరుగుపరచవలసిన అవసరం ఎంతయినా వుంది. కొన్ని చోట్ల చాలా అధ్వాన్నమైన స్థితిలో వున్నాయి రూట్లు అటువంటి చోట్లకు కమిషనర్ ఆఫీసర్లను వేయగా చాలా మంది ఉద్యోగస్థులను డాక్టర్లను అక్కడ వేసినప్పటికి అక్కడ వుండలేక వారు వస్తున్నారు దానికి కారణం అక్కడ తగిన సౌకర్యాలు లేకపోవడమే. ముఖ్యంగా అక్కడ పని చేసే వారికి ప్రత్యేకమైన సౌకర్యాలు అంటే వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు ఆరోగ్య వసతులు కల్పించాలి. అప్పుడే ట్రయిబల్స్ పైకి రావడానికి వీలు ఏర్పడుతుంది.

మా తాలూకాలోను, ఖమ్మం జిల్లాలోను అవేర్ అనే సంస్థ మంచి పని చేస్తున్నది, ఇది స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థ కలుగజేసే లోను సౌకర్యాలు ప్రభుత్వము కూడా కలుగజేయడం లేదు ఇంటీరియర్ ఏరియాలో ఈ సంస్థ చక్కగా పనిచేస్తున్నది. ఈ సంస్థ తాను యిచ్చిన డబ్బు సద్వినియోగం అయ్యేటట్లు ఒక ఫాలోఆప్ యాక్షన్ పెట్టుకొని చూస్తున్నది. ఇటువంటి ఫాలోఆప్ యాక్షన్ ప్రభుత్వములో వుండాలని కోరుతున్నాను.

ఎట్రాసిటీస్ హరిజనులు, గిరిజనులపై పెరిగిపోతున్నవి. ఈ ప్రభుత్వము అవినీతి అక్రమాలపై ఏవిధంగానయితే గత ప్రభుత్వముపై చేశారో, అటువంటి ఆరోపణలు ఈ ప్రభుత్వముపై చేసే అవకాశాలు కల్పిస్తున్నారు. హరిజనులు గిరిజనులపై దౌర్జన్యాలు ప్రస్తుతం పెరిగిపోతున్నాయి. మీరు చేశారు మేమూ చేస్తున్నామనే అని మీరు చెప్పే పరిస్థితి వస్తున్నది. ఈ ప్రభుత్వము పోయినా, మరొక ప్రభుత్వము వచ్చినా హరిజనులు, గిరిజనులపై జరుగుతున్న అక్రమాలను అన్యాయాలను, పూర్తిగా అరికట్టడానికి మంచి పథకాలు రూపొందించాలి ఇపుడు శాసన సభలో దురదృష్టకరమైన విషయం ఏమిటంటే—మా ఉద్దేశాలను చెప్పడానికి ముఖ్యమంత్రి గారు లేరిపుడు.

మురళీధరరావు కమీషన్ రిపోర్టును సభ్యులకు త్వరలో అందచేయాలని కోరుతున్నాను.

వుమెన్ వెల్ ఫేర్ పై 80 శాతం రిజర్వేషన్ అయితే చేస్తున్నారా లేదా అనేది తెలియదు. దీనిని అమలు చేయాలని కోరుతున్నాను. హోండ్రికాప్టు స్త్రీలకు ప్రిఫరెన్స్ యిచ్చి వుమెన్ వెల్ ఫేర్ డిపార్టుమెంటులోకి తీసుకోవలెనని కోరుతున్నాను.

చిన్న పిల్లలకు పచ్చ బట్టలు వేసి రాజకీయ రంగును వారికి ప్రాయవద్దని కోరుతున్నాను

ఎట్రాసిటీస్ పై ప్రత్యేకమైన శ్రద్ధ, ప్రత్యేక మైన కోర్టులు వుండాలి. కోర్టులలో అనేకమైన పెండెన్సీ కేసులున్నాయి. వేరే వారి తరపున వకీలు కోర్టుకు వెళ్ళే పరిస్థితిలేదు. వారికి ప్రత్యేకంగా ఉచిత న్యాయ సలహా ఇచ్చుటకుగాను ఒక పబ్లిక్ ప్రాసిక్యూటరును ఏర్పాటు చేయాలి. వారికి న్యాయం జరిగే ఏర్పాట్లు చేయాలి.

అకృత్యాలు ఎన్ని జరిగినా సాధ్యమయినంతవరకు అవి ఇకమీదట పదిరి కుప్పం, కారంచేడులాగా జరగకుండా చూడాలి. కారంచేడు సంఘటనలో చనిపోయిన వారి విషయంలో సాత్వనము చెప్పడానికి ముదుకు రాలేదు, ఇది మన రాష్ట్రములోనే కాదు దేశంలోనే వుంది బలహీనవర్గాలకు న్యాయం చేస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి కె ప్రతిభా భారతి:— అధ్యక్షా, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు 1-30 p. m.
సంబంధించి ఈ రాష్ట్రంలో స్త్రీ నిలయాలు ఒక నాలుగు, సేవా సదనాలు ఒక ఆరు, వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు ఏడు, స్త్రీ సంక్షేమ విభాగాలు 46 ఉన్నాయి. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి ఈ ప్రభుత్వము తీసుకునే చర్యలు కానివ్వండి లేకపోతే ఎంత శ్రద్ధ తీసుకుంటున్నదో గౌరవ సభ్యులకు ప్రత్యేకంగా నేను చెప్పనక్కరలేదు. అందరికి తెలుసు. అంతేకాకుండా ఈ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రానికి సంబంధించి గత సంవత్సరము 1985-86 లో 45 కేంద్రాలు మంజూరు చేయడం జరిగింది. అందులో 10 కేంద్రాలు మెడ్యూల్డు ట్రైబ్సుకి, 18 కేంద్రాలు మెడ్యూల్డు కాస్టుకి మిగిలినటు వంటి 28 కేంద్రాలు అదర్ కాస్టుకి ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఇంకొక 28 కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా వర్కింగు వుమెన్సు హాస్టల్స్ మన రాష్ట్రంలో 16 ఉన్నాయి. ఈ సంవత్సరం మూడు వర్కింగు వుమెన్సు హాస్టల్స్ను కొత్తగా చేస్తున్నాము. వ్యవసాయ కూలీల పిలలకు ప్రొద్దెక్కుట దగ్గర పని చేసేటటువంటి స్త్రీల పిల్లలకు మిగిలినటు వంటి వారికి మొబైలు క్రెషిస్ చాలా ఉపయోగకరం అయినవి. అందుకే గత సంవత్సరం ఈ క్రెషిస్ ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం 16 సెంటర్సు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఈ మొబైల్ క్రెషిస్ 80 వరకు ఇస్తూ ఉన్నాము. అదే విధంగా ఇప్పుడు శిశు సదనాలు 74 ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఈ సంవత్సరం అదనంగా 5 సదనాలు ప్రారంభిస్తున్నామని గౌరవ

సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను అంటే వాకు డా కాలేజీకి వెళ్ళేవారి కోరిక రాష్ట్రంలో మొత్తం 5 పదనాలు వున్నాయి. ఈ సంవత్సరం అదనం ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాము. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం మూడు కేంద్రాలు ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలియజేయడానికి కలదు. మనము చేస్తున్నాను. జిల్లా వృత్తి విశిక్షణ కేంద్రాలు ఈ సంవత్సరం మూడు కేంద్రాలు ప్రారంభించేందుకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగింది. దానికి మూడు లక్షల 75 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. భవన సముదాయము నిర్మాణాలు కోసము డైరెక్టరేటుకి సంబంధించి నటువంటి కాంప్లెక్సు కన్‌స్ట్రక్షన్ చేయాలి అనే ఉద్దేశంతో 10 లక్షల రూపాయలు ప్రతిపాదనలు ప్రభుత్వం మంజూరు చేసింది, ఈ సంవత్సరం కన్‌స్ట్రక్షన్ వారంభిస్తామని తెలియజేస్తున్నారు. ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టులకు సంబంధించి రాష్ట్రంలో 89 ఐ.సి.డి.ఎస్. సెంటర్సు ఉన్నాయి. ఇవి కాకుండా ఈ సంవత్సరం పది సెంటర్సుని ఏర్పాటు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది అందులో 80 సెంటర్సు సెంట్రల్ గవర్నమెంటు ఎసిస్టెన్సులో, మిగిలినవి స్టేటు గవర్నమెంటు బేర్ చేస్తూ ఉన్నది. ఇప్పుడు ఏర్పాటు చేసి నటువంటి పది సెంటర్సు సెంట్రల్ గవర్నమెంటు ఎసిస్టెన్సుతో అని తెలియజేస్తున్నాను ఈ వుమెన్ కార్పొరేషనులో గత సంవత్సరం వరకు కూడా మార్జిన్ మనీ కి సంబంధించి ఎమౌంటు కొంత తక్కువగా ఉంటూ ఉండేది. మార్జిన్ మనీ క్రింద గత సంవత్సరం 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 50 లక్షల రూపాయలు ఎలాట్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను గత సంవత్సరం 1985-86 లో వుమెన్ వెల్ఫేర్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైయినింగు సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది తద్వారా 50 లక్షల రూపాయలు గత సంవత్సరం మంజూరు చేయడం జరిగింది ఈ సంవత్సరం కూడా 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఉన్నాము. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క సెంటరు ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి కలదని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా దీపికా షో రూమ్ అని హైదరాబాదులో అమీర్ పేటలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది మిగిలిన జిల్లాలనుంచి ఎవరైనా మహిళా మండలికి సంబంధించిన వారు గాని, లేదా పోతే కార్పొరేషను వారు గాని, డి.ఆర్.డి.ఏ ద్వారా ఎంపాయిమెంటు పొందిన వారు ఎవరైనా ఏదైనా ప్రోడక్టు తయారు చేసి ఇక్కడ ఇచ్చినట్లయితే మేము పర్చేజి చేయడం జరుగుతుంది తద్వారా మార్కెటింగు కల్పించే ఉద్దేశం ఉంది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పి ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు సంబంధించి 7, 8 నెలలలోను, డెలివరీ అయిన తరువాత ఒక నెల, సహాయం చేయడం జరుగుతూ ఉంది. 50 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతూ ఉంది. దీనిలో గౌరవ సభ్యులకు అనుమానాలు కూడా ఉన్నాయి సర్టిఫికెట్లు తాసీల్దారు ఇవ్వడం జరుగుతుంది అని లేకపోతే మెడికల్ ఆఫీసర్సు ఇవ్వడం జరుగుతుంది అని ఆదేశంగా అయినట్లయితే ఈ కార్యక్రమాలు సక్రమంగా జరగవు అని వెల్లడి చేశారు. కాని ఇది సత్య దూరము అధ్యక్షా, కేవలం

ఎ.ఎన్ ఎం.ని ఐడెంటిఫై చేయమని కోరడం మాత్రం ఎరిగి ది మిగిలిన వారెవరి దగ్గరనుంచి సర్టిఫికేట్స్ తీసుకురమ్మని కోరలేదు అని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా వికలాంగుల సంక్షేమం కోరకు 1985 ఫిబ్రవరి 1 వ తేదీన ఒక డైరెక్టరేటు ఏర్పాటు చేయడం ఎరిగింది. ఈ వికలాంగుల సంక్షేమం కోరకు ఉద్దేశించిన టువంటి పథకాలు సమర్థంగా అమలు జరిపేందుకు ఈ డైరెక్టరేటు ఏర్పాటు చేశామని చెప్పి గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో మొత్తం 17 నగరాలు ఉన్నాయి ఈ సంవత్సరం అదనంగా ఒక ఐదు హాస్టల్స్ మంజూరు చేయడం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఉచిత భోజన వసతి పరుపాయకుతోబాటు బట్టలు కూడా ఉచితముగా ఇవ్వడం జరుగుతుంది ఏరికి వంద రూపాయలు బట్టలకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. భోజనము కోరకు 85 రూపాయలు ఖర్చు పెడుతూ ఉన్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను, అంతేకాకుండా హాస్టల్సులో ఉండేటటువంటి బాలికలకు హోమ్సులో ఉండేటటు వంటి పురుషులకు హాస్టల్సులో ఉండేటటువంటి బాలికలకు హోమ్సులో ఉండేటటు వంటి వారికి తల నూనెకు కానివ్వండి సబ్బులకు కానివ్వండి స్త్రీలకు అయితే 15 రూపాయలు పురుషులకు అయితే 8 రూపాయలు వెచ్చిస్తున్నాము. ఈ సంవత్సరం ఉపకార వేతనాలు ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు 25 రూపాయలు నెలకు ఇవ్వడం జరుగుతూ ఉంది. ఆరవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు 35 రూపాయలు ఇవ్వడం జరుగుతూ ఉంది అందుకోరకు 15 లక్షల రూపాయలు కేటాయించామని కూడా నేను తెలియజేస్తున్నాను. ఆర్థిక సహాయము అందిస్తూ ఉన్నాము. తలిదండ్రుల ఆదాయం ఆరు వేల రూపాయలకు మించకుండా ఆదాయం ఉన్నట్లయితే వారు నిరుద్యోగులుగా ఉన్నట్లయితే మూడు వేల రూపాయలు వారికి ఇవ్వడం జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమం కోరకు 60 లక్షల రూపాయలు మంజూరు చేశాము. అదే విధంగా అన్ ఎంప్లాయిమెంటు ఎలవెన్సు మంజూరు చేయడం ఎరిగింది. వారికి నెలకు 30 రూపాయలు ఉండేది. అది 1-1-1985 వ తేదీనుంచి 50 రూపాయలకు పెంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్తి ఆధులు రెండు కాళ్లు చేతులు లేనటువంటి వారుమూగ వారు చెవిటి వారు అటువంటి వారికి ఎంప్లాయిమెంటులో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే ఈ స్కీము ద్వారా ఇవ్వడం జరుగుతుంది. 50 రూపాయలు బెనిఫిట్ పొందుతారు అని చెప్పి తద్వారా ఈ సంవత్సరం 5.62 లక్షల రూపాయలు మంజూరు చేశామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తూ ఉన్నాను. అదే విధంగా మెట్రిక్ వరకు చదువుకునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సరఫరా చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. 50 రూపాయలు ఖరీదు చేసే బుక్సు ఇవ్వడం జరుగుతుంది. 20 లక్షల రూపాయలు ఈ సంవత్సరం మంజూరు చేశాము. తద్వారా 3,500 మందికి ఈ ప్రయోజనం చేకూరుతుంది అని కూడా నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు తలియజేస్తున్నాను. హాస్టల్సులో బుక్ బ్యాంక్సు ఏర్పాటు చేశాము, అక్కడ

ఉండే వారంతా వేద వాగు ఒక్కు కొనుక్కునే పరిస్థితిలో ఉండరు కనుక అటువంటి వారికి, మెట్రిక్ అంతకంటే పైచదువులు చదువుకునే విద్యార్థుల కొరకు బుక్ బ్యాంక్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమం కొరకు ఈ సంవత్సరం 86-87 వ సంవత్సరంలో 60 వేల రూపాయలు కేటాయించామని తెలియజేస్తున్నాను. అలాగే హోమ్సులో ఉండే వారికి హాస్టల్సులో ఉండే విద్యార్థుల కొరకు వారి వినోద యాత్రలకొరకు 2 లక్షల 80 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. బుద్ధి మాంద్యము కలిగినటువంటి పిల్లలకు ఉపకార వేతనము ఇస్తూ ఉన్నాము చాలా వారిని ప్రత్యేకమైనటువంటి స్కూల్సుకి పంపించవలసిన అవసరం ఉంటుంది. ఆటువంటి వారికి మెయ్యి రూపాయలు ఉపకార వేతనం మంజూరు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కొరకు మూడు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా లాగ్డిడ్యుయేట్సు ఎన్రోల్ మెంటు ఫీజు కొరకు 800 రూపాయలు బుక్స్ కొరకు వెయ్యి రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కొరకు 46 వేల రూపాయలు మంజూరు చేశాము అని కూడా తెలియజేస్తున్నాను. భార్య భర్తలలో ఎవరైనా సరే ఒకరు వికలాంగులు అయినచో వారికి మూడు వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. అందుకొరకు 4 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశాము. ప్రతి సంవత్సరము మార్చి మూడవ ఆదివారము ప్రపంచ వ్యాప్తముగా వరల్డు డిజేబుల్డు డే జరుగుతుంది. ప్రభుత్వ పరంగా స్పోర్ట్సు కండక్టు చేస్తూ ఉన్నాము ఈ కార్యక్రమం కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేయడమే కాకుండా ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క జిల్లాలో ఈ స్పోర్ట్సు అనేటటువంటివి నిర్వహిస్తూ ఉన్నాము. హోమ్సు కానివ్వండి, హాస్టల్సు కానివ్వండి చాలా వరకు అద్దె బిల్డింగ్సులో ఉండడం చేత అసౌకర్యంగా ఉంటుంది కనుక 1986 వ సంవత్సరంలో పది లక్షల రూపాయలు మంజూరు చేశాము. ఈ సంవత్సరం ఒక పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టామో మీకు తెలుసు. విద్యకు సంబంధించి ఈ రాష్ట్రంలో 2,209 హాస్టల్సు ఉన్నాయి. 2,20,600 మంది విద్యార్థులు ఈ హాస్టల్సు ద్వారా బెనిఫిట్ పొందుతూ ఉన్నారు. తద్వారా 3,787 89 లక్షల రూపాయలు ఖర్చు అవుతోంది. హాస్టల్సే కాకుండా రెసిడెన్షియల్ స్కూల్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కొంతమంది తెలియజేసారు. ఇంతవరకు ఏ ప్రభుత్వంలో కూడా ఈ స్కూల్సును ప్రత్యేకంగా షెడ్యూల్డు కాస్టు కొరకు ఏర్పాటు చేయలేదు. మనం ఏర్పాటు చేశాము. ఈ సెంట్రల్ స్కూల్సును జిల్లాకి రెండు చొప్పున ఇవ్వడం జరిగింది. ఒక్కొక్క సెంట్రల్ స్కూల్సును ఎక్స్పెండిచరు రూ. 40 లక్షలు అవుతుంది. ఇక రెసిడెన్షియల్ స్కూల్సులో రిజర్వేషన్స్ ఇంప్లిమెంటు చేయడం జరిగింది. 6% శాతం ఎస్.సి.లకు, హరిజన క్రిస్టియన్స్కు 1% శాతం, బి. సి. లకు 7 శాతం

1-40 p.m.

మిగిలిన వారికి శివ శాలం చొప్పున రిజర్వేషన్స్ యిస్తున్నాము. అంతేకాకుండా యీ క్రీడలకు సంబంధించి బోర్డుస్ ఎవరు అయితే ఉన్నారో వారికి, ఆసక్తి ఉన్నవారికి ప్రోత్సాహం యిచ్చే కొరకు యీ సంవత్సరం 2 లక్షల రూపాయలు మంజూరు చేసాము. అంతేకాకుండా హాస్టలు బిల్డింగ్స్ కొరకు కూడా 1983-1984 సంవత్సరానికి 5 కోట్ల రూపాయలు యిస్తున్నాము. అదేవిధంగా యీ సంవత్సరం కూడా రూ. 5 1/2 కోట్లు మంజూరు చేసాము. కాలికలకు స్కాటింగ్ ఏర్పాటు చేస్తే సున్నపుటిసుంచి క్రమశిక్షణ సేవానిరతి వాళ్లో ఏర్పాటు అవుతుందని దానికి కూడా డబ్బు మంజూరు చేయడం జరుగుతున్నది. గత సంవత్సరం హాస్టల్స్ కొరకు 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. షెల్టర్ బుక్కులు బోర్డరుకు నోట్ బుక్కులు కూడా యివ్వడ జరుగుతున్నది. ఓల్డు ఏజ్ పింఛను విషయంలో గౌరవ సభ్యులు కొన్ని విషయాలు తెలిపారు. ఈ వృద్ధాప్యపు పింఛనుకు సంబంధించి డబ్బు యీ సంవత్సరం తక్కువ కేటాయించామన్నారు. కాని 1985-86 సంవత్సరానికి 7.59 లక్షల రూపాయలు కేటాయిస్తే యీ సంవత్సరం కూడా 7.54 లక్షల రూపాయలు మంజూరు చేసాము. ఇందులో దాదాపు రు. 8 లక్షలు ఆఫీసు ఖర్చులు కొరకు యితర ఖర్చులకు కేటాయించాము. తరువాత వృద్ధాప్యపు పింఛను మంజూరు చేసిన వారందరికీ కూడా జీవితాంతం వారికి పింఛను యివ్వడం జరుగుతుంది. విడో పింఛను 50 రూపాయలు చొప్పున యివ్వడం జరుగుతుంది. ఈ విడో పెన్షన్ 50 రూపాయల చొప్పున యివ్వడానికి నిర్ణయించడం జరిగింది. వీటన్నింటికీ 12 కోట్ల రూపాయలు మొత్తం మంజూరు గత సంవత్సరం యిచ్చాము. గత సంవత్సరం లాగే యీ సారి కూడా 12 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించడం జరిగింది లాండ్ ఎక్విజిషన్స్ విషయంలో డిలే జరుగుతోంది. దానికి కారణం చాలా కేసులు హైకోర్టుకు పోవడం జరుగుతున్నది. వాటిని తొందరగా పరిష్కారము చేయడానికి గాను స్పెషల్ బెంచ్ వేయడం జరిగింది. ఇంతవరకూ అపరిష్కృతంగా ఉన్న 4000 కేసులలో యీ స్పెషల్ బెంచి వేసిన తరువాత 1,448 కేసులు పరిష్కారము చేయడం జరిగింది.ఇంకా 2,955 కేసులు పెండింగులో ఉన్నాయి. అవికూడా తొందరలోనే పరిష్కారం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా లా గ్రాడ్యుయేట్స్‌కు అసిస్టెన్స్ యివ్వడం జరుగుతోంది. అన్ని తరగతుల వారికి సంబంధించి 58 మందికి యిస్తే అందులో ఎస్.సి.లకు 30 మందికి 28 మంది వెనుకబడిన తరగతుల వారికి 5 గురికి ట్రైబల్స్‌కు యీ విధంగా లా గ్రాడ్యుయేట్స్ అసిస్టెన్సు యివ్వడం జరుగుతోంది. దీనికి ఒక కమిటీని డిస్ట్రిక్టు లెవెల్‌లో వేయడం జరిగింది. దానికి కలక్టరుగారు చైర్‌మెన్‌గాను, డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్ కన్వీనర్‌గాను, లా కాలేజీ ప్రిన్సిపాల్ మెంబరుగాను, డైరక్టరు, ట్రైబల్ వెల్‌ఫేర్ మెంబరుగాను ఒక ఇంటర్వ్యూ కమిటీని వేయడం జరిగింది. ఈ కార్యక్రమం కొరకు ప్రణాళిక క్రింద 12 లక్షల రూపాయలు ప్రణాళికేతర ఖర్చుల క్రింద 2 లక్షల 25 వేల రూపాయలు మంజూరు చేసాము. ఇకపోతే అగ్రికల్చరల్ లేబరుకు సంబంధించి వారికి

యిస్తవలసిన చెక్కుకు సంబంధించి, 2,100 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ ఆంధ్ర కరణాంయాలకు గాను 1984-85 సంవత్సరంలో 46 కరణాలయాలను ఏర్పాటు చేసాము. ఇంతకు ముందు అసి నడపడానికి గాను 90 లక్షల రూపాయలు ఖర్చు అవుతూ వుండేది. ఇంతలో కొంత వ్యవకతవ జరిగినట్లు అనాధ కరణాలయాలను ప్రభుత్వ రంగంలో 46 నడపాలని ఇందుకుగాను 100 లక్షల రూపాయలు అదే విధంగా స్వంత రిక్షా పథకం క్రింద 50 శాతం సబ్సిడీ యిస్తామని 1984-85 నుంచి ఒక కార్యక్రమం ఏర్పాటు చేసాము. ఆ పథకము కొరకు 50 లక్షల రూపాయలు యిలా సంవత్సరం కేటాయించడం జరిగింది. తరువాత ఎన్.టి.ఆర్ సమాన్స్ కార్పొరేషన్ మార్జిన్ మనీ రిలీజ్ చేయడం కోసం 1986-87 సంవత్సరానికి గాను 165 లక్షల రూపాయలు ఎలాట్ చేసాము. ఈ కార్యక్రమం కొరకు ఎలా విధంగా డబ్బు కేటాయించడమే కాకుండా గొర్రెలు, బర్రెలు పంటివి బీద ప్రజలకు కొని యివ్వండని కొంతమంది గౌరవసభ్యులు అన్నారు. ఆ విషయం తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. ఇ వెనుక బడిన తరగతుల వారి సంక్షేమం కొరకు స్కాలర్ షిప్స్ మంజూరు కొరకు పిల్ మెట్రిక్ క్రింద 322.46 లక్షలు కేటాయించడం జరిగింది. తద్వారా 6 లక్షల 20 వేల మంది విద్యార్థులు బెనిఫిట్ పొందుతున్నారు. 1, 2 తరగతులవారికి 20 రూపాయలు, 3, 4 తరగతులవారికి 45 రూపాయలు 5, 6, 7 తరగతుల వారికి 50 రూపాయలు, 8-10 తరగతులవారికి 70 రూపాయలు స్కాలర్ షిప్‌లు కింద యివ్వడం జరుగుతోంది పోస్టు మెట్రిక్ విద్యార్థులకు 186.59 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగింది. వీరిలో 1,750 మంది విద్యార్థులు బెనిఫిట్ పొందుతున్నారు. ఈ స్కాలర్ షిప్‌లు అందరికీ ఒకే విధంగా యిస్తున్నాము. ఎస్.సి., బి.సి.,ఎస్.టి. విద్యార్థులకు 150 రూపాయలు యిస్తున్నాము. హాస్టల్స్‌లో ఉన్నవారికి 225 రూపాయలు యిస్తున్నాము. అదే విధంగా పి.జి. స్టూడెంట్స్‌కు 275 రూపాయలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ క్రింద 25 రూపాయలు యిస్తున్నాము. అంతే కాకుండా ప్రతి డిస్ట్రిక్టులో కూడా దీనికి ఒక సెలక్షన్ కమిటీ ఉంది. అది యిక్కడ సభ్యులు అందరూ కూడా తెలుసు. ఈ స్కీమ్‌కు సంబంధించి ఫండ్స్ అన్నీ కూడా యీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నది. దీనిని ప్రతి సంవత్సరం కూడా ఇన్‌క్రీజ్ చేస్తున్నాము. దానిని ఏమీ చేయడంలేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఎలిజిబిలిటీ ఉండే వారికి అందరికి కూడా యీ స్కాలర్ షిప్స్ అందడంలేదని గౌరవసభ్యులు అన్నారు. కాని ప్రతి సంవత్సరం కూడా దీనికి డబ్బు ఇంక్రీజ్ చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా పోస్టు మెట్రిక్ స్టూడెంట్స్ స్కాలర్ షిప్స్ గ్రాంటు కొరకు కలక్టరు చైర్మెన్‌గాను, సెక్రటరీగా డిప్టి రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసరు ఇద్దరు సభ్యులు, నాన్ ఆఫీషియల్స్ మరొక యిద్దరుతో కలెక్టరు అధ్వర్యంలో ఒక కమిటీని డిస్ట్రిక్టు లెవెల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ద్వారా స్టూడెంట్సుకు స్కాలర్ షిప్స్

యి స్తున్నాము. తరువాత రాష్ట్రంలో మొత్తం హాస్టల్స్‌లో 74,701 నుంది, బోర్డర్స్ ఉన్నారు. ఇందులో గత పదిహేడు హాస్టల్స్ ఉండేవి. యీ ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చిన 1982 సంవత్సరం నుంచి యీ విధంగా పెంచుకుంటూ వచ్చాము. 1983-84 సంవత్సరంలో 100 హాస్టల్స్, 1984-85 సంవత్సరంలో 100 హాస్టల్స్ అయితే ఈ సంవత్సరం కూడా సంఖ్యను 150 వరకు పెంచడం జరిగింది. అలాగే విధంగా కొత్త హాస్టల్స్ 100 మంజూరు చేసాము. ఇక ఫిషర్‌మెన్ పిల్లలకు యిటువంటి హాస్టల్స్ 40 పాఠశాలలు ఉన్నాయి. వారి యొక్క 10 పాఠశాలలు యీ సంవత్సరం మంజూరు చేస్తున్నాము. ఇట్లా మొత్తమ్మీద ఒక్కొక్కదానికి 1000 రూపాయలు నిధుల రూపంలో ఇస్తున్నాం. దీనిలో ది ఎడ్యుకేషనల్ గ్రోత్ స్కీమ్స్ క్రింద అదనంగా యీ సంవత్సరం 60 లక్షల రూపాయలు మంజూరు చేసాము. వీటికి వెలుపల బడిన తరగతుల డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. వారు 20 శాతం మార్జిన్ మనీ యిచ్చి యిస్తున్నారు. దీనికోసరం 550 లక్షల రూపాయలు మంజూరు చేసాము. దీనివల్ల 6520 మంది విద్యార్థులు బెనిఫిట్ పొందుతారు. ఇంతవరకు చాలా మంది గౌరవసభ్యులు కొన్ని సూచనలు యిచ్చారు. ధర్మారావుగారు మాట్లాడుతూ 15 శాతం ఎస్.సి.కి ఖర్చు పెట్టవలసిన డబ్బు ఖర్చు పెట్టకుండా ఉంచుతున్నారని అన్నారు. గౌరవసభ్యులు సూచించిన మేరకు యీ విషయంలో కలెక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరుగుతోంది. 1984-85 సంవత్సరంలో యీ సోషల్ వెల్ఫేర్ బడ్జెటు ఎలాటుమెంటు క్రింది 26 కోట్ల రూపాయలు మిగిలిపోయింది అన్నారు. గౌరవసభ్యులు ఎక్కడనుంచి యీ డేటా తీసుకొచ్చారో తెలియదు కాని ఏ.జి గారి లెక్కల ప్రకారం 1984-85 లో 121.58 లక్షల రూపాయలు కేటాయించగా 195.16 లక్షల రూపాయలు బడ్జెట్ ఖర్చు అయినట్టు ఉంది. అట్టి గౌరవసభ్యులు సరిచేసుకోవడానికోరకు ఇస్తున్నాను ఇకపోతే వడ్డి రంగారావుగారు దుస్తుల విషయం గురించి చెప్పారు బట్టలు 1-50 p.m. అవసరమనుకుంటే తీసుకొంటున్నాం. ఇక్కడ రెండు క్లాత్స్ ఉన్నాయి. బట్టల కోసం హాస్టల్ బోర్డర్స్‌కు వంద రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వం యొక్క అవుట్ సోర్సింగ్‌లో బట్టలను తీసుకొని సోషియల్ వెల్ఫేర్ సెంటర్స్‌లో కుట్టిస్తున్నాం ఇక స్కూలు పిల్లలకు మరొక స్కీము ఉంది. వారికి డ్రెస్ కోడ్, పలకా, బలపం కోసం 80 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ఏమైనప్పటికీ ఈ డబ్బు సరిపోదు, ఈ విషయం గురించి పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇక కుష్టురోగులచే చెప్పులను కుట్టిస్తున్నారని కూడా వడ్డి రంగారావుగారు అన్నారు. కుష్టురోగులచే కాదు, కుష్టురోగుల కోసం చెప్పులు కుట్టిస్తున్నామని తెలియజేస్తున్నాను. శిస్తాజీగారు మాట్లాడుతూ హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి కేటాయిస్తున్న ఎమౌంటును పెంచాలన్నారు. గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం 50 లక్ష రూపాయలు అధికంగా మంజూరు చేశాం. ఇక ఎలిజిబిలిటీ వున్న విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలన్నారు. ఈ విషయమై ఇంతకుముందే సమాధానం చెప్పడం జరిగింది. ఇక ఎడ్యుకేషన్ల సంఖ్యను పెంచాలన్నారు. దీనిని తప్పకుండా పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను.

వుమెన్ వెల్ఫేర్ విషయంలో సాధ్యమైనంతవరకు గ్రామీణ ప్రాంతాలవారికే లోన్స్ ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోనే ఎక్కువగా లోన్సు ఇవ్వడం జరుగుతోందని మన చేస్తున్నారు. చౌహాన్‌గారు మాట్లాడుతూ కోర్టులలో కేసులు పెండింగులో ఉన్నాయన్నారు. ఈ విషయమై ఇంతకుముందే మనవి చేశాను. అట్లాగే వారు దుస్తుల విషయం కూడా చెప్పారు దీనిగురించి కూడా తప్పకుండా తెలియజేశాను. ఇక గౌరవ సభ్యులు రాజయ్యగారు మాట్లాడుతూ వార్డెన్స్ విద్యార్థులకు కేవలం భోజనం పెట్టడంవరకే పరిమితం కాకుండా వారు బాగా చదివేటట్టు శ్రద్ధ తీసుకోవాలని సలహా ఇచ్చారు ఈ విషయంలో ఇంతకుముందే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రిజల్ట్స్ కూడా తెప్పించుకొని మాశాం ఇప్పుడు పరిస్థితి కొంతవరకు మెరుగు అయినప్పటికీ ఇంకా బాగా ఇంప్రూవ్ చేయవలసిన బాధ్యత వార్డెన్లపై ఉంది కనుక ఈ విషయంలో వారికి తప్పకుండా సరొకసారి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇక ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో జాప్యం జరగకుండా ప్రభుత్వం చూడాలని అన్నారు. భూస్వాములు కోర్టులకువెళ్ళడంవలే జాప్యంజరుగుతోందితప్ప లేకపోతే జాప్యంకావడంజరుగదు ఒకవేళ కోర్టుకు వెళ్ళినా ఈ విషయాలగురించి విచారించడానికి స్పెషల్ బెంచి ఉంది. ఆ ధగా కేసులు జరుగుతున్నాయి. పెంటయ్యగారు కొందరికి స్కాలర్‌షిప్స్ అందడం లేదన్నారు. ఎస్. సి. అప్లికేంట్స్ ఎంతమంది ఉంటే అంతమందికి స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరుగుతోంది, ఇవ్వడంలేదనేది సత్యదూరమని మనవి చేస్తున్నాను హాస్టల్ బిల్డింగ్సు కొరకు అధికంగా నిధులు మంజూరు చేయాలని దొరగారు అన్నారు. అధికంగా మంజూరు చేశామని ఇంతకు ముందే చెప్పాను కన్సల్టేటివ్ కమిటీలు ఉన్నట్టా, ఊడినట్టా అని రాజయ్యగారు ప్రశ్నించారు. ఉన్నట్టే, ఊడినట్టు అనుకోవద్దు. వాటి సమావేశాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. ఇ బోగస్ సర్టిఫికేట్లు విషయం గౌరవ మంత్రులు చెప్పారు. బోగస్ సర్టిఫికెట్లు తీసుకునేవారిని ఎంకరేజ్ చేసే ప్రసక్తి లేదు. అలాంటివారిని శిక్షించడం జరుగుతుంది. బోగస్ సర్టిఫికేట్లకు సంబంధించిన కేసులు ఎన్ని ఉన్నాయో వివరాలు పంపించమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇక ఫకీర్ అనే కమ్యూనిటీ వారిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని ఓంకార్‌గారు సూచించారు ఈ విషయం పరిశీలించడం జరుగుతుంది. లెజిస్లేచర్ ఎస్. సి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అయిన వివేకానందగారు చక్కటి సూచనలు చేశారు అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారుచేసిన సూచనల విషయంలో తప్పక చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను ఇక సరోజినీదేవిగారు విడో పెన్షన్ విషయం మాట్లాడారు. విడో పెన్షన్స్ కొరకు ప్రత్యేకంగా డబ్బు మంజూరు చేసిన సంగతి తెలియజేయడం జరిగింది. ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు 10 కోట్లు ఇచ్చారు, అన్నిరకాలవారికి స్థలాలు ఇవ్వాలని హనుమంతరావుగారు అన్నారు. అదే విధంగా ఇస్తున్నామని వారికి తెలియజేస్తున్నాను. ఇక వీరన్నగారుకూడా బోగస్ సర్టిఫికేట్ల విషయం ప్రస్తావించారు. ఈ విషయమైఇంతకుముందే సమాధాన

చెప్పాను. ఇకజయపాల్ గారుకూడాఇళ్ళస్థలాలగురించిమాట్లాడారు సీతారామమ్మ గారు గర్భిణీ స్త్రీలకు పెన్షన్ ఇవ్వాలన్నారు. దయచేసి అపార్థం చేసుకోవద్దు ఇప్పుడు ఇచ్చే పెన్షన్ కేవలం వితంతువులకు మాత్రమే అని మనవి చేస్తున్నాను. మల్లేష్‌గారు సోషల్ వెల్ఫేర్ హాల్ బిల్డింగ్సు తగినన్ని లేకపోవడం గురించి చెప్పారు. ఇ తకుపూర్వం చాలా తక్కువ బిల్డింగ్సు ఉండేవి, గత మూడు సంవత్సరాల నుంచి అధిక సంఖ్యలో హాస్టల్ బిల్డింగ్సు నిర్మించడము జరుగుతుంది. కుతూహలమ్మగారు శిక్షణ గురించి మాట్లాడారు. వారికోరకు ఈ సంవత్సరం 23 కేంద్రాలు ఏర్పాటుచేయడంజరిగింది. చిత్రరంజన్ కమిషన్‌గారు మురళీధర్ రావు కమిషన్ రిపోర్టు గురించి మాట్లాడారు వారి రిపోర్టులో రికమండేషన్స్ అధికంగా వుండడం వలన వాటిని గురించి ప్రభుత్వం పరిశీలించడం జరుగుతోంది కాని వేరే కారణం కాదు. సాధ్యమైనంత త్వరలో దానిని టేబుల్ పై పెడతాము. విద్యార్థులకు సౌకర్యం కల్పించడానికి ఇన్‌కమ్ లిమిట్‌ను 12,000 రూపాయల నుంచి 15,000 రూపాయలకు పెంచాలని గౌరవ సభ్యులు సూచించారు. ఇప్పట్లో అది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. ఆదాయం వున్న పరిస్థితి కొనసాగుతుంది. ఇక తప్పు చేసిన వార్డెన్స్‌ని సస్పెండ్ చేయమన్నారు. తప్పుచేసిన అధికారులు ఎవరైనాసరే వారిని తుమ్మించే ప్రసక్తి లేదు, తప్పక వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తూ గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని నేను ప్రవేశపెట్టిన పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను

(శ్రీ కుడిపూడి పరిభాకరరావు :—అధ్యక్షా, ముగళీధరరావు కమిషన్ రిపోర్టును ఎప్పుడు ప్రవేశపెడతారని గత అసెంబ్లీ సమావేశాలలో అడిగితే త్వరలోనే ప్రవేశపెడతాము, దానిని ప్రభుత్వం పరిశీలిస్తోందని సమాధానమిచ్చారు. ఈ రిపోర్టును సబ్మిట్ చేసి ఇప్పటికి రెండు సంవత్సరాలయిపోయింది. రిపోర్టును సబ్మిట్ చేసిన మురళీధరరావుగారు కాలంచేయడం కూడా జరిగింది. రిపోర్టును సభలో పెడతామని 8 నెలల క్రితమే మంత్రిగారు హామీ ఇచ్చారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పోర్ట్‌ఫోలియో ముఖ్యమంత్రిగారిది, అయినప్పటికీ తమరు సాంఘిక సంక్షేమశాఖామాత్రిగారు సమాధానమివ్వడానికి అవకాశం ఇచ్చారు. ప్రభుత్వం దీనిని గురించి ఆలోచిస్తోంది అంటే రిపోర్టును నీళ్ళుగార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్న అపోహ కలిగే పరిస్థితి వచ్చింది. ఆ రకమైన అపోహకలగకుండా దయచేసి ఈ సెషన్ ముగిసేలోపల అయినా రిపోర్టును టేబుల్ పై పెట్టే ప్రయత్నం చేస్తారా? అందులో ఎన్నో సూచనలు ఉండవచ్చు. వాటన్నింటిని ఆమోదించవలసిన అవసరంలేదు. ముఖ్యమైన వాటిని కొన్నింటిని ఆమోదించవచ్చు. కాని రిపోర్టును సభలో పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? త్వరలో రిపోర్టును ఇక్కడ పెట్టండి. ఈ విషయంలో మేము ప్రత్యక్షంగా సత్యాగ్రహం జరిపే పరిస్థితి కల్పించే స్థితికి దిగజార్చవద్దని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఎలిజిబిలిటీ ఉన్న ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులందరికీ ఏ రకంగా స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారో అదే రకంగా ఎలిజిబిలిటీ వున్న బి.సి. విద్యార్థు

అందరికీ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని నుసివిచేస్తున్నాను. ఇప్పుడు ఎలిజిబిలిటీ వున్న విద్యార్థులలో 7 వంతుల మందికో, రెండు వంతుల మందికో ఇస్తున్నారు. ఇక స్త్రీలకు ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్స్ అవకాశం కల్పిస్తామని వాగ్దానం చేశారు, దానిని సత్వరం అమలు చేయడానికి ప్రయత్నిస్తారా ?

2-00 p. m. శ్రీమతి పరిపిభా భారతి :—అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఇంతకు ముందే తెలియ జేశాను. గౌరవ సభ్యులు దయ చేసి కోపం తెచ్చుకోవద్దని కోరుతున్నాను. రెకమండేషన్స్ అధికంగా వుండడంచేత ఆలస్యమౌతుంది కాని వేరే కారణం లేదు. సాధ్యమైనంత త్వరలో లేబుల్ పై పెట్టడం జరుగుతుంది. స్కాలర్‌షిప్స్ విషయంలో తప్పకుండా పరిశీలిస్తామని తెలియచేయుచున్నాను. రిజర్వేషన్స్ విషయంలో కూడా తప్పకుండా 30 శాతం పాటించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కుడిపూడి పరిభా రరావు :—ఒక డెడ్ లైను పిక్సు చేస్తే బాగుంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, హోం ఫర్ బెగ్గర్స్, స్పెషల్ స్కీమ్ ఫర్ రిహేబిలిటేషన్ ఆఫ్ బెగ్గర్స్ క్రింద ప్రతి సంవత్సరం డబ్బు కేటాయించడం జరుగుతూ వుంది. ఈ సంవత్సరం కూడా కేటాయించారు దాని గురించి మంత్రిగారు ఏమి చెప్పలేదు. ఈ హోమ్స్‌లో వుండే బెగ్గర్స్ అంతా కూడా పగలు హైదరాబాదు సెంటర్స్‌లో యాచించి రాత్రివరకు పోయి హోమ్స్‌లో వుంటారని తెలిసింది. మరి హోమ్స్ ఈ పనికోరకే వుంచారా? వాటిని నడిపించే పద్ధతి ఇదేనా అని అడుగుతున్నాను? అందులో లోపాలు ఏమిటి? వాటిని గమనించించారా? గమనిస్తే, అవి సరిగా ఫంక్షన్ చేసేటటువంటి విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నదా? తరువాత, హాండీక్యాప్డ్ వారి కోసం కూడా కొన్ని స్పెషల్ స్కీమ్స్ వున్నాయి. ఆ స్కీమ్స్ గురించి కూడా మంత్రిగారు ఏమి చెప్పలేదు. మనం ఈ రోజు బజారులో చాలామంది హాండీక్యాప్ వారు తిరుగుతున్నట్లుగా, యాచిస్తున్నట్లుగా చూస్తున్నాము. వారి గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ? బాండెడ్ లేబరర్స్ గురించి కూడా ఏ పద్ధతి అవలంభిస్తున్నారో తెలియదు. ఈ రోజు వరకు మన రాష్ట్రంలో బాండెడ్ లేబరర్స్ ఎంతమంది వున్నారు? ఎంతమందికి విముక్తి కలిగించారనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—అధ్యక్షా, టైమ్ తక్కువగా ఇవ్వడంచేత, స్కీమ్స్ అధికంగా వుండడంచేత కొన్ని మాత్రమే చెప్పడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వేరే కారణంకాదు. బెగ్గర్స్ విషయంలో తప్పకుండా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్‌కు సంబంధించిన స్కీమ్స్ తెలియచేశారు. ఆ కార్యక్రమాలన్నీ కూడా బడ్జెట్ డిమాండ్స్‌లో

పెట్టామని కూడా తెలియజేస్తున్నాను. బాండెడ్ లేబరర్స్ గురించి కూడా గౌరవ సభ్యులు తెలియజేశారు. దీనికి సంబంధించిన సమాచారం లేబరు మినిష్టరుగారు శ్రమ రిప్లయిలో తెలియ చేయడం జరుగుతుంది. అయితే ఎంత మంది వున్నారనే సంఖ్య ప్రస్తుతం నా దగ్గర లేదు. లేబరు మినిష్టరు గారికి యీ విషయం తెలియచేస్తానని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను

(శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, హైస్కూల్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన హాస్టల్స్‌లో మినూ ఒకటి ప్రకటించబడింది ఈ మినూ ప్రకారం వస్తువుల ధరలు మారే కొద్ది ఆ మినూలో ప్రకటించిన వస్తువులు కొనలేక పోతున్నారు. ఆ వస్తువులను కొనడానికి సరిపడే డబ్బు కేటాయించకుండా ఇదివరకు కొన్నట్లుగా 80 రూపాయలు మాత్రమే కేటాయించడం జరుగుతున్నది. ఈ విధంగా బోర్డు మీద మినూను వుంచితే అపహాస్యం, అర్థవ్యవస్థంగా వుంటుంది. వారు కొనడానికి వీలు లేదు. వీరు తినడానికి వీలు లేదు. వారికి ఎటూ చాలదు కనుక ఇది కూడా వారే భోంచేస్తున్నారు. అందువల్ల, మినూలో వేర్కొన్న వస్తువులను కొనడానికి అయినా డబ్బు కేటాయిస్తారా ? మినూను బట్టి ధరలు కేటాయిస్తారా ? ధరలను బట్టి మినూ తయారు చేస్తున్నారా ? ఆ సమస్యకు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి :—అధ్యక్షా, హాస్టల్లో వుండే విద్యార్థులకు రు. 85 నుంచి 100 రూపాయలకు పెంచడం జరిగింది దీనికి సంబంధించి అడ్వయిజరీ కమిటీ అని ఒకటి వుంది. ఈ కమిటీలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు గారు చైర్‌మెన్‌గా వుంటారు. లోకల్ ఎం. ఎల్. ఎస్., ఎం. ఎల్. సిస్, ఎం పిస్ సభ్యులుగా వున్నారు. ఎం. ఎల్. సీలు ఇప్పుడు లేరు. లోకల్ కమిటీలలో సమితి ప్రెసిడెంటు ఒక మెంబరుగా, డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగారు జనరల్ మెంబరుగా, బిడివో గారు కూడా మెంబరుగా వుంటారు. అసిస్టెంట్ సోషల్ వెల్‌ఫేర్ అధికారుగారు కన్వీనర్‌గా వుంటారని, తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు కూడా ఇందులో మెంబరుగా వున్నారు కాబట్టి దయచేసి ఫ్రీక్వెంటుగా వెళ్లి హాస్టల్స్‌ను తనిఖి చేసి నాకు వెంటనే రిపోర్టు పంపినట్లయితే నేను తప్పకుండా చర్యతీసుకుంటానని కూడా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

(శ్రీ పి వెంకటపతి :—అధ్యక్షా, వారు ప్రకటించిన మినూలో వున్నట్టువంటి వస్తువులు ఈనాటి ధరల పరికారం రు. 125, 150 లకు అయినా రావు అటువంటప్పుడు ఇన్‌స్పెక్షన్ చేసినందువల్ల వచ్చే ప్రయోజనం ఏమిటి ?

(శ్రీమతి కె. ప్రతిభా భారతి :—అధ్యక్షా, రు. 85 నుంచి రు. 100 వరకు పెంచడం జరిగిందని తెలియచేశాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి —అధ్యక్షా, మన రాష్ట్రంలో హరిజనులకు, గిరిజనులకు ఇచ్చిపోటువంటి సౌకర్యాలను చాలా మంది దొంగ సర్టిఫికేట్లను పెట్టి ఆ సౌకర్యాలను పొందుతున్నారు. అదే రకంగా కన్వర్టెడ్ క్రిస్టియన్స్‌కూడా దొంగ సర్టిఫికెట్లను పెట్టి ఆ సౌకర్యాలను పొందుతున్నారు. దాని కొరకు ప్రత్యేకంగా ఏదైనా కమిటీని వేస్తారా ? ఈ రకంగా తప్పుడు సర్టిఫికెట్లను యిచ్చిన వారి మీద క్రైమ్ బ్రాంచ్ పోలీస్ క్రింద ఏక్షన్ తీసుకుంటారా ?

శ్రీమతి కె. పతిభా భారతి : —తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) —అది కాదండి, చివరకు అడిగింది మంత్రిగారు గుర్తు పెట్టుకుని ముందు అడిగిన ప్రశ్నను మరచిపోతున్నారు. క్రిస్టియన్ కన్వర్టెడ్ సర్టిఫికెట్స్ తీసుకుని ఎవరు అయితే జాబ్స్ సంపాదిస్తున్నారో వాటిని వెరిఫై చేయడానికి ప్రత్యేకంగా ఒక కమిటీని వేస్తారా అని అడిగాను. అది మరిచిపోయి వేరేది చెప్పితే ఎలాగ?

శ్రీమతి కె. పతిభా భారతి :— కమిటీ వ్యవహారానికి మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వ పరంగా బోగస్ సర్టిఫికేట్లు, దొంగ సర్టిఫికేట్లు, ఇచ్చిన వారిపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో కలక్టర్సుకు ఆల్‌రెడీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. వారి దగ్గర నుంచి రిపోర్ట్స్ రావలసి వుంది. రాగానే వెంటనే ఏక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—పోజిటివ్‌గా కమిటి వేయాలని చెప్పుతున్నాను. పొజిటివ్‌గా రిప్లయ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె. పతిభా భారతి :—అధ్యక్షా, కలక్టర్సు దగ్గర నుంచి రావలసిన రిపోర్ట్సు కొరకు వేట చేస్తున్నాము.

డాక్టరు ఎస్. చంద్రమౌళి (చీరాల) :— అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌లో విద్యార్థులకు ట్యూషన్ చెప్పడానికి టీచర్స్‌ను ఏర్పాటు చేశారు. కాని కాజెట్టుకు రు. 50 మాత్రమే వ్వడం వల్ల అది ఎంకరేజింగుగా లేనందువల్ల వారు ట్యూషన్స్ చెప్పడం లేదు. ఎడ్యుకేషనల్‌గా బ్యాక్ వార్డుగా వున్న వారు చాలా సఫర్ అవుతున్నారు. అందువల్ల ఆ టీచర్లకు రు. 50 నుంచి రు. 100 లకు పెంచే ఆలోచన ఏమైనా ఉందా ? రిజర్వేషన్‌లో మామూలుగా బి సిలకు 25 శాతం వుంది. ఆ 25 శాతం రిజర్వేషన్‌ను ఏ గ్రూప్‌కు 7, బి' గ్రూప్‌కు 10, 'సి' గ్రూప్‌కు 1, డి గ్రూప్‌కు 7 శాతం చొప్పున ఫిలప్ చేయవలసి ఉంటుంది కాని 'బి' గ్రూప్‌లో వున్న పాప్యులేషన్‌ను తీసుకుంటే, దానిలో పగానికి పైగా సి. గ్రూప్‌లో వున్నటువంటి జాతులు వారు వున్నారు అందువల్ల ఈ 10 శాతం అనేది అన్యాయంగా వుంది దాన్ని ఎక్కువగా చేయవలసిన అవసరం వుంది. అది పరిశీలిస్తారా ?

శ్రీమతి కె. పతిభా భారతి :—పరిశీలిస్తాము అధ్యక్షా.

శ్రీ ఎం. బి. చౌహాన్ — అధ్యక్షా, హాస్టల్స్ తన్నింలో గౌరవ సభ్యులు కూడా ఉన్నారని మంత్రిగారు చెప్పారు. ఏ జిల్లాలో గాని, నా నియోజక వర్గంలో గాని ఈ హాస్టల్స్‌కు సంబంధించిన కమిటీ వుందనే విషయం అధికారుల ద్వారా మాకు ఎప్పుడూ ఎలాంటి ఇన్‌ఫర్‌మేషన్ రాలేదు బళ్లు స్థలాలకు సంబంధించి ఏవి అయితే కేసులు కోర్టు పెండింగులో వున్నాయో వీటి తప్ప మిగతా వారికి ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఫాల్వాయ్ అనే గ్రామంలో సీలింగులో పోయిన భూమిని ఎం ఆర్ వో వాళ్ళకి ఇస్తే దాన్ని మళ్లీ భూస్వాములు వారిని వెళ్లగొట్టి స్వాధీనంచేసుకున్నారు వారు కోర్టుకు పోయారు. ఈ విధంగా కోర్టుకు పోతే ఇవ్వలేమంటున్నారు అసలు ఈ రాష్ట్రంలో పోరంబోకు, వనికిరాని ప్రభుత్వ భూమినితప్ప మిగులు భూమి వున్న వారి దగ్గర నుంచి ప్రభుత్వం తీసుకుని ఇవ్వలేదా? హాస్టల్స్ బిల్డింగ్స్ గురించి నేను చెప్పాను. నా నియోజ వర్గంలో దేవరకొండ టౌన్‌లో పిల్లలు ఉండే పరిస్థితి ఏమో గాని దాంట్లో పశువులు వుంటున్నాయని చెప్పాను. అది కూడా కిరాయి ఇల్లు మాత్రమే. కొత్త బిల్డింగు కట్టించాలని కోరుతున్నాను కొత్త బిల్డింగు లేదా అని నేను అడిగితే, స్టేట్ వైడ్‌గా వున్న డేటాను మంత్రిగారు చదువుతున్నారు. దుస్తుల గురించి కూడా అడిగాను. దుస్తులు నేల రోజుల లోగా ఎక్కడికక్కడ కుట్లు ఊడిపోతున్నాయని చెప్పాను. ఆడపిల్లలకు ఏమో నిక్కర్లు, మగపిల్లలకు ఏమో గౌనులు వస్తాయని నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. ఆ విధంగా కాకుండా డైరెక్టుగా పిల్లలకు డబ్బులు ఇవ్వడం కాని, వారికి సరిపోయే విధంగా దుస్తులు కుట్టించడం గాని ఆలోచనచేస్తే బాగుంటుందని మంత్రిగారికి సూచిస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి.—ఈ హాస్టల్ బోర్డర్స్ గురించి ఇంతకు ముందే తెలియజెసాను హాస్టల్ బోర్డర్స్‌కి ఒక స్కీమ్ ఉంది. వీరికి కాకుండా 1, 2 తరగతులు చదివే స్కూల్ గోయింగ్ చిల్డ్రన్‌కి ఇంకొక స్కీము ఉంది. వీరికయితే రు. 30 ఇవ్వడం జరుగుతోంది కాబట్టి మంచి డైట్ రాకపోవచ్చు. కాని ఈ హాస్టల్‌లో ఉండి చదివే పిల్లలకు ఆఫ్‌కో వారి దగ్గర నుంచి, గవర్న మెంట్ గోడౌనుల నుంచి తీసుకొని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు తరపున ఉండి బట్టలు కుట్టే వారి దగ్గర స్టిచింగ్ చేయించడానికి పిల్లల వైజులు తీసుకొని పంపమని హాస్టల్ వార్డెన్స్‌కి సూచించడం జరుగుతోందని కూడా తెలియ జేస్తున్నాను. 2-10 p. m.

శ్రీ కె. అదెన్న :— హాస్టల్స్ మీద దాడులు చేస్తున్నారు. హాస్టల్స్‌లో విద్యార్థులకు సప్లయి చేసే ఆహారపదార్థాలు దుర్వినియోగం అవుతున్నాయని, ఎ. సి. బి. దాడులు జరుగుతున్నాయని పేపర్స్‌లో చూశాము. వీటి విషయములో ఒక కమిటీని వేసి విచారించడానికి మంత్రిగారు అంగీకరిస్తారా? హాస్టల్ నిర్వహణ బాగా లేదని కూడా ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—ఎ. సి. బి. రైడ్స్ జరుగుతున్నాయి. ఎక్కడయితే ఫౌల్ ఉందో అటువంటి సందర్భాలలో సంబంధిత అధికారులపైన చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వి. కృష్ణారావు (కొవ్వూరు) :— ఇప్పుడు మన రాష్ట్రములో చాలా హాస్టల్స్ ఉన్నాయి. ఈ హాస్టల్స్‌లో పిల్లలకు బెడ్స్ లేవు. వాటిని ప్రభుత్వం పోర్టబుల్ చేస్తుందా ? రెండవది గర్భిణి స్త్రీలకు కోడిగుడ్డు, పాలు ఇస్తున్నారు. అదే విధంగా పాలు ఇస్తే బాగా ఉంటుంది. దీనికి ప్రభుత్వం వారు ఏమయినా సూచిస్తున్నారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి —లేడీస్ ఉన్న ఈ హాస్టల్స్‌లో ఈ విధంగా హాస్టల్స్‌ను అగౌరవపర్చకూడదు అధ్యక్షా, దానిని రికార్డ్సు నుంచి తొలగించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. వి కృష్ణారావు : —xxx కోడిగుడ్డు, పాలు ఇస్తే బాగుంటుంది. దీనికి ప్రభుత్వం వారు ఏమైనా సూచిస్తున్నారా అని అడిగాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—ఎక్స్‌పంజ్ చేయండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఎక్స్‌పంజ్.

(ఇంటరప్షన్)

(అధికార పక్షానికి చెందిన సభ్యురాండ్రు లేచి నుంచున్నారు)

శ్రీ మసాల ఈరన్న :—అమ్మా తెలుగు తల్లుల్లారా మేము అని వుంటే ఇంకా గొడవ అయ్యేది. మీ సభ్యులే అన్నారు. తప్పు మాదా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—రికార్డ్సు నుంచి తొలగించండి.

శ్రీ సివెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మీరు రికార్డ్సు నుంచి తొలగించానని అంటేనే సంతృప్తి చెందుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—రికార్డ్సు నుంచి తొలగిస్తున్నానని చెప్పాను.

శ్రీ మసాల ఈరన్న :—ఈ ఫాల్స్ సర్టిఫికేట్స్ గురించి మంత్రిణి గార్కి వారి ఇంటికిపోయి చెప్పి వచ్చాను. లిఖితపూర్వకంగా కూడా యిచ్చాను. వెల్‌ఫేర్ సెక్రటరీ గారికి నేను పెర్సనల్‌గా చెప్పినతరువాత ఆయన మా హరిజనులపైన దయతలచి వెళ్ళి ఈ సర్టిఫికేట్స్ వెరిఫై చేసుకొని ఫాల్స్ అని బుజువయిందని ముఖ్యమంత్రి గారికి ఫైల్ పంపారు. ముఖ్యమంత్రిగారు చూసాక ప్రభుత్వం కలక్టర్స్‌కు ఆదేశాలు పంపడం జరిగింది. దగ్గాప్పు కార్యక్రమం ఏమిటని అన్ని జిల్లాలకు పంపారు, కాని అది జరగలేదు. తరువాత కోర్టు జడ్జిమెంట్ వచ్చింది. దానిని గట్టిగా అమలుపరిస్తే నే కాని హరిజనులకు న్యాయం జరగదు. ఫాల్స్ సర్టిఫికేట్స్ పెట్టుకొని వెల్‌ఫేర్ ఫండ్స్ వారే భోంచేస్తున్నారు. అర్హత కలిగిన హరిజనులు వాళ్ళు కోల్పోతున్నారు.

---

xxx Expunged as ordered by the Chair.

ఉద్యోగాలలో అయితేనేమి, వెల్ఫేర్ ఫండ్స్‌లో అయితేనేమి ఈ కోటాస్ సర్టిఫికేట్స్ ఉన్నాయి. అన్ని కాలేజీలలోనూ ఉన్నాయి. దయచేసి మంత్రిగారు పరిశీలించి ఈ విషయములో వారిజనులు బాధపడకుండా, కనుక వీటిని అమలుపరచాలి సైకోర్టు జడ్జిమెంట్ అమలుజరగాలి ఇలా దొంగ సర్టిఫికేట్స్ తీసుకొన్న వాని, యిచ్చిన వాని కూడా పనిష్ చేయాలి. జడ్జిమెంట్‌లో సూచించిన ప్రకారంగా ఏక్షన్ తీసుకోవాలి

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవ సభ్యుల ఆవేదన అర్థమయింది. శ్రద్ధ తీసుకొని తప్పకుండా అమలుచేస్తాము.

శ్రీ వి. జె పాల్ :—1985-86 సంవత్సరములో రాష్ట్రములోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీలలో మొత్తం 816 సీట్స్ హరిజనులకు కేటాయించబడ్డాయి. కాని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత 114 జి.వో. తీసి ఎంట్రెన్స్ టెస్ట్‌లో పాసయిన వారికే ఎలిజిబులిటీ ఉంది మిగతా వారికి లేదని 818 మందిని రిజెక్టు చేశారు. ఆర్టులో ఏమి ఉంది అంటే ఒకవేళ సీట్స్ ఉంటే వారికి ఎంట్రెన్స్ టెస్ట్‌లో ఎన్నో మార్కులు వచ్చినా యివ్వవచ్చని వుంది రూల్స్ పాటించకుండా 818 సీట్స్ వీరికి రాకుండా చేశారు. మంత్రిగారు దీనికి క్లారిఫికేషన్ యివ్వలేదు. ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :—ఈ విషయం టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినది. ఆ మంత్రిగారికి ఈ విషయం గురించి తెలియజేస్తాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—టెక్నికల్ ఎడ్యుకేషన్ అంటున్నారు. అసలు ఎస్.సీస్‌కు ఉన్నటువంటి రిజర్వేషన్స్‌ను బై పాస్ చేసే దానికి స్టేట్ గవర్నమెంటుకు అధికారం ఉన్నదా—అండర్ వాట్ గైడ్‌లైన్స్ అండ్ గ్రౌండ్స్ ది స్టేట్ గవర్నమెంట్ బై పాస్ ది ఎగ్జిస్టింగ్ కానిస్టిట్యూషనల్ గ్యారంటీ అనేది ప్రశ్న యిప్పుడు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—గౌరవ సభ్యులు ఇప్పుడు తెలియజేసారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి తెలియజేస్తానని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యుడు :—ఈ ప్రశ్న ఈ రోజు వచ్చినది కాదు. సేమ్ క్వశ్చన్ లాస్టియర్ బడ్జెట్ సైములో కూడా రెయిజ్ చేయబడింది. ఇప్పటివరకు ఏమి ఏక్షన్ తీసుకున్నారు అన్నది మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి —రిజర్వేషన్స్ గురించి తెలియజేసారు. ఈ సీట్స్ విషయములో తప్పకుండా శ్రద్ధ తీసుకుంటాము. కన్సర్న్డ్ పోర్టుఫోలియో వారు వుంది కాబట్టి అశ్రద్ధ చేసే ప్రశ్నే లేదు. ఈ విషయములో ఆ మంత్రి గారితో మాట్లాడి న్యాయం చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ, టి. సీతారాం :— ఇప్పుడు ఈ బ్రేక్‌ఫాస్ట్ 30 శాతం రిజర్వేషన్స్ మహిళలకు కల్పించడం జరిగింది. దీని విధానములో కన్వర్డ్ డిస్ట్రిక్ట్ ఆఫీషియల్స్‌కు ఎంతవరకు యోగ్యం చేయడానికి ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వడం జరిగిందా ?

శ్రీమతి కె. ప్రభావతి భారతి : ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము

2.20 p.m. గిరిజన శాఖా మంత్రి (శ్రీ జి. రామారావు) :—అధ్యక్షా, ఈ గిరిజన శాఖకు సంబంధించిన డిమాండ్లకు సంబంధించి, సభ్యులు చేసిన సూచనలు దృష్టిలో ఉంచుకుని, వారడి న ప్రశ్నలకు సమాధాన చెప్పేముందు, 1986-87లో చేపట్టబడిన మా కార్యక్రమాలను వివరిస్తాను 35 నివాసగృహాలను కొత్తగా నిర్మించుట, మాగుమూల గ్రామాలలో 10 ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పడమూ, బాగా వెనుకబడిన గిరిజన జాతులకు గాను 8 నైపుణ్యాసిక పాఠశాలను ప్రవేశ పెట్టడమూ, రెసిడెన్షియల్ పాఠశాలలు, వాటి భవనాల నిర్మాణం కోసం, నిర్వహణ కోసం రూ. 10 కోట్ల 54 లక్షలు కేటాయించడం జరిగింది. సిరిపేదలైన యాచాదులకు రూ 20 లక్షల సబ్సిడీతో కొత్త పథకాలు చేపట్టడం, వహబూబ్‌నగర్, కర్నూలులాంటి వెనుకబడి మెదలైన వారి కోసం రూ. 40 లక్షల సబ్సిడీతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడమైనది కొత్తగా 75 డి.ఆర్.డి.పి. లు ఏర్పరచుటకు, 54 వేల కుటుంబాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అంతే కాకుండా గిరిజనులకు మూడు పండ్ల తోటల పరిశోధనా కేంద్రాలు రూ. 1 కోటితో, మంచి నీటి కార్యక్రమాలకు రూ. 90 లక్షలు కేటాయించడం జరిగింది. 700 గ్రామాలకు విద్యుదీకరణ, రూ. 40 లక్షలతో ప్రతి పథకమాభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇదే కాకుండా గిరిజనుల అభివృద్ధి సంస్థ ద్వారా 200 హెక్టార్లలో కాఫీ తోటలు పెంచడానికి, పోడు వ్యవసాయం, గిరిజనులకు పునరావాసం కల్పించే కార్యక్రమాలను కొనసాగించబడతాయి. గౌరవ సభ్యులు ధర్మారావుగారు, నరసింహారావుగారు, ఠంకార్‌గారు, చౌహాన్‌గారు, రామయ్యగారు, గోవిందనాయక్‌గారు చేసిన సూచనలకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంచినీటి కార్యక్రమాలకు నిధులు జిల్లా కలెక్టరు ద్వారా ఇవ్వబడును.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా, మంత్రిగారు తెలుగులో చదవలేకపోతున్నారు. వారు చెప్పేది అర్థం కావడం లేదు. వారు చెప్పినట్లుగానే మేము భావించుకుంటాము.

ఛైర్మన్ :— చదవాలి కదా.

శ్రీ జి రామారావు :—రూ. 50 లక్షలతో చిన్న తరహా నీటి పారుదల పనులకు మాస్టర్ ప్లాన్ తయారు చేయించుతున్నాము. ఇది పూర్తికాగానే గిరిజన ప్రాంతాలకి చిన్న తరహా నీటి పారుదల కార్యక్రమాలు తీసుకోబడతాయి. పూడిపోయిన బావులకు మరమ్మత్తు చేయడానికి, విద్యుదీకరణకి

"మాడా" ద్వారా లీజుకోబోతున్నారు ఉపాధ్యాయులకి, ఉద్యోగులకు నివాస గృహాలకు గాను రు. 2 కోట్ల 25 లక్షల వ్యయంతో చేపడుతున్నాము.....

(ఇంటరప్షన్స్)

శ్రీ దిగాడి ప్రభాకరరావు :—అధ్యక్షా, సమాధానం చెప్పినట్లుగా భావించండి.

శ్రీ జి. రామారావు :—మహబూబ్‌నగర్ జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి 1986లో రూ. 9 లక్షలతో "మాడా" క్రింద కేటాయిస్తే ఎప్పుడు రూ. 11 లక్షలతో మంజూరు చేయడం జరిగింది. ఇంకా అనేక మంది సభ్యులు చేసిన సూచనలకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. దుగ్గన్నగారు, చిట్టినాయుడు గారు మొదలైనవారు చెప్పిన అన్ని విషయాలు దృష్టిలో ఉంచుకుంటాను. అయిల్ మిల్స్ విషయం తరువాత పండించు పంటలకు రాయితీలు మొదలైన అనేక చర్యలు తీసుకోగలము. తప్పకుండా పరిశీలిస్తాము. గిరిజనులను నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మండి సరకుల కోసం వ్యాపార కేంద్రాలని సరైన పరిసరాలలో నెలకొల్పాలన్న విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఆదిలాబాదు జిల్లాలో ప్రత్తి కొనుగోలు విషయంలో గోవింద నాయక్ గారు చెప్పిన విషయం ప్రయత్నం చేస్తాను. అందరు మాన సభ్యులూ చేసిన సూచనలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ పద్దుపై కోత తీర్మానాలను ఉపసంహరించి, పద్దును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

DEMAND No. XXVII – SOCIAL WELFARE – Rs. 274,73,23,000/-

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేస్తున్న గుడ్డలు ఒకేసారి నీళ్లలో ముంచితే రంగు వెలసిపోయి నెలరోజుకు ముందే చినిగిపోతున్నాయట్టించుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs 274,73,23,000/- for Social Welfare by Rs 100/-

నల్లగొండ జిల్లాలో బి.సి. విద్యార్థులు అందని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73.23.000/- for Social Welfare by Rs. 100/-

ఎస్.సి, బి.సి. విద్యార్థులకు పరిశుత్వ సంస్థల ద్వారా కాకుండా కాంట్రాక్టర్ల ద్వారా ఆహార సామాగ్రిని సప్లయి చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో అస్పృశ్యత నివారణ చేయుటలో శివర్మైన చర్యలు తీసుకొనటములో కార్యక్రమములు తీసుకొనటములో పూర్తిగా లాటడములో జర్గుతున్నందుకు నిరసనగా.

Cut Motions were negatived.

Mr. Deputy Speaker:–Now I am putting Cut Motion No: 5.

The Question is:

"To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100"

రాష్ట్రములో హరిజనులపైన జరుగుతున్న అత్యాచారాలు, దౌర్జన్యాలని సభాలములో అరికట్టులో విఫలమతున్నందుకు నిరసనగా.

Sri Ch. Vittal Reddy pressed for division.

The House was divided thus:–

Ayes .. 24

Noes .. 63

Neutrals:–Nil.

The Cut Motion was negatived.

Mr. Dy. Speaker:–Now I shall take up Cut Motions from serial No:—6 to 37.

The question is :

To reduce the allotment of Rs. 274.73,23,000/– for Social Welfare by Rs. 100/–

రాష్ట్రములో హాస్టల్ విద్యార్థులకు చదువుకునే పుస్తకములు, బట్టలు సప్లయి చేయటంలో తీవ్రమైన జాప్యము అవినీతి జర్గుతున్నందుకు వీటిని వెంటనే సభాలములో అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో హాస్టల్లో జరుగుతున్న వార్డన్స్ యొక్క అవినీతి విపరీతముగా పెరిగిపోతున్నది. దాన్ని నిర్మూలించటములో కాని అరికట్టటంలో కాని సంపూర్ణ విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో హరిజనుల గృహాములు నిర్మించుటకు, ప్రత్యేక కాలనీల రద్దుచేసి ఇతరులకు వ్యవస్థతోపాటు ఇళ్ళ స్థలాలు కేటాయించనందుకు నిర్ణయం తీసుకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

మెదకు జిల్లా, గ్రామం దొంతి, శివంపేట రెవెన్యూ మండలములో 36 సంవత్సరములు స్వతంత్రము లభించినప్పటికిన్ని స్థానిక భూస్వాముల ఒత్తిడివల్ల పలుకుబడివల్ల నికృష్ట జీవితము నడుపుకుంటున్నందువల్ల గృహములు లేని హరిజనులకు గృహ స్థలముల కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

మెదకు జిల్లా, నర్సాపురం రెవెన్యూ మండల పరిధిలో చిప్పలతూన్, ఇబ్రాహింబాదు, బ్రాహ్మణపల్లి, ఇతర గ్రామాదులలో హరిజనులకు ఇళ్లు స్థలముల కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

రాష్ట్రములో సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు తీసుకు రావటములో నికృష్ట జీవితము నడుపుకుంటూవున్న అత్యధిక హరిజనుల దారిద్ర్య రేఖకు పైకి అభివృద్ధి చేయటంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటము విఫలమైనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

మెదకు జిల్లా, జిన్నారము, దౌల్తాబాదు, మరియు దొంతిలో సాంఘిక సంక్షేమశాఖపై (హరిజన విద్యార్థుల సంక్షేమ హాస్టలు) కార్యక్రమములు నిర్వహించబడుతున్నవి. యిల్లే హాస్టల్ లు స్థాపించి 20 సంవత్సరములు అయినప్పటికి భవననిర్మాణములకు నిధులు కేటాయించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

రాష్ట్రీ ప్రభుత్వం యిస్తున్న రూ. 10/-యల నిలసరి స్కాలరు షిప్పులను, రూ 150/- వరకు పెంచి, నెల పాగ్రిరంభంలోనే చెల్లించే పద్ధతి ప్రవేశ పెట్టడమేగాక ; నిత్యావసర వస్తువులనన్నింటిని, సివిల్ సప్లయిస్ కార్యాలయం ద్వారా హాస్టలు వున్నచోటికి సరాసరి సరఫరా చేయించని ప్రభుత్వ అలక్ష్య విధానాన్ని విమర్శించుటకై

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని, అన్ని హాస్టళ్లకు స్వంతభవనాలు నిర్మించి, కరెంటు, త్రాగు నీళ్లు, వగైరా పాగ్రిథమిక సౌకర్యాలు కల్పించకుండను, బాలికల హాస్టళ్లకు విధిగా వార్డన్లను నియమించక ; ఎగివారి గోడలు, వార్డను క్వార్టర్లు నిర్మించని ప్రభుత్వ అలక్ష్యమై ఖరిని నిరసించుటకై.

To reduce the allotment of Rs 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రీ ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ ఎస్. సి, ఎస్. టి. విద్యార్థులకు సరఫరా చేయుచున్న ఉచిత, పాఠ్యపుస్తకాలు, త్రాతపుస్తకాలు, హాస్టళ్ళ వార్డన్ల ద్వారా ఒక సెట్టును, అదే విద్యార్థికి పాఠశాల లిస్టుల ద్వారా రెండవ సెట్టును, పొంది, ఒక సెట్టును మాత్రం విద్యార్థుకిచ్చి, రెండవసెట్టును, హాస్టళ్ళ వార్డన్లు పాఠశాలల హెడ్మాస్టర్లు కలసి, వైగ్రివేటు వ్యాపారుల ద్వారా విక్రయించి, స్వప్రయోజన పరచుకొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఒకే ఏజెన్సీ ద్వారా విద్యార్థులకు సరఫరా చేయించవలయునని డిమాండు చేయుటకు.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని, హైస్కూళ్లు తెరచిన నెల రోజుల్లోగా హాస్టలు సీట్లు ప్రకటించి ప్రవేశ దరఖాస్తు యిచ్చిన వెంటనే రశీదు యిప్పించి, హాస్టలువున్న ప్రదేశానికి దరఖాస్తుదారు కాపురం వున్న గ్రామానికి గల దూరం, విద్యార్థి పరిస్థితిని, అతని ఆదాయము పరిగణనలోకి తీసుకొని ; హాస్టళ్లలో చేర్చుకొనక విపరీత జాప్యంగా జరుగుతున్న అడ్మిషన్ల వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ తరపున ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకిస్తున్న, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీలో అవకతవకలు జరుగుతున్న విషయమై ప్రభుత్వం ఏజన్సీ యేషన్ కమిటీని నియమించి, ఆ నివేదిక ద్వారా లభించు సూచనలననుసరించి, నిబంధనలు రూపొందించమని డిమాండు చేయుటకు గాను ;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/—

రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీలున్న పాఠంశాల్లో యస్. యం. హాస్టళ్లు మంజూరు చేసి, ఎస్ సి. ఎస్.టి., బి.సి., విద్యార్థుల సంఖ్య కవసరమైన సంఖ్యతో యీ హాస్టళ్ళలో సీట్లు సంఖ్యను, అవసరమైన నిధులను మంజూరు చెయని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకై, మరియు స్కాలర్ షిప్పులను మంజూరు చేసిన వెంటనే చెల్లించని ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/—

రాష్ట్రంలోని, అన్ని హాస్టళ్ళలో వున్న విద్యార్థులకు ప్రభుత్వం యిస్తున్న రు. 100/— బట్ట నాసిరకంగాను, దుస్తులు ఆయా విద్యార్థుల కొలతలకు సరిపడక రీమాడలింగు ఖర్చు అగుతున్నందునను, యీ పరిస్థితి మార్చి, విద్యార్థులకు మంచి రకం గుడ్డను సరిపడురీతిలో కుట్టించి సరఫరా చేయమని డిమాండు చేయుటకు;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs 100/—

జిల్లాలో హాస్టళ్లలో ప్రవేశం లభించక అనేకమంది, ఎస్. సి. ఎస్. టి., బి.సి., విద్యార్థులు తమ చదువులు కొనసాగించలేక పోతున్నందున, జిల్లాకొక ఐ.టి.సి. సెంటర్లను నూతనంగా ప్రారంభించి, వున్న బి. సి. హాస్టళ్లలో సీట్ల సంఖ్యను పెంచి విద్యా సదుపాయం కలిగించని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs 100/—

నెల్లూరుజిల్లా అల్లూరు మండలం అల్లూరులో ముప్పది గిరిజన కుటుంబాలకు యిళ్ళ స్థలాలు యిచ్చియున్నను, యిప్పటి వరకు లెవలింగు చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/—

రాష్ట్రంలో, హాస్టలు సీట్లు లభించని, ఎస్.సి. ఎస్ టి., బి.సి. విద్యార్థులకు డే స్కాలర్ల క్రింద యిస్తున్న, వివక్షాపూరిత స్కాలర్ షిప్పులను అందరికీ ఒకే విధంగా హాస్టల్సులో వున్నవారికిచ్చినట్లే యివ్వని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/—

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్ళలోని విద్యార్థులకిచ్చు పాత్ర్యగణాలు తగినన్ని నోటు బుక్కులు, పాఠశాలలు తెరచిన వారం రోజుల్లోనే సరఫరా చేయించుట, అవసరమైన, సిరా, పెన్సు, పెన్సిళ్ళు, కంపాక్సు బాక్సులు రికార్డు పుస్తకాలు యిప్పించుట మరియు, పబ్లిక్ పరీక్షలైన 7, 10వ తరగతుల వారికి పబ్లిక్ పరీక్షలున్నందున, ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు ప్రత్యేక శ్రద్ధతో స్పెషల్ క్లాసులు పెట్టించి ఉత్తీర్ణులు చేయించు ప్రభుత్వ వైఖరి నిరసించుటకు;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/—

హరిజన, తదితర, బలహీన వర్గాలవారికి, కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలంలోని మేళ్ళమర్రి, నిమ్మగడ్డ, మాజేరు, పుచ్చగడ్డ, మొవ్వమండలంలోని, భట్లపెనమర్రు, పెడసనగల్లు, మొవ్వపాలెం, బార పూడి, నిడుమోలు, యింటసాల మండలంలోని, రామన్నపేట, లంకపల్లి, చిలకలపూడి శివార్లుపల్లి, వాని మాలపల్లె, ఇటసాలపెట్టి, మాలపల్లి, గోటకం, వేములపల్లి, పాపనాశనం శివారు గొల్లపల్లి, విదుదూవరం, శ్రీకాకుళం, శివారువీరమాచినేని పాలెం, అచ్చంపాలెం, పమిడిముక్కల మండలంలోని అయినంపూడి, బందరు మండలంలోని, రామఖండం, ఘోగిరెడ్డిపల్లి గ్రామాలవారికి యిండ్లస్థలాలు మంజూరు చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలంలోని మంగళాపురం, హరిజనవాడలు, పురిటిగడ్డ, చింతలమడ, మొవ్వమండలంలోని, వేములమడ, కుంపటివాని గూడెం, కొండవరం, అయ్యంకి, గూడపాడు, కాజశివారు కలాయిగుంట యంటసాల మండలంలోని దొలిపర్రు పూడం, యింటసాలపాలెం, గోగినేనిపాలెం హరిజనవాడ, పాపనాశనం గ్రామాదుల్లో, హరిజన, యితర బలహీనవర్గాల వారికి, యిచ్చిన యిండ్లస్థలాలకు మెరకలు వేయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

కృష్ణాజిల్లా, మొవ్వమండలం, నిడుమోలు హరిజనవాడ నివాసులకు, శ్మశానమునకు, కాలిబాటను, వంతెన నిర్మాణము చేయించని వైఖరిని విమర్శించుటకు మరియు ఘంటసాల మండలం చాట్రగడ్డ వారి గూడెం వెట్టిమాలపల్లికి శ్మశానం ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by

రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో విద్యార్థులకు ప్రస్తుతమిస్తున్న స్కాలర్‌షిప్పు 150/- నుండి 200/- లకు పెంచుతూ యీ స్కాలర్‌షిప్పులను ఐ.టి.ఐ. విద్యార్థులకు కూడా విస్తరింపచేయాలని డిమాండు చేసినందుకు.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హైదరాబాదులోని పాత నగరంలో మహిళలకు "కుట్టుమిషన్ కేంద్రాలు" తగినన్ని ప్రారంభించక పోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హైదరాబాదులోని పాఠశాలల్లో సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు నుండి తగిన రీతిలో స్కాలర్‌షిప్పులు విద్యార్థులకు అందించడంలో విఫలమైన కారణంగా నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హైదరాబాదులోని కార్వాన్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాలలో రిక్షా కార్మికులకు స్వంత రిక్షాలు పర్చాటు చేయటంలో సహకరించని యు.సి.డి. పథకాలు అనేక చోట్ల నిష్ప్రయోజనమైన దృష్ట్యా నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హైదరాబాదులో ఓల్డ్ ఏజ్ పెన్షనులు అందరికీ సక్రమంగా పంపిణీ జరుగకపోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హైదరాబాదులోని నియోజకవర్గాలలో విడో పెన్షనులు అందరికీ సక్రమంగా అందనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

ఎస్.సి., బి.సి. హాస్టళ్ళలో విద్యార్థులకు తగినన్ని సీట్లు కేటాయించ వందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హాస్టలు విద్యార్థులకు మంచినీరు, వైద్య సౌకర్యములు లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

హాస్టళ్ళలో సీట్ల కేటాయింపు క్రమంగా జరగకుండా మరియు సెక్షెబరు, అక్టోబరు వెలలవరకు సీట్లు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

రాష్ట్రంలో ఎస్ సి., బి.సి. విద్యార్థులకు సరిపడ హాస్టలు భవనములు నిర్మించనందుకు నిరసనగా

Sri K. Venkateswara Rao :

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

Failure of the Government to start a residential school for Harijan boys in Kollapur Assembly Constituency.

Cut Motions were negatived.

Sri K. Venkateswara Rao:—Sir, I am pressing Cut Motion No: 38.

Mr. Deputy Speaker:—Now the question is:

"To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

'Utter failure of the Government to clear land acquisition proposals for house sites for Lambadas in spite of the consent of land owners".

The cut-motion was negatived.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—మీరు ఇప్పటికయినా ఒక తేదీని నిర్ణయించి ఆ తేదీలోపల మురళీధర్ కమిషన్ రిపోర్టును హౌసులో పెడతాము అంటే మేము వైత్ చేయము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—మినిష్టరు గారు ఒక టైము ఇప్పటికయినా చెప్పవచ్చు. డివిజన్ చేయాలని కాదు. రెండు నెలలు, మూడు నెలలు టైము చెప్పమనండి.

(జవాబులేదు)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—ది ప్రిసిడెంటు ఆఫ్ ది హౌస్ ఈజ్, సభ్యులు కట్ మోషన్ను ఇచ్చినప్పుడు, సభ్యులు కండిషనల్ రిక్వస్టు చేసినప్పుడు మంత్రిగారు సమాధానం ఇస్తే సభ్యులు సంతృప్తి పడతారు. ఇన్ని రోజులలో పెడతాము అని చెప్పమనండి అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు పెట్టమంటే ఐ విల్ పుట్ టు వోట్.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—వోటింగుకు వెళ్లకుండా ఒక ప్రపోసిజర్ ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ప్రభాకర రావు గారూ ఇంతకు ఆడిగినప్పుడు వారు చెప్పారు. సాధ్యమయినంత త్వరలో అని మంత్రి గారు చెప్పారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సాధ్యమయినంత త్వరలో కేబిల్ వైన పెట్టడం జరుగుతుంది. గౌరవ సభ్యు ను ఉపసంహరించుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:— మీ మాటల మీద విలువ నుంచి విత్ డ్రా చేసుకుంటున్నాము.

Mr. Deputy Speaker:—Now the ques ion is:

"That leave be granted to withdraw the cut motion.

"To reduce the allotment of Rs. 274,73,23,000/– for Social Welfare by Rs. 100/—

"Failure of the Government in implementation of Muralidhar Commission Reports."

The Motion was adopted and the cut motion was withdrawn.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—అధ్యక్షా, ఈ 39 కట్ మోషన్‌కి సంబంధించి, ఈ సెషన్‌లోగా పెడతామనే డెడ్ లైన్ పెడితే బాగుంటుంది.

Mr. Deputy Speaker:—Now, the question is:

To reduce the allotment of Rs. 274,73.23,000/- for Social Welfare by Rs. 100/—

Failure of the Government in completion of building cons ruction of residential school in Kalvakurthy.

To reduce the allotment of Rs. 274,73,23,000/– for Social Welfare by 100/—

Backward Class hostels/ S. C. hostels are not opened at every village where there is a high school and all the sorrounding village students should get opportunity to stay and study for instance Gadi Peddapur village, Alladurg Mandal, Medak District.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

According to Supreme Court Judgment, the list of backward Classes have to be reviewed every five years. This has not been done from 1970. All persons doing menial jobs or of labour class whose annual income is less that 6,000/- should be included as socially and economically backward classes for whom welfare schemes ought to be taken up.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

సంక్షేమ వసతి గృహాలలో అర్హత ఉన్న విద్యార్థులందరికి వసతి కలగ చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

నల్గొండ, కృష్ణా, గుంటూరు మొదలగు అనేక జిల్లాలకు 85-86 విద్యా సంవత్సరమునకు కాలేజి విద్యార్థులకు ని. సి స్కాలర్ షిప్పులు ఇంతవరకు రానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

గుంటూరు జిల్లా తెనాలి వి. యస్. ఆర్ కాలేజికి చెందిన ఎన్. ఎమ్. (స్టూడెంట్ మాసేజ్‌మెంటు) హాట్టలు వార్డెను పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డట్టు తెలిసిన తరువాత గూడ తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళలో హైస్కూలు లోపు విద్యార్థినీ, విద్యార్థులకు ఆహార, తదితర సదుపాయాలు పెంచనందుకూ ప్రకటించిన 'మోనూ' మేరకైనా యినాటి ధరలకనుగుణ్యంగా డబ్బు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/—

చిగురుమామిడి మండలంలో బి. సి. హాస్టల్ గన్నేరువరంలో బి. సి. హాస్టల్‌లను తోటపల్లిలో బి. సి. హాస్టల్‌ను మంజూరి చేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 274,73,23,000/- for Social Welfare by Rs. 100/-

వితంతువుల పెన్షన్‌ను ఇస్తామని ప్రభుత్వం వారు ప్రకటించినారు అది సంపూర్ణంగా అర్హతగలవాళ్ళకు ఇవ్వకపోవడం, మరియు ఇవ్వనందుకు నిరసనగా 6 నెలలకు ఇస్తున్నారు, నెలనెలకుఇవ్వవలెనని 6 నెలలకు ఒకసారి ఇస్తున్నందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 274,73,23,000 for Social Welfare by Rs. 100/-

For not alloting the budget for construction of building for S C. & B. Cs Hostels at Parkal in Warangal Dist

To reduce the allotment of Rs. 54,68,58,000/- for Tribal Welfare by Rs. 100/—

మెదకు జిల్లాలో నర్సాపురం సమితి ప్రాంతములో ఎమ్. ఏ. డి. ఏ. పథకమునకింద శాండసు అనునది కాని అవసరమైన గిరిజనాభివృద్ధి పరిపడు నిధులు కేటాయించనందుకు నిరసనగా ;

To reduce the allotment of Rs. 54,68,58,000 for Tribal Welfare by Rs. 100/-

మెదకు జిల్లాలో శివంపేట రెవెన్యూమండల పరిధిలో గిరిజన హాస్టల్ భవనము పూర్తి చేయుటకు మరియు రెవెన్యూపరిధిలో శివంపురంలో గిరిజన విద్యార్థి సంఘేమ హాస్టల్ భవనము నిర్మాణముకు అవసరమైన డబ్బులు ఇంత వరకు కేటాయించనందుకు నిరసనగా ;

To reduce the allotment of Rs. 54,68,58,000/- for Tribal Welfare by Rs 100/-

రాష్ట్రములో వున్న లక్షల గిరిజన కుటుంబాల అభివృద్ధి గురించిన అవసరమైన పరిపడు నిధులు బడ్జెట్ లో కేటాయించనందుకు నిరసనగా ;

To reduce the allotment of Rs. 54,68,58,000/- for Tribal Welfare by Rs. 100/-

రాష్ట్రములో గిరిజన కుటుంబాల వ్యవసాయ అభివృద్ధికి సామూహిక వ్యవసాయక బావుల నిర్వహణకు సబ్సిడీ స్థాయిలో నిధులు, మరియు పథకములు చేపట్టనందుకు నిరసనగా ;

To reduce the allotment of Rs. 54,68,58.000/— for Tribal Welfare by Rs. 100/—

మెదకు జిల్లా నర్సాపురం సమితి ప్రాంతములో ఎమ్. ఏ. డి. ఏ. ప్రాంతములో గిరిజన కుటుంబాల వ్యవసాయాభివృద్ధిగురించి సామూహిక వ్యవసాయక బావులు సంపూర్ణ సబ్సిడీ స్థాయిలో నిధులు పథకము చేపట్టనందుకు నిరసనగా ,

To reduce the allotment of Rs. 54.68.58,000/— for Tribal Welfare by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంఘేమ పథకాలపై, ప్రత్యేక ఎవాల్యుయేషన్ కమిటీని, శాసన సభ సభ్యులచే నియమించి, ఆ పథకాల అమలులో జరుగుతున్న అక్రమాలను, నిరోధించమని డిమాండు చేయుటకుగాను,

To reduce the allotment of Rs. 54,68,58,000/- for Tribal Welfare by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ గిరిజనాభివృద్ధి సంస్థద్వారా, గిరిజనుల నుండి కొనుగోలు చేసిన అడవిసంపదకు తక్కువ ధరలేట్టించి కొని వినియోగదారులకు పెంచుటకు అమ్ముతూ, ప్రైవేటు వ్యాపారుల లాగే గిరిజనులకు, నష్టం కలిగించు విధానాన్ని, మార్పుచేయమని డిమాండు చేసి, గిరిజనులకు న్యాయమైన రేట్లు యిప్పించుటకు గాను,

To reduce the allotment of Rs. 54,68,58,000/— for Tribal Welfare by Rs. 100/--

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలమునందుగల కొర్రిపాడు గ్రామంలో మూరు వందకుటుంబాల (ప్రైబల్) కు యిళ్ళస్థలాల నేకరణకు, యితర స్కీములకు తగు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 54,68,58,000/— for Tribal Welfare by Rs. 100/—

భద్రాచలం నియోజక వర్గంలోని, జీడికుప్ప, కాటికపెల్లి గ్రామాలకు రూ. 4,000/—లతో ఇండ్లనిర్మాణము చేపట్టినాగు, ఆ ఇండ్లు సరిగాలేవు అని, నేను ఆఫీసర్లకు తెలియపర్చినాను వారు వానిని గురించి పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 54,68,58,000/- for Tribal Welfare by Rs. 100/-

బస్వాపురం, కరీంనగరం జిల్లాలో ఎస్.టి. హాస్టల్ అదేవిధంగా అఱున్న ప్యాట, గండిపెల్లి, పాకారం, కె. గుట్టల ప్రాంతములో ప్రత్యేక కాలనీలు ప్రత్యేక రోడ్లు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరులు యివ్వబడనందుకు నిరసనగా.

Demand No. XXXIX–Women & Child Welfare Rs. 291,16,27,000/-

To reduce the allotment of Rs. 291,16,27,000/– for Women & Child Welfare by Rs. 100/-

గ్రామాలలో సామూహిక మరుగు దొడ్లకు స్థలము నేకరించి కనీసము చుట్టుగోడలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 291,16,27,000/– for Women & Child Welfare by Rs. 100/-

వ్యవసాయ కార్మిక స్త్రీలకు ఉపాధి కల్పించుటకు నైపుణ్యముగల వృత్తులు నేర్పించుటకు పూనుకోకుండ స్త్రీలు వ్యవసాయ పనులకు వెళ్లునప్పుడు వారి పిల్లలను కాపాడుటకు వీలు కల్పించనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 291,16,27,000/– for Women & Child Welfare by Rs. 100/–

రాష్ట్రములో స్త్రీలను చైతన్యము చేయటానికి విరివిగా అత్యధికంగా మహిళామండల స్థాపన రాజకీయ తరగతులు పెట్టి సాంఘిక దురాచారాలు గురించి దురాచార నిర్మూలన కృషి చేయుటను విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women & Child Welfare by Rs. 100/-

రాష్ట్రములో స్త్రీలకు రాజకీయ ఆర్థిక చైతన్యము కల్పించుటలో తీవ్రమైన విఫలమవుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women & Child Welfare by Rs. 100/-

రాష్ట్రములో వరకట్న నిరోధకమైన చట్టము తీసుకురావటము మరియు కఠిన చర్యలు తీసుకురావటములో నిరాటకం విగ్నము విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 291,16,27,000 for Women & Child Welfare by Rs 100/-

రాష్ట్రములో స్త్రీలపైన జరుగుతున్న అత్యాచారాలు, దౌర్జన్యములు అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women & Child Welfare by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ, బాలకార్మికుల, సంక్షేమం కోసం, ప్రభుత్వం కట్టుదిట్టమైన, చర్యలు గైకొని వారి సంక్షేమానికి, అవసరమైన చర్యలు గైకొనవలసిన చర్యలు తీసుకొనవలయునని డిమాండు చేయుటకు.

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women & Child Welfare by Rs. 100/-

రాష్ట్రప్రభుత్వంలో, పురుషులతో బాటు సమాన స్థాయిలో వున్న స్త్రీలకు సమానపనులకు, సమాన వేతనాన్ని అమలు జరుపుటకు అవసరమైన యంత్రాంగాన్ని నియమించి, అమలు జరపని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women & Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలో మహిళలకు, ప్రభుత్వవుద్యోగాల్లో ముప్పది శాతం అమలు చేయాలన్న ప్రభుత్వ విధానాన్ని అమలు చేయమని డిమాండు చేయుటకుగాను;

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women and Child Welfare by Rs 100/-

కృష్ణాజిల్లా, మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాల్లో ఐదారు మండలంలోను గల, లక్ష్మీపురం, వాడపాలెం, హరిజనవాడ, సత్యనారాయణపురం, పెదయాదర హరిజనవాడ, యార్లగడ్డ, కొండవరం, పెదమాత్తేవి, గ్రామాలలోని స్త్రీలకు మరుగుదొడ్లు నిర్మించని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు, అలాగే భట్లపెదమరుగ్రామంలో పని ప్రారంభించి, అసంపూర్తిగా వదలిన పనిని పూర్తిచేయించుటకుగాను మరియు అంకపల్లి గ్రామంలోని స్త్రీలకు మరుగుదొడ్ల వసతిని కల్పించని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకై;

To reduce the allotment of Rs 291,16,27,000/- for Women and Child Welfare by Rs. 100/-

మధ్యాహ్నభోజనం ఒండుచేసి, దానికి బదులుగా బట్టలు ఇస్తున్నారు ఆ బట్టలు కనీస క్వాలిటీ మరియు, మంచిగాను కుట్టించకుండా ఇస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment ot Rs. 291,16,27,000/- for Womem and Child Welfare by Rs. 100/-

వికలాంగులకు ఆర్థిక సహాయం గురించి ప్రభుత్వం వారు సహాయం చేస్తున్నారు గ్రామాలలో వున్న వికలాంగులకు అందటంలేదు. ప్రజాప్రతినిధులుగా మేము ఒక లిస్టు తయారుచేసి సహాయము అందించమని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోనందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women and Child Welfare by Rs. 100/-

గ్రామసీమల్లో వ్యవసాయ కార్మిక కుటుంబాలకు చెందిన బాలబాలికలకు అందరికీ పౌష్టికాహారము సరఫరా చేయలేకపోయినందుకు విరసనగా;

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women and Child Welfare by Rs. 100/-

స్త్రీలకు మరుగు దొడ్లు కట్టించ లేక పోయినందులకు, అక్షరత కలిగిన లక్షలాది వితంతువులకు పెన్షన్‌లు మంజూరు చేయలేక పోయినందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 291,16,27,000/- for Women and Child Welfare by Rs. 100/-

For not allotting the budget for construction of building for a mahila mandali at Kokanaka (v) in Ragonda Mandal in Warngal District.

The cut motions were negatived,

Mr. Deputy Speaker:— Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs. 274,73,23,000 under Demand No· XXVII -- Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 29,16,27,000 under Demand No. XXIX — Women and Child Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 54,68,58,000 under Demand No. XXVIII -- Tribal Welfare."

The motions were adopted and the demands were granted.

Mr. Deputy Speaker:—Now the House stands adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(Then the House adjourned at 2-35 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 6th March 1986,)